ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha


PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

27-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 147, పేజీలు : 10+4 వెల : 6.50


హిమాచల్‌లో చిక్కుకు పోయిన పర్యాటకులు 5లో

ఆలయాలలో భక్తులకు డ్రెస్ కోడ్

# న్యాయవాదుల కోసం 'లా నేస్తం'



సోమవారం తాడేపల్లిలో లానేస్తం నిధుల మొత్తానికి సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది జూ..లాయర్లకు రూ.6.12కోట్లు విడుదల

## న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్ల ట్రస్టు: సిఎం జగన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలను సామాజికంగా, ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారుల దుశ్చర్యలకు చట్టపరంగా,రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కోరారు. "లా నేస్తం" కార్యక్రమం కింద ఏపీ ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు.వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు.ఫిబ్రవరి 2023 నుంచి జూన్ వరకు వారికి ఐదు నెలలకుగాను రూ.25వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సీఎం జగన్ విడుదల చేసారు.తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమచేసారు.మొత్తం రూ.6,12,65,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసారు.ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "లానేస్తం"అమలు చేస్తున్నా ≫2


సోమవారం వ్యవసాయ సలహామండళ్ల రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రులు కాకాణి,కారుమూరు,అంబటి

## రైతులకు మెరుగైన సేవలందిస్తున్న

# వ్యవసాయ మండళ్లు

## మంత్రులు కాకాణి, కారుమూరు, అంబటి

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు మెరుగైన సేవలు అందిజేయడంలో వ్యవసాయ సలహా మండళ్ళు కీలకపాత్రను పోషిస్తున్నాయని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేసారు.ముందుగా సాగునీరు విడుదల చేయడంవల్ల వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయని రాష్ట్ర జలవనరులశాఖమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం భారీస్థాయిలో రైతులనుండి ధాన్యం కొనుగోళ్ళు చేసిందని రా ష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.సోమవారం రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండలి మొదటిసమావేశంలో వారు ప్రసంగించారు. కాకాణి తన అధ్యక్షోపన్యాసంలో వ్యవసాయరంగా ≫2

## రియల్టర్ హత్య కేసులో

# ఆరుగురి అరెస్ట్

## హత్యకు ఉపయోగించిన ఆయుధాలు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన ఎస్పీ అన్బురాజన్

**కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:** కడప నగరం వన్‌టౌన్ పరిధిలోని సంధ్యా సర్కిల్ వద్ద ఈనెల 23వ తేదీన జరిగిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి హత్య కేసులో ఆరు మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ≫2

## వైద్య విద్యార్థి బలవన్మరణం?

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

### హాస్టల్ గదిలో ఉరి వేసుకున్నాడంటున్న కళాశాల యాజమాన్యం

**కర్నూలు, జూన్ 26, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ఒక వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తన గదిలో ఉరివేసుకున్నాడని కళాశాల యాజ ≫2


# అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలి

## నరసాపురం సభలో పవన్ కల్యాణ్

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలని జగన్ పోవాలని ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపురంలో సోమ వారంరాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పలు విధాలుగా యోచిస్తున్నామని బటన్ నొక్కినంత మాత్రాన రాష్ట్రం అభివృద్ధి జరగదని మిగతా 60,70శాతం మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ రోజులు మారాయని గుర్తించాలని ఇది తిరగబడే కాలమన్నారు. రాజకీయ అవినీతి పెచ్చుపెరుగుతోందని అధికారుల లంచగొండి తనాన్ని వెంటాడే ప్రభుత్వం పాలకుల అవినీతిని ఏమి పట్టించుకుంటుందని ప్రశ్నించారు. ఓటుకు రెండువేలు పడేసామని ఏదైనా చేస్తామనుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచిదికాదన్నారు. ముఖ్యమంత్రి ఆయన మంత్రులు రాష్ట్రాన్ని లూటి చేస్తున్నారన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందంటే పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమని జగన్ ఏత్యాగాలు చేయలేదని రాష్ట్రాన్ని మాత్రం దివాళా తీయిస్తున్నారన్నారు. ఎవరో ఒకరు మొదలుపెట్టాలి కాబట్టి ప్రశ్నించడం జన



సేన ద్వారా ప్రారంభించామన్నారు. వై.వి.సుబ్బారెడ్డి కూడా తెల్లగెడ్డంతోనే పుట్టరుకదాని వ్యగ్యబాణం విసిరారు. ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ఓ మాస్ట ≫2


VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO www.nexaexperience.com TO AVAIL EXCITING OFFERS.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**VIJAYWADA:** NEXA RING ROAD (VARUN MOTORS PH: 0866-2541513), **NEXA MG ROAD** (PARAMSHIVA MOTORS PH: 04067263415),
**NELLORE:** NEXA AYYAPA TEMPLE (BHARGAVI AUTOMOBILES PH: 04071326632),
**BHIMAVARAM:** NEXA BHIMAVARAM WEST (NOVELTY REDDY AND REDDY MOTORS PVT. LTD. NEXA DIVISION PH: 04071326772),
**GUNTUR:** NEXA AUTONAGAR (JAYALAXMI AUTOMOBILES PH: 04067263454), **ONGOLE:** NEXA ONGOLE NORTH (JAYALAKSHMI AUTOMOTIVES PVT. LTD. PH: 9490733433).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
Multiple financiers
Digital Document Upload
Live Loan status
Complete transparency (associated fees & charges)

*Finance scheme details mentioned above are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. For more details, please contact your nearest NEXA dealership. Features and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice.



గువాహతిలో సోమవారం తెరిచిన కామాఖ్య ఆలయానికి అధికసంఖ్యలో చేరుకున్న భక్తులు

# వ్యవసాయ మండళ్లు

అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఉత్పత్తులు పెంచడం, గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తోందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న రైతుభరోసా కేంద్ర వ్యవస్థ ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చాంపియన్ అవార్డులు నామినేషన్‌కు ఎంపికైందన్నారు. వ్యవసాయరంగంలో మన రాష్ట్రం వినూత్న విధానాలను ఆవిష్కరిస్తుందన్నారు. రైతులకు అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సంస్థాగత మార్పులు, విప్లవాత్మక సంస్కరణలను తీసుకునివచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. పంటలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. దీని వలన ఖరీఫ్, రబీ సీజన్‌లు ముందుగానే ఆరంభమవుతున్నాయన్నారు. నికరంగా మూడు పంటల సాగుసాధ్యమవుతుందన్నారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం గత నాలుగేళ్లలో 32.78లక్షల మంది రైతుల నుంచి 3కోట్ల 10లక్షల 72వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు. రూ.58,773 కోట్లు చెల్లించామన్నారు. ఐదేళ్ల కొనుగోలు చేసిన ధాన్యానికి మరో నాలుగురోజుల్లో డబ్బు చెల్లిస్తామన్నారు. వరితో పాటు రాష్ట్రంలో చిరుధాన్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పంటల సాగుకు సహకారంగా నిలవడం జరుగుతుందన్నారు. దీంతో పాటు మార్కెటింగ్‌ను కల్పిస్తుందన్నారు. చిరుధాన్యాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయ సలహామండళ్లు ఈ అంశంలో క్షేత్ర స్థాయి నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

## అభివృద్ధి జరగాలంటే జనసేన రావాలి

ర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని కేరళ తరహాగా నరసాపురంలో షిప్‌యార్డ్ ఎందుకు అభివృద్ధి జరగదని ప్రశ్నించారు. 28 క్షేత్రాలను గోదావరి జిల్లాలో అనుసంధానిస్తూ అన్నవరం అంతర్వేది మద్ది ఆంజనేయస్వామి వంటి ఆలయాలను కలుపుతూ ఓ ఆధ్యాత్మిక కేంద్రాన్ని అభివృద్ధిచేయ తలపెట్టామన్నారు. ఏది చేయాలన్నా అధికారం ముఖ్యమని అది ప్రజల చేతుల్లోనేవుందన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడితే అది ఒక్కడి గొంతుమాత్రమే కాదని లక్షల మంది గొంతులన్నారు. గుంతుమాత్రమే సిపిఎస్ విషయంలోనూ మత్స్యకారులకు, దళితులకు అనేక విధాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. నేను నా కోసం ఏనాడు గొంతు ఎత్తనని న్యాయ బూతులు తిట్టిన భరిస్తానన్నారు. కానీ ప్రజలకు అన్యాయం జరిగితే సహించేదిలేదన్నారు. పులివెందుల తరహా రౌడీయిజాన్ని సహించేది లేదన్నారు. నరసాపురం మున్సిపల్ చైర్మన్ అవినీతి వ్యవహారాన్ని ఎండగట్టారు. పట్టణంలోని చెత్తను గోదావరిలో వేస్తున్నారని సముద్రం నుండి ఏదో ఒకరోజు చెత్త ఎగదన్ని నరసాపురాన్ని ముంచెత్తుందని హెచ్చరించారు. తొలుత ఆయన నరసాపురంతో తన చిన్ననాటి అనుభవాలను జనంతో పంచుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఒక్కసీటు కూడా జనసేన వదులుకోదని ఇందుకు ప్రజలు అండగా నిలిచి 34 స్థానాలు జనసేనకు ఇచ్చేలా కృషిచేయాలన్నారు. స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మాణి బాబ్జి గృహంలో బసచేసారు. అక్కడే ఆయన జనసేన సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్‌లతో చర్చించారు. పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్, చాగంటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

# న్యాయవాదుల కోసం 'లా నేస్తం'

మన్నారు. 2,677 మంది అడ్వకేట్లకు రూ.6.12కోట్లను వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన ,మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్ళు నిలదొక్కుకుంటారన్నారు. జీవితంలో ముందుకు వెళ్లాలన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 5,781 మందికి మేలు చేసామన్నారు, మొత్తంగా రూ.41.52 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం, ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. కేవలం మన రాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు. అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100కోట్ల తో ఇప్పటికే న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు, ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు. మెడిక్లెయిం కానీ, ఇతరత్రా అవసరాలకు రుణాలు కావాలన్నా, ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరఫు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే, జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్ళు పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు. ఒక అన్నగా, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు. దీన్ని ఎప్పుడు మరిచి పోవద్దని సీఎం జగన్మోహనరెడ్డి కోరారు. వ్యవస్థలో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి, నివాసం మనం కల్పించాలన్నారు. ఈ లక్ష్యంతో చేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు. వారు పెత్తందారులే బాగుపడాలనే ఆశతో ఉంటారన్నారు. ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ధి రంగంలో అందరికి తాము శిక్షణను అందిస్తున్నామన్నారు. ప్రతి యువకుడు తమ సృజనాత్మకశక్తి, స్వయం ప్రతిభలతో రాణించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అవగాహన అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సీఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు. లా నేస్తం నిధులు జమ సందర్భంలో పలువురు న్యాయవాదులు ఆయనతో వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. న్యాయవాది రత్నకుమారి (గుంటూరు) మాట్లాడుతూ తాను గుంటూరు బార్ అసోసియేషన్‌లో జూనియర్ అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నామన్నారు. తాను నిరుపేద కుటుంబంలో పుట్టానన్నారు. చిన్న తనంలో తల్లిదండ్రులను కోల్పోయానన్నారు. తమ బాబాయి కూలీ పనులు చేస్తూ తన పిల్లలతో పాటు చదివించారన్నారు. లా చదువుతున్నప్పుడే ఒప్పుకుని లా చదివించారు. చదువు పూర్తవగానే గుంటూరు వచ్చి ఇక్కడ ఎక్కడ ఉండాల్లో అర్థం కాలేదన్నారు. స్పందనలో అప్లికేషన్ పెట్టగానే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో అకామిడేషన్ ఇప్పించారన్నారు. తమ బాబాయి పిల్లలకు అమ్మఒడి వస్తుందన్నారు. మా బాబాయికి విద్యాదీవెన వస్తుందన్నారు. పిన్నికి చేయూత వస్తుందన్నారు. తానే కాదు కుటుంబ సభ్యులు అందరు మీ పథకాలు పొందుతున్నారన్నారు. నేను లా పూర్తి చేయడానికి మీరు చాలా సాయం చేసారన్నారు. మీకు రుణపడి ఉంటానన్నారు. ఇలాంటి మంచి పాలన ఉంటుందనుకోలేదన్నారు. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటున్నానన్నారు. మీ స్ఫూర్తితో నేను పేదలకు న్యాయ విషయంలో సహాయం చేస్తానని మీకు మాట ఇస్తున్నానన్నారు. విజయవాడకు చెందిన అడ్వకేట్ అరవింద్ మాట్లాడుతూ తాను న్యాయవాద వృత్తిని ప్రారంభించానన్నారు. చిన్నప్పటి నుంచి ఈ వృత్తి అంటే ప్రేమ, ఇష్టం, దీనికి మా కుటుంబసభ్యులు కొంత అండగా ఉన్నారని చెప్పారన్నారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీని అనుసరించి లానేస్తం ఇస్తున్నందుకు ధన్యవాదాలన్నారు. తమ న్యాయవాదుల సమాజం మద్దతు ఎప్పుడు తమకే ఉంటుందన్నారు.

# ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం

## పేదలగురించి ఆలోచించే శక్తిలేని వ్యక్తి చంద్రబాబు: మంత్రి పెద్దిరెడ్డి

**కుప్పం(రామకుప్పం), జూన్ 26 ప్రభాతవార్త:** ప్రజలకు, భావితరాలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు చేయని మేలు చేస్తున్నారని రాష్ట్రఅటవీ, గనులు, విద్యుత్ శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం మండలంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం జగన్ అన్నారు. పేదల గురించి ఆలోచించే శక్తిలేని వ్యక్తి చంద్రబాబునాయుడు అని విమర్శించారు. నాలుగేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను 99.5 శాతం సిఎం జగన్ అమలు చేశారన్నారు. పిల్లల చదువులకు, విద్య, ఆరోగ్యంకు పెద్దపీట వేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతు, మహిళా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ చంద్రబాబు హామీలిచ్చి మరచిపోయారని విమర్శించారు. 2019నాటికి మహిళలు తీసుకున్న రుణాలు సుమారు 27వేల కోట్లను సిఎం జగన్ ఇప్పటికే మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో జమ చేశారని ఎన్నికల లోగా మరోసారి జమ చేస్తారన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఇచ్చిన తేదికి పథకాలను నేరుగా డిబిటి విధానంలో ప్రజలకు నేరుగా చేరవేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చెప్పిందే సిఎం జగన్ చేస్తారన్నారు. గత తెదేపా పాలనలో అర్హులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేవి కావన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అంటే దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అమ్మ ఒడి అంటే జగన్ గుర్తుకు వస్తారని 14 ఏళ్ల సిఎంగా ఉన్న చంద్రబాబు ఏ పథకం పేరు చెబితే గుర్తుకు వస్తారని ప్రశ్నించారు. తెదేపా పాలనలో పనులు చేసి ఉంటే ప్రస్తుతం ప్రజలనుంచి అధిక సంఖ్యలో వినతులు తమకు వచ్చేవి కావన్నారు. 14 ఏళ్ల సిఎంగా ఉన్న సమయంలో కుప్పంలో చంద్రబాబు ఒక్క ప్రాజెక్టు కట్టారా అని ప్రశ్నించారు. కుప్పంను మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీసు డివిజన్‌లు చేయలేదన్నారు. ఆ సమయంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. హంద్రీ-నీవా కాలువ పనులను వచ్చే నెలాఖరు కల్లా పూర్తి చేసి ఈసీజన్‌లోనే నీళ్ల అందిస్తామని మంత్రి ప్రకటించారు. కుప్పం నుంచి ఎమ్మెల్యేగా భరత్‌ను, చిత్తూరు ఎంపిగా రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, పరిశీలకుడు రెడ్డెప్ప, పికెఎం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 835326
2nd Prize Rs.7000/- 47449
3rd Prize Rs.3500/-
23047 24420 35106 43202 60384
64585 65659 66359 88448 89578
4th Prize Rs.200/-
0055 0629 2217 2404 3350 3874 4828
5514 6427 9202
5th Prize Rs.100/-
1700 3903 4608 5976 6352 6754 7697
7916 8702 9410
6th Prize Rs.50/-
0362 1364 2279 4144 5589 7360 8496
0387 1591 2284 4313 5599 7382 8564
0437 1610 2534 4478 5716 7383 8940
0781 1627 2623 4527 5783 7569 9107
0786 1632 2929 4551 5893 7596 9136
0901 1736 3147 4668 5956 7636 9200
0912 1795 3450 4669 6086 7689 9434
0938 1822 3606 4683 6164 7859 9520
1030 1889 3766 4830 6294 7893 9785
1042 1934 3864 4867 6444 7971 9788
1086 1998 3975 4868 6534 8047
1165 2115 3985 5033 6866 8180
1274 2147 4019 5251 7019 8311
1339 2169 4087 5341 7207 8420
1356 2230 4137 5358 7303 8437

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 272195
2nd Prize Rs.7000/- 94844
3rd Prize Rs.3500/-
01414 06595 07256 24119 38497
39823 43864 57646 57906 65316
4th Prize Rs.200/-
0573 2959 3763 3765 5281 7718 8435
8812 9332 9837
5th Prize Rs.100/-
1966 5744 6233 6530 7598 7615 7920
8827 9722 9838
6th Prize Rs.50/-
0064 1246 3478 5649 6466 7802 9270
0224 1316 3513 5661 6485 8023 9633
0241 1844 3659 5695 6658 8110 9652
0376 1919 3787 5722 6742 8167 9798
0457 2145 3850 5776 6756 8243 9890
0516 2298 3908 5897 6811 8279 9895
0526 2331 4454 5983 7124 8501 9911
0544 2391 4473 6073 7196 8547 9928
0675 2794 4685 6098 7565 8629 9950
0938 3072 4970 6138 7592 8694 9979
0967 3187 5308 6214 7643 8838
1009 3262 5408 6239 7684 8906
1057 3265 5412 6296 7711 9068
1078 3317 5462 6327 7759 9105
1126 3411 5473 6384 7797 9173

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 723951
2nd Prize Rs.7000/- 31038
3rd Prize Rs.3500/-
01909 10417 18349 28302 35272
59537 84284 87108 88506 90817
4th Prize Rs.200/-
0138 0323 2177 2943 3176 5344 6670
6744 9442 9534
5th Prize Rs.100/-
0343 4917 5512 6558 7507 8074 9186
9191 9774 9802
6th Prize Rs.50/-
0082 1351 3185 4345 5828 7171 9076
0083 1535 3199 4476 5835 7226 9181
0239 1611 3201 4660 5940 7231 9242
0334 1734 3299 4818 6035 7358 9392
0337 1768 3363 4909 6058 7450 9490
0646 1850 3564 5105 6211 7550 9507
0681 1867 3604 5136 6259 7647 9658
0861 1895 3729 5209 6346 7890 9684
0908 1976 3819 5238 6373 7967 9700
0961 1991 3829 5257 6398 8205 9725
1009 2112 3851 5274 6482 8225
1033 2167 3994 5324 6512 8431
1062 2393 4243 5523 6658 8562
1248 2440 4275 5626 6845 8601
1336 2624 4306 5718 6973 8714

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 382687
2nd Prize Rs.7000/- 81687
3rd Prize Rs.3500/-
09811 13085 24043 43091 46918
53294 53700 56137 56713 94039
4th Prize Rs.200/-
1169 1433 1879 2112 3523 4525 6221
6841 6913 9382
5th Prize Rs.100/-
0226 1042 1437 4629 4860 4906 5125
7651 7715 8408
6th Prize Rs.50/-
0024 1405 2806 3570 4886 6529 8683
0088 1415 2850 3596 4987 7086 8742
0209 1452 2903 3649 5089 7329 9132
0237 1681 2940 3685 5182 7428 9441
0533 1811 3084 3741 5253 7608 9656
0657 1959 3120 3785 5280 7747 9762
0683 2130 3136 3826 5853 7855 9866
0864 2346 3160 3924 5973 7898 9892
0914 2370 3169 3949 6010 8187 9913
1010 2440 3217 4036 6036 8297 9955
1013 2471 3282 4438 6037 8300
1191 2537 3329 4632 6043 8435
1247 2583 3342 4695 6345 8495
1363 2586 3404 4801 6363 8520
1395 2595 3423 4820 6397 8601

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 567403
2nd Prize Rs.7000/- 97844
3rd Prize Rs.3500/-
09126 13185 40828 49132 49792
76145 87585 89244 91049 97317
4th Prize Rs.200/-
2417 2581 3139 3358 3699 5197 6615
6734 8771 9598
5th Prize Rs.100/-
1038 4045 5555 6036 6085 6142 6657
6725 7235 8062
6th Prize Rs.50/-
0680 1631 2540 4779 5783 7675 9398
0766 1655 2580 4868 5936 7715 9420
0807 1659 2685 4914 6005 7726 9452
0850 1733 2850 4934 6070 7899 9464
0908 1962 2951 5243 6106 7931 9592
0967 1963 3067 5254 6164 8028 9617
1022 1966 3168 5315 6330 8169 9643
1143 1969 3203 5319 6447 8175 9785
1318 2082 3408 5342 6603 8393 9908
1376 2270 3478 5572 6994 8406 9971
1379 2419 3504 5612 7055 8464
1506 2426 3713 5620 7340 8579
1519 2459 3923 5636 7414 9070
1524 2481 4498 5713 7609 9340
1548 2533 4742 5745 7658 9361

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 256754
2nd Prize Rs.7000/- 02774
3rd Prize Rs.3500/-
16848 27828 48812 49964 64642
72298 72998 79022 82117 94161
4th Prize Rs.200/-
2296 2442 2460 3936 4269 4807 4908
5831 7390 8379
5th Prize Rs.100/-
0038 1745 2631 3135 3273 6634 7968
8268 8391 8723
6th Prize Rs.50/-
0021 1490 2991 4489 6777 7755 9386
0025 1631 2993 4796 6978 7869 9417
0190 1637 3213 4888 7017 8360 9458
0322 1687 3240 5029 7025 8502 9482
0365 1840 3327 5185 7070 8503 9504
0396 1865 3438 5241 7082 8635 9576
0504 1872 3485 5311 7101 8688 9650
0637 1947 3511 5356 7168 8714 9700
0728 2402 3670 5386 7264 8741 9708
0788 2411 3844 5770 7369 8820 9861
1093 2430 3907 6076 7403 8843
1196 2466 3968 6285 7436 9006
1232 2753 4212 6546 7620 9285
1243 2841 4279 6563 7639 9325
1245 2862 4450 6723 7754 9329

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 372950
2nd Prize Rs.7000/- 94481
3rd Prize Rs.3500/-
03868 07042 31338 31983 56622
59502 71066 77643 87792 98257
4th Prize Rs.200/-
0813 2034 2284 2576 3331 5103 5681
6971 7069 8374
5th Prize Rs.100/-
1516 1620 1771 2216 2828 3757 5211
7260 7708 7851
6th Prize Rs.50/-
0022 1511 3067 5017 6652 7859 9390
0080 1712 3080 5168 6910 7877 9401
0168 1843 3277 5373 7114 7937 9421
0360 1971 3376 5432 7115 8079 9509
0367 1999 3457 5509 7212 8101 9652
0595 2107 3740 5813 7226 8329 9679
0601 2114 3790 6130 7301 8518 9730
0673 2406 3848 6170 7378 8558 9744
0925 2528 4226 6278 7472 8582 9904
0952 2584 4267 6291 7523 8662 9989
1172 2732 4288 6305 7557 9058
1185 2911 4351 6394 7578 9101
1231 2966 4418 6497 7595 9193
1253 2980 4671 6498 7645 9224
1301 3022 4929 6616 7734 9287

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 198457
2nd Prize Rs.7000/- 69295
3rd Prize Rs.3500/-
09865 26937 42594 66647 72593
76196 76924 81486 88896 94336
4th Prize Rs.200/-
0900 0987 1021 2250 3978 6591 8164
8953 9536 9807
5th Prize Rs.100/-
0552 0917 3109 3471 3668 6396 7585
7846 7885 9767
6th Prize Rs.50/-
0295 1823 2744 4850 6059 7332 8920
0441 1883 2798 4946 6070 7351 8964
0546 1914 2840 5076 6112 7413 9045
0699 1940 2937 5321 6134 7527 9293
0863 1943 2999 5327 6263 7639 9663
0893 1991 3103 5497 6273 7744 9835
1121 2049 3464 5784 6277 7754 9929
1122 2106 3504 5797 6312 7796 9940
1161 2110 3548 5826 6405 7811 9989
1310 2153 3618 5847 6503 7853 9999
1394 2290 4161 5891 6557 8030
1473 2476 4227 5900 6565 8568
1483 2548 4290 5952 6595 8589
1545 2599 4291 5958 6697 8768
1678 2738 4717 5995 7159 8822

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 445537
2nd Prize Rs.7000/- 26799
3rd Prize Rs.3500/-
06729 25187 27657 35817 53300
58545 60395 62760 85460 89226
4th Prize Rs.200/-
1252 1554 1830 2270 3187 4069 5566
6111 6580 6976
5th Prize Rs.100/-
0898 2320 2388 4263 5882 6969 7443
8072 8958 9263
6th Prize Rs.50/-
0044 1411 3124 4800 6005 8306 9371
0055 1662 3335 4834 6010 8502 9529
0097 1831 3518 4839 6143 8505 9541
0109 1877 3535 5034 6204 8685 9547
0208 1948 3737 5037 6329 8738 9595
0417 2062 3871 5040 7079 8786 9805
0447 2124 3928 5345 7112 8849 9891
0477 2153 3930 5552 7189 8984 9897
0638 2393 3998 5606 7256 8992 9954
0770 2545 4002 5683 7333 9027 9990
0860 2567 4109 5686 7587 9057
0936 2569 4426 5725 7641 9093
1114 2657 4462 5741 7667 9129
1329 2728 4750 5807 7967 9281
1341 2795 4792 5820 8079 9290

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 932686
2nd Prize Rs.7000/- 32288
3rd Prize Rs.3500/-
07303 24692 31067 40582 42258
66340 76488 87828 91757 92357
4th Prize Rs.200/-
0290 0414 2014 2029 4137 5006 5250
5326 5669 6871
5th Prize Rs.100/-
0524 0646 1614 4099 4187 5600 7139
7529 8455 9598
6th Prize Rs.50/-
0120 1428 2365 3693 5403 6825 8461
0216 1482 2450 3740 5422 6934 8821
0333 1616 2510 3798 5685 7215 8877
0502 1683 2670 3826 5745 7448 8930
0621 1687 2736 3924 5749 7584 8981
0743 1728 3113 3994 6104 7961 8983
0800 1758 3188 4076 6198 7980 9383
0807 1837 3196 4294 6311 7997 9389
0863 1930 3233 4503 6375 8012 9628
0932 2139 3323 4583 6464 8086 9976
0962 2166 3421 4686 6530 8145
1155 2230 3473 4882 6549 8194
1222 2251 3584 4960 6574 8270
1386 2332 3614 5263 6575 8312
1391 2346 3662 5321 6704 8336

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 65103
3rd Prize Rs.3500/-
19308 21425 32180 32946 43204
54559 65800 76642 87793 98907
4th Prize Rs.200/-
0804 1150 2121 2168 3773 4820 5604
7861 8373 9213
5th Prize Rs.100/-
0820 1006 1118 1317 2071 2308 5663
5857 7186 8995
6th Prize Rs.50/-
0086 1272 3475 4440 6302 7523 8758
0119 1718 3517 4476 6432 7570 8767
0178 1775 3525 4674 6476 7617 8821
0282 1827 3533 4686 6508 7622 9078
0290 2081 3867 4873 6798 7919 9433
0392 2214 3899 4962 6895 7937 9458
0502 2513 3928 5227 6907 8043 9534
0516 2597 4036 5296 6956 8214 9813
0590 2795 4163 5740 6960 8248 9911
0796 2807 4176 5844 6983 8262
1020 3222 4295 5904 6995 8343
1036 3288 4381 6005 7025 8552
1168 3334 4382 6016 7095 8717
1172 3461 4412 6041 7335 8741

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 742323
2nd Prize Rs.7000/- 75424
3rd Prize Rs.3500/-
18384 18738 29845 31353 42872
53168 64328 64751 86157 97157
4th Prize Rs.200/-
1681 1811 1815 2336 2485 2677 4643
5589 8810 9542
5th Prize Rs.100/-
0726 0845 1685 2134 2959 4373 4702
6673 7616 9342
6th Prize Rs.50/-
0091 2182 3636 5043 6347 7597 8711
0091 2230 3883 5414 6383 7829 8823
0136 2538 3914 5430 6527 7851 9108
0174 2577 4117 5517 6568 7861 9551
0342 2619 4150 5549 6712 7864 9675
0408 2646 4172 5601 6830 7965 9691
0880 2756 4400 5774 6833 8188 9802
0978 2767 4412 5866 6941 8215 9842
1156 2772 4488 5961 6978 8227 9853
1201 2831 4660 5988 7045 8270 9970
1272 2944 4769 5998 7064 8274
1325 3205 4786 6031 7166 8309
1414 3417 4842 6246 7174 8516
1659 3521 4864 6247 7177 8649
1881 3525 5007 6288 7584 8684



భారీ వర్షాలకు అసోంలోని నల్బరీ ప్రాంతంలో పొంగిపొర్లుతున్న నదులు

# వైద్య విద్యార్థి బలవన్మరణం?

మాన్యం చెబుతోంది. అయితే ఆత్మహత్య చేసుకోదగ్గ కారణాలు లేవని పోలీసులు చెబుతున్నారు. ఆ మేరకు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గూడూరుమండలం పెంచికలపాడు గ్రామంలో విశ్వభారతి మెడికల్ కళాశాల ఉంది. ఆ కళాశాలలో లోకేష్ అనే విద్యార్థి ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున అతని గదిలో ఫ్యానుకు ఉరి వేసుకున్నారని తోటి విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి సమాచారం అందించింది. కళాశాల నిర్వాహకులు అక్కడికి చేరుకొని పరిస్థితి పర్యవేక్షించారు. తర్వాత సంబంధిత నాగలాపురం పోలీసులు కళాశాలకు చేరుకున్నారు. ఎస్సై నాయక్ ఆధ్వర్యంలో మృతుడి గదిలో ఆధారాల కోసం వెతికారు. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఇక మృతుడి గురించి తోటి విద్యార్థులను అడగగా అతను తన చదువు తను చదువుకుంటూ చాలా మితభాషిగా ఉండేవాడని ఎవరితోఎలాంటి వివాదాలు లేవని తేల్చి చెప్పారు. ఏటువంటి చెడు వ్యసనలు లేవు, కాలేజీలో ర్యాగింగ్ జరగలేదు, ప్రేమ వ్యవహారంలేదు, కాలేజీలో ఘర్షణలు లేవు అని తోటి స్నేహితులు చెబుతున్నారు. అలాగేఏటువంటి సూసైడ్ నోట్ కూడా గుర్తించబడలేదు. కళాశాలలో కూడా సదరు విద్యార్థికి సంబంధించి ఎలాంటి సమస్యలులేవని పోలీసులకు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ప్రేమ వ్యవహారం కారణం అయిఉండవచ్చని అనుమానాలున్నాయి. కాగా అతని ప్రేమ కూడా కళాశాల పరిధిలో కాదని స్వంతఊర్లో అయిఉండవచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. మృతుడు నెల్లూరుజిల్లా కావలికి చెందిన వ్యక్తి. దీంతో కావలిలోఉన్న లోకేష్ తండ్రి బ్రహ్మానందరావుకు పోలీసులకు సమాచారం అందించారు. అయితే సోమవారంరాత్రి వరకు వారు కర్నూలు చేరుకోలేదు. ఇదిలా ఉండగా లోకేష్ మృతికి కళాశాలలో ఎలాంటి కారణం లేవనడంపై పలు అనుమానాలు వస్తున్నాయి, ఏ కారణం లేకుండా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. కావున ఇందులో ఎదో మర్మం ఉందని స్థానికులు అనుమానిస్తున్నారు. అదే క్రమంలో పోలీసులు కూడా అనుమానాస్పద మృతి కింది కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలు మెడికల్ కాలేజికి తరలించారు. అతని తల్లిదండ్రులు రాకపోవడంతో సోమవారం శవపరీక్ష జరగలేదు. మంగళవారం లోకేష్ తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ రికార్డు చేశాక పోస్టుమార్టం చేయిస్తామని పోలీసులు తెలిపారు. ఏది ఏమైనా ఈ కేసులో కీలకమైన విషయం బయటకు రాకుండా చేశారన్న అభియోగం ఉంది. అది కళాశాల యాజమాన్యం చేసిందా లేక తోటి విద్యార్థులు చేశారా.. అదీకాక మరెవరైనా చేశారా అన్న కోణంలో అనుమానాలున్నాయి.

# రియల్టర్ హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన లావాదేవీల కారణంగానే వీరి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ హత్యకు దారితీసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో సోమవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన శ్రీనివాసులురెడ్డి కడప నగరంలోని మారుతీనగర్‌లో నివాసం ఉండేవాడు. ఇతనికి ఎపెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న మోపూరి ప్రతాప్‌రెడ్డి, కడప సాయిపేటకు చెందిన ల్యాబ్‌టెక్నీషియన్ శ్రీనివాసులుతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. అయితే ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఇరువురు బంధువులు. మృతుడు శ్రీనివాసులురెడ్డి ప్రతాప్‌రెడ్డి హత్య చేయడానికి 2 ప్రధాన కారణాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతాప్‌ను బినామీగా ఏర్పాటు చేసుకొని శ్రీనివాసులురెడ్డి 3 ప్రాపర్టీలను అతని పేర రాసిచ్చాడు. అంతే కాకుండా శ్రీనివాసులురెడ్డి ఏ-1 ప్రతాప్‌రెడ్డి రూ.80లక్షలు, ఏ2- శ్రీనివాసులురెడ్డి రూ.60లక్షలు బాకీ ఉన్నాడు. ఈ లావాదేవీల కారణంగానే శ్రీనివాసులురెడ్డిని హత్య చేయాలని వారు హత్యకు పథకం రూపొందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి హత్యకు ప్లాన్ చేశారన్నారు. ప్రతాప్‌రెడ్డి, 3వ నిందితుడు సురేష్ అలియాస్ ప్రాన్సిస్ ముందుగా హత్యా స్థలానికి స్కూటీలో వచ్చి మృతుడు శ్రీనివాసులురెడ్డి వెళ్లే జిమ్ ముందు నిలబడడం జరిగిందన్నారు. కోనేరు వెంకట సుబ్బయ్య అనే వ్యక్తు మృతుడు శ్రీనివాసులురెడ్డి కింది దిగి రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు స్కూటీ అడ్డు పెట్టగా ప్రతాప్, ప్రాంసిస్‌లు కత్తులతో దాడి చేసి పొడవడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఛాతికి, గుండెకు బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడని తెలిపారు. అక్కడి నుంచి ఏ-2 శ్రీనివాసులు హత్య జరిగిన స్థలంలోనే ఉండి ఏ-4 హరిబాబుతో స్కూటీలో ప్రతప్, ప్రాన్సిస్ పారిపోయారని ఆయుధాలు వారు ధరించిన మురకాలు అక్కడే పడేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఒక మహిళ కూడా ఉందని కల్లూరు సురేష్ అలియాస్ ప్రాన్సిస్‌ను ఓ మహిళ హత్యకు ప్రేరించి ప్రతాప్‌తోఓ హత్య చేయించిందని దీంతో ఆమెను కూడా అరెస్టు చేశామన్నారు. వన్‌టౌన్ సీఐ ఎన్‌వీ నాగరాజు, ఎస్సై మదుసూదన్‌రెడ్డి, సైబర్ క్రైం ఎస్సై మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పుల్లయ్య, వారి సిబ్బంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో పెండ్లిమర్రి మండలం మారుతీనగర్‌కు చెందిన ప్రతాప్, సాయిపేటకు చెందిన శ్రీనివాసులు, పాతకడపకు చెందిన ప్రాన్సిస్, బరకం హరిబాబు, శంకరాపురం చెందిన కోనేరు వెంకట సుబ్బయ్య, పాతకడపకు చెందిన భాగ్యలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. మరికొంత సమాచారాన్ని సేకరిస్తున్నామని ఇంకా ఎవరి పాత్ర ఉంటే అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది. అలాగే హత్య జరిగిన ప్రదేశంలో కత్తిని పక్కన వేసిన మహిళను అభినందిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

**27-6-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
నవమి రా.10-22; హస్త ఉ.11-04
వర్జ్యం రా.07-29 ల 09-10
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**వృషభం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** రుణాలు తీరుస్తారు. వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న ముఖ్య విషయం తెలుస్తుంది.

**తుల:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. వ్యాపారులకు బాగుంటుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ఓర్పుతో వ్యవహరించండి.

**మీనం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేకసాయం రూ.56,415కోట్లు

## 16 రాష్ట్రాలకు ఆర్థికశాఖ కేటాయింపులు

**న్యూఢిల్లీ,జూన్ 26:** దేశంలోనిపదహారు రాష్ట్రాలకు కేంద్రం మూలదన పెట్టుబడులకింద 56,415 కోట్లరూపాయలనిధుల విడుదలచేసున్నది. కేంద్ర ఆర్థిక శాఖ ఇందుకు ఆమోదం తెలిపింది. బడ్జెట్‌లోప్రతిపాదించిన ప్రత్యేక సాయం పథకం కింద ఈనిధులను కేటాయించింది. వీటిలోభాగంగా తెలంగాణకు 2102 కోట్లరూపాయలు కేటాయించగా మరో తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఈ జాబితాలో చోటు లభించలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మూలధనపెట్టుబడులకింద రాష్ట్రాలకు ప్రత్యేకసాయం పథకం కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రతిపాదించి అమలుచేస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు 1.3 లక్షలకోట్లు ఇవ్వాలనినిర్ణయించింది. అలాగే యాభై ఏళ్లకుగాను వడ్డీలేని రుణంగా ఈమొత్తం రాష్ట్రాలకు అందుతుంది. ఇందులోభాగంగా 56415 కోట్లరూపాయలు విడుదలచేసేందుకు ఆర్థికశాఖ సమ్మతించింది. ఈ నిధులు విద్య,వైద్యం, నీటిపాదరుల, మంచినీటిసరఫరా, విద్యుత్, రోడ్లనిర్మాణంకోసం వినియోగిస్తారు. ఈ పథకం కింద ప్రస్తుతానికి నిధులున్న రాష్ట్రాల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా ఉన్నాయి. ఇక నిధుల కేటాయింపు అంశంపరంగాచూస్తే బీహార్‌కు అత్యధికంగా 9640 కోట్లు కేంద్రం మంజూరుచేసింది.



## సీఎం జగన్‌ను కలుసుకున్న ఎపి క్యాడర్ అసిస్టెంట్(ట్రైనీ) కలెక్టర్లు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో అండర్ ట్రైనింగ్-2022 బ్యాచ్‌కు చెందిన 10మంది ఏపీ క్యాడర్ అసిస్టెంట్ కలెక్టర్లు సోమవారం కలుసుకున్నారు. బి.సహర్ష్‌రాజ్(అనకాపల్లి అటాచ్‌మెంట్), బి.సహదిత్ వెంకట్ త్రినివాగ్(విజయనగరం), సి.యశ్వంత్ కుమార్ రెడ్డి(తూర్పుగోదావరి) కల్పన కెర్ (పల్నాడు), కుషల్ జైన్(అనంతపురం), మంత్రి మౌర్యభరద్వాజ్ (వైఎస్సార్ కడప జిల్లా), రాఘువేంద్ర మీనా (శ్రీకాకుళం), సార్యమన్ పటేల్(ప్రకాశం), తిరుమణి శ్రీపూజ(ఏలూరు),వి.సంజనాసించా( నెల్లూరు)లు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.వారికి సీఎం జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేలా పనిచేస్తూ,సామాన్యుడికి సైతం అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని మార్గనిర్దేశం చేశారు. ఆలీడ వెరీ బెస్ట్ చెప్పారు , ప్రజల హృదయాల్లో మంచి చేసే రాజకీయనాయకులతో పాటు అందుబాటులో ఉండే అధికారులు చిరస్థాయిగా ఉంటారన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ప్రజల సంక్షేమాన్ని విస్మరించకూడదన్నారు.అధికారులు జనంలో మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం జగన్ మార్గదర్శనం పట్ల ట్రైనీ కలెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.ఆయన సూచనలకు అనుగుణంగా ముందడుగు వేస్తామన్నారు.సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఏపీ హెచ్‌ఆర్‌డీఐ డీజీ ఆర్పీ సిసోడియా, ఏపీ హెచ్‌ఆర్‌డీ జేడీజీ సీఎస్ ప్రద్యుమ్న ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన రైల్వే నూతన సీనియర్ డిసిఎం

**గుంతకల్లు రైల్వే, జూన్ 26 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా నియమితులైన ఎస్.మనోజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, రైల్ ట్రాన్స్‌పోర్టేషన్, వాణిజ్య విభాగాలలో పని చేస్తున్న సంబంధిత ఉన్నతాధికారులకు స్థానచలనం కల్పిస్తూ ఈ నెల 12న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గుంతకల్లులో సీనియర్ డిసిఎంగా పనిచేస్తున్న ప్రశాంత్‌కుమార్‌ను జోనల్ రైల్వే నిర్వహణ విభాగం ఉన్నతాధికారిగా నియమించి, ఆయన స్థానంలో సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న 2012వ బ్యాచ్‌కి చెందిన ఐఆర్‌టిఎస్ మనోజ్‌ను బదిలీ చేశారు. దీంతో సోమవారం ఆయన గుంతకల్లు సీనియర్ డిసిఎంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం డిఆర్ఎం కె.వెంకటరమణా రెడ్డి,అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకరలతోపాటు డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల సంబంధిత ఉన్నతాధికారులను ప్రశాంత్‌కుమార్ పరిచయం చేశారు.



బదిలీపై వెళ్తున్న రైల్వే సీనియర్ డిసిఎం ప్రశాంత్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించిన నూతన సీనియర్ డిసిఎం మనోజ్

ఈ సందర్భంగా ఆయన డిసిఎం సోమశేఖర్‌నాయుడు, ఏసిఎం ఎస్ ఎస్‌పి రెడ్డిలతో కలిసి సీనియర్ డిసిఎం కార్యాలయంలో త్రిసెక్షన్‌లో పని చేసే ప్రతి ఉద్యోగి సీటు వద్దకు వెళ్లి స్వయంగా పరిచయం చేసుకున్నారు.

## ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ!

### రోడ్డు మధ్యలో బారికేడ్లతో వేగనియంత్రణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డుతోపాటు తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో పూర్తిగా ప్రమాదాలు జరగకుండా నియంత్రించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించారు. ఘాట్‌లో అనుభవం లేని వాహనడ్రైవర్లు వాహనాలను నడపడం...అవగాహన లేక వేగ నియంత్రణ పాటించకపోవడం వంటివి కారణాలుగా గుర్తించారు. సాధారణరోడ్లపై వాహనాలు నడిపిన తీరుగానే తిరుమల ఘాట్‌లోనూ వాహనాలు నడుపుతుండటంతో ప్రమాదకర మలుపుల వద్ద తరచూ వాహనాలు వేగనియంత్రణ చేయలేక కొండలను ఢీ కొనడమా లేక పిట్టగోడలను ఢీ కొని, కాల్వలోకి ఒరగడం,ఏకంగా లోయల్లోకి దూసుకెళ్లడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏడుకొండలవాని ఆశీస్సులతో ఈ ప్రమాదాల్లో యాత్రికులైన భక్తులకు ప్రాణాపాయం జరగకపోయినా క్షతగాత్రులవుతున్నారు. ఇలా నెలరోజుల్లోనే 20కిపైగా వాహనాలు ప్రమాదాలకు గురై పదిమందివరకు యాత్రికులు క్షతగాత్రులయ్యారు. ఈ వాహనాలు బయటిప్రాంతాలకు చెందిన యాత్రికులే కావడం విశేషం. తిరుమల ఘాట్‌లో ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో 20కిలోమీటర్ల వేగంతో వాహనాలు నడపాలని, వేగనియంత్రణకు ప్రమాదకర మలుపుల వద్ద బారికేడ్లు ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారు.




**రెండు ఘాట్‌రోడ్లపై ఇనుప బారికేడ్లు:** తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌రోడ్డు, తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌రోడ్డు దాదాపు 18కిలోమీటర్లు దూరం. ఈ మధ్యలో ఘాట్‌లో సుడులు తిరిగే మలుపులు.....ఒళ్లు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం.....ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగంతో వాహనాలు నడుపుతున్నారు. వేగనియంత్రణ చేయడానికి ఇటీవల తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న మలుపుల వద్ద, మలుపులకు ముందు ఇనుపబారికేడ్లను ఏర్పాటుచేశారు. వేగంగా వాహనాలు వచ్చినా బారికేడ్ల వద్ద వాహనాలు వేగం తగ్గించి ఆ తరువాత క్రాస్ చేయాల్సి వుంది.దీంతో వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండదు. గత వారం రోజుల్లో ఈ ప్రాంతాల్లో దాదాపు జీరో ప్రమాదాలు నమోదయ్యాయి. తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో ప్రమాద నియంత్రణే లక్ష్యంగా నిర్ణయించారు. గత మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్లఅనుభవం ,అవగాహన లేకపోవడంతోనేనని పోలీసులు పేర్కొన్నారు. జూన్‌లో 20రోజులకు 14ప్రమాదాలు జరిగాయి. తిరుపతికి దిగే వాహనాలు20-40 కిలోమీటర్ల వేగంమించి వాహనాలను నడుపకుండా బారికేడ్ల ఏర్పాటు కొంతవరకు ఉపయోగకరంగా మారింది.



## గోవిందరాజస్వామికి పుష్పయాగం

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం అత్యంత వేడుకగా జరిపించారు. ఆలయంలో గతనెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత బ్రహ్మోత్సవాల్లోనూ, నిత్యకైంకర్యాల్లోనూ అర్చకుల పరిచారకుల వల్ల,అధికారులు, భక్తుల వల్ల తెలిసీతెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో గోవిందరాజస్వామి,శ్రీదేవిభూదేవి సమేతులైన ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి,రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు,తులసి, మరువం,దవనం ,బిల్వం, పన్నీరాకు పత్రాలు మొత్తం కలిపి 3టన్నులతో స్వామిఅమ్మవార్ల పాదాలు స్పృశిస్తూ గోవిందా..గోవిందా అందరినీ చల్లగా చూడవయ్యా అంటూ అర్చకులు వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పాలను విరాళంగా అందించారు.అంతకుముందు ఉదయం ఉత్సవమూర్తులకు విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఉద్యానవనం విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఈఓ రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్‌రావు, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవాణిట్రస్ట్‌పై అవగాహన లేక ఆరోపణలు

### శ్రీవాణి విరాళాలపై ప్రతినెలా వివరాలు వెల్లడించాలి

### బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్ దర్శనం శ్రీవాణిట్రస్ట్‌పై రాజకీయంగా అవగాహనలేకనే ఆరోపణలు చేస్తున్నారని బిజెపి రాష్ట్రఅధికారప్రతినిధి, టిటిడి బోర్డు మాజీసభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్‌లో ఎలాంటి అవకతవకలు జరగడం లేదన్నారు. గతంలోనూ అనేక ఆరోపణలు చేశారని, పింక్‌డైమండ్, నేలమాళిగలు అంటూ అనవసరరాద్ధాంతం చేశారన్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలేనని ఖండించారు. అయితే భక్తుల్లో నెలకొన్న అనుమానాలను తీర్చిల్సిన బాధ్యత టిటిడి అధికారులపై ఉందని, శ్రీవాణి ట్రస్టుకు ఎన్ని వివరాలు వస్తున్నాయో ప్రతినెలా 1వతేదీన టిటిడి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. దూపదీప నైవేద్యాలు లేని ఆలయాలకు నిధులు ట్రస్టు ద్వారా కేటాయించి ఆలయాల్లో నిత్యకైంకర్యాలు జరిపించడంమంచిదన్నారు. అలాగే మత్స్యకార ప్రాంతాల్లోని 574 ఆలయాలకు శ్రీవాణి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమపథకాలతో ప్రజలుసంతోషం: ఎమ్మెల్యే గణబాబు

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని విశాఖ ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ప్రజలు మళ్లీ అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కడతారన్నారు. సోమవారం ఉద యం తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే గణబాబు విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# నాగార్జున స్నాతకోత్సవానికి గవర్నర్ ఆమోదం

### ఆగస్టులో నిర్వహణకు సన్నాహాలు

### ఇంజనీరింగ్‌లో డ్యుయల్ డిగ్రీ కోర్సులకు సెనేట్ ఆమోదం

### తక్షశిల ఐఏఎస్ అకాడమీతో యూజి సివిల్స్ కోర్సుకు అంగీకారం




సోమవారం సెనేట్ సమావేశంలో మాట్లాడుతున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, పక్కన రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్26, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 40వ స్నాతకోత్సవానికి ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆమోదం లభించిందని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన 87వ అకడమిక్ సెనేట్‌లో పలు విద్యా విషయక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వీసి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళ నుంచి వర్సిటీ దినదినప్రవర్ధమానం చెందుతుందన్నారు. నూతన కోర్సుల ఏర్పాటు అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో వర్సిటీ వేగంగా ముందుకుసాగుతుందన్నారు. విద్యా విషయక, పరిశోధన రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ ర్యాంకుల సాధన, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు వంటివి వర్సిటీకి దక్కాయన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ నిరంతర అభివృద్ధి సాధించిన గ్లోబల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. వర్సిటీ 40వ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ సుముఖత వ్యక్తం చేశారన్నారు. బహుశా ఆగస్ట్ చివరి వారంలో స్నాతకోత్సవం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంజనీరింగ్‌లో డ్యూయల్ డిగ్రీ, (బి.టెక్ ప్లస్ ఎం.టెక్)కు సెనేట్ ఆమోదం తెలిపింది. సెల్ఫ్ సపోర్టింగ్ విధానంలో ఈ కోర్సులు నిర్వహిస్తున్నట్లు వీసి పేర్కొన్నారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీతో వర్సిటీ చేసుకున్న ఎంఓయులో భాగంగా వర్సిటీతో కలిసి సంయుక్తంగా యూజి ప్లస్ సివిల్స్ ప్లస్ పిజి కోర్సులను నిర్వహించేందుకు సెనేట్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం పూర్వ వీసి ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ వర్సిటీలో తాను వీసిగా విధులు నిర్వహించిన సమయంలో ప్రతీ ఏటా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించేవారమని, కొనేళ్ళు గడిచాక అనివార్య కారణాలతో వ్యవస్థాపక దినోత్సవం జరుగటం లేదన్నారు. ఇక నుంచైనా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించాలని సూచించారు. దీనికి వీసి రాజశేఖర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మరొక పూర్వ వీసి వియన్నరావు,రెక్టార్ వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్‌బి.కరుణ, డీన్‌లు, ప్రిన్సిపాల్స్, సెనేట్ సభ్యులు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.




## డ్రగ్స్‌తో పట్టుబడితే క్రిమినల్ కేసులు

### పిడియాక్టు నమోదు

### మాదకద్రవ్యాల వ్యతిరేకదినోత్సవ ర్యాలీలో అధికారులు

**తిరుపతి,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నవయస్సులోనే మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా కళాశాలల విద్యార్థులు, యువత బంగారు భవిష్యత్తుకు మాదకద్రవ్యాలు నిర్వీర్యంగా మారాయని తిరుపతి జిల్లా అధికారులు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి అన్నారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కలిగివున్నా, విక్రయించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, పిడియాక్టు నమోదుకు వెనుకడుగు వేయబోమని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి హెచ్చరించారు. యువత దేశానికి దిక్సూచి అని, జాగ్రత్త పడకపోతే మూల్యం చెల్లించకతప్పదన్నారు. యువత మేల్కొని లక్ష్మణరేఖను దాటవద్దని, జీవితాన్ని అంధకారంలోకి నెట్టొద్దని సూచించారు. చదువకునే వయస్సులో చదువుపైనే ధ్యాస పెట్టాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం తిరుపతినగరంలో కళాశాల విద్యార్థులు, పోలీసులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం పిల్లలపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. ఎక్కడైనా మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పోలవరం పూర్తి కావాలి: రామకృష్ణ

**పోలవరం, జూన్ 26 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధిచెందాలంటే పోలవరం త్వరతిగతి పూర్తి కావల్సి ఉందని సీపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.సోమవారం పోలవరంలోని బాపుజీ కాలనీ వద్ద ప్రాజెక్టు నిర్వాసితులతో భారీగా ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడాతూ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఉపయోగపడే ప్రాజెక్టు అన్నారు.ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి సాగునీరు, తాగునీరు,విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరంను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వాసితులకు నిధులు కేటాయించే పరిస్థితి కాన రావడం లేదన్నారు.ముఖ్యమంత్రి తన కేసులు,తమ్ముడు పై ఉన్న కేసులు మాత్రమే ఢిల్లీ వెళ్లి మోదీ ని ప్రాధేయపడుతున్నారని చెప్పారు.ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని ఎద్దేవ చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాజధని అమరావత,లేదా విశాఖ చెప్పలేని పరిస్థితుల్లో ఇక్కడ ప్రజలు ఉన్నారని,అటు వంటి పరిస్థితి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిది అన్నారు.పోలవరం ప్రాజెక్టును 150 అడుగులు పెంచాలని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 130 అడుగులు మాత్రమే పరిమితం చేయ్యడానికి చూస్తున్నారన్నారు.అది అప్పుడు జాతీయ ప్రాజెక్టు అవ్వదని లిఫ్ట్ ఇరిగేషన్‌గా మారుతుం దన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిచూపు ఓటుకు నోటు ఎంత పంచాలి, వాలం టరీలను,గృహసారధులను,సచివాలయ సిబ్బందిని ఎలా ఉపయోగించుకోవాలన్నది మాత్రమే చూస్తున్నారు. నిర్వా సితుల గ్రామాలు ఖాళీచేసిననాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల అందరికి ప్యాకేజీ ఇవ్వలన్నారు.ఏ.పి కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగునీటికి ప్రాధన్యతను ఇచ్చామని తెలియజేశారు.2004 నుండి 2014 వరుకు జలయజ్ఞం లాంటివి పార్టీలకు అతీతంగా ఎన్నో నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో ప్రాజె క్టులు 20శాతం నుండి 80 శాతం వరుకు పూర్తి చేయడం జరిగిందన్నారు.పోలవరం ప్రాజెక్టుకు 30 వేల కోట్లు కేంద్రంకేటాయిస్తే నిర్వాసితుల సమస్యలు కూడా పూర్తి అవుతాయని చెప్పారు.పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్, ఎగువ కాపర్ డ్యాం,సీపిజీ,ఇసుక పనులు ,గైట్ బండ్ పాడైన పనులు మాత్రమే జరు గుతున్నాయని,అసలైన పనలు మాత్రం ఇంకా మొదలు పెట్టలేదన్నారు.వీటికే వేల కోట్లు కర్చు అయినట్లు ప్రభుత్వం చూపిస్తుందన్నారు.రాష్ట్ర మేధావుల ఫారం కన్వీనర్ శాలసాని శ్రీనివాస్,చందా లిం గయ్య,ముప్పాళ్ళ నాగేశ్వర రావు, జి.వి సత్యన్నారయణ మూర్తి,ప్రభాకర్,బండి వెంకటేశ్వరరావు, మధు తదితరులు ఉన్నారు.




పోలవరం నిర్వాశితుల సమావేశంలో పాల్గొన్న నేతలు

## మృత్యుంజయునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.సోమవారం ఆలయంలో ప్రవేశించిన వెంటనే కుడివైపు మృత్యుంజయస్వామి నిలువెత్తు విగ్రహం ఉంది. ఇక్కడ ఎవరికైనా ఆరోగ్య సమస్య ఉంటే ఇక్కడ మృత్యుంజయ స్వామికి అభిషేకాలు నిర్వహించే వారు.అంతేకాక కరువు కాటకాల సమయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని,పాడి పంటలు పండాలని మొక్కుకోవటం ఆనవాయితిగా ఉంది.ఈ నేపథ్యంలో సోమవారం ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.



**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపు షాపులు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.ఆలయ అర్చకులునిరంజన స్వామి సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఏర్పాట్లను డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ సతీష్‌మాలిక్ పర్యవేక్షించారు.

## నిబంధనల ఉచ్చు: ధర్మకర్తల మండలి వర్గ పోరు

**శ్రీకాళహస్తి,జూన్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో' దర్శనాల వివాదాలు తారాస్థాయికి' చేరుకున్నాయి.ఓ వైపు నిబంధనల ఉచ్చు,మరో వైపు ధర్మకర్తల మండలిలో చోటు చేసుకున్న వర్గ పోరు ఇంకోక వైపు అధికారుల వత్తిడి, ఇంకోవైపు దళారుల ఇష్టారాజ్యం ఇలా రకరకాల వత్తిడితో గేట్లు వద్ద ఉన్న చిరుద్యోగులు సతమతమౌతున్నారు. ఏ సమయంలో ఎవరిని ఆపితే ఏమిటో? తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో అనే సందిగ్ధంలో సక్రమంగా పని చేయలేక పోతున్నారు.ఈ ఆగమ్యగోచరానికి కారణం ఆలయంలో' దళారుల దందా' పెరగటం. పిఆర్ఓ కార్యాలయం వద్ద లెక్కకు మించి ఎపిఆర్ఓలంటూ చలామణి అవటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఒక్కరు టిక్కెట్టు కొనుగోలు చేయాలనే నిబంధన సోమవారం ఆలయంలో' వివాదాలు సృష్టించాయి'.

**ఎవరిని ఆపినా ఉద్యోగికి సంకటమే:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనాలు ' పలుకుబడికి' దాసోహం అన్నాయి. ఇక్కడ రాజకీయ పలుకుబడి కల్గిన దళారులు పిఆర్ఓ కార్యాలయం వద్ద తిష్టవేస్తున్నారు. వచ్చిన భక్తుల్ని విఐపిలుగా మార్చేస్తున్నారు.దేవాదాయశాఖ ఏమో ఎవరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశిస్తున్నారు.అయితే ఈ నిబంధన ఇక్కడ అమలు జరగటం లేదు. ఇక్కడ ఒక్కొక్క ధర్మకర్తల మండలి సభ్యునికి పిఏ,పిఎస్‌లు, వారిచే దర్శనాలకు ఏర్పాటు చేసిన సభ్యులుంటున్నారు. వారు ఎవరినైనా తీసుకొస్తే ఆలీబాబా నలబై దొంగల సినిమాలా' గేట్లు తెరచుకోవాలి.లేకుంటే ఆ గేటు వద్ద ఉన్న ఉద్యోగి పని అయిపోయిందనిపిస్తుంది.ఇక ఇటీవల డ్రెస్ కోడ్‌ను ప్రవేశ పెట్టారు. ఇది మంచి కార్యక్రమం అని జనం ప్రసంశించారు. ఇక అంతరాలయ దర్శనానికి సంబంధించి నిబంధనలున్నాయి.కానీ ఏవీ అమలు జరగవు. ఎవరైనా ఉద్యోగి అమలు చేయటానికి ప్రయత్నిస్తే ఇక ఆతని ఉద్యోగం ఎక్కడ ఉంటుందో అంతుపట్టని స్థితి. ముఖ్యంగా ధర్మకర్తల మండలి సభ్యుల అనుచరులు తీసుకొచ్చే వారిని అడ్డుకుంటే ఆ ఉద్యోగి మానసిక వేదనకు గురికాక తప్పదు.ఇక చైర్మెన్ అనుచరులు కూడా మేము ఏమి తక్కువా? అని వ్యవహరిస్తున్నారు. వీరే కాకుండా ఇఓ పంపిన వారిని కూడా ఆపటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**ఎవరికి వారు విఐపిలే :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టిక్కెట్లు కొనుగోలు చేసే భక్తులు మినహా 4వ గేటు నుంచి వచ్చే ప్రతి ఒక్కరు విఐపిలుగానే మారుతున్నారు. ఈ ఆలయంలో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఓ వైపు బతుకుజీవనం కోసం రాజకీయ నాయకుల సిఫార్సులతో తిష్ట వేసిన దళారులు,మరో వైపు చైర్మెన్ చాంబర్, ఇంకొక వైపు ఇఓ ఛాంబర్, మరో వైపు ధర్మకర్తల మండలి అనుచరులు విఐపిలుగా మారుతున్నారు. దాంతో వ్యవస్థ అభాసుపాలౌతుంది. వచ్చిన భక్తులు నిలుదోపిడికి గురౌతున్నారు.మరి ఈ వ్యవస్తను ఎలా చక్కదిద్దుతారో ముక్కంటీశునికే ఎరుక.

## తిరుమలలో తెలంగాణ సిరిసిల్ల వాసి అదృశ్యం



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శ నార్థమ్ కుటుంబంతో కలసి వచ్చిన తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఓ భక్తుడు మంచినీళ్ళకోసం క్యూలైన్ నుంచి బయటకు వచ్చి ఆ తరువాత కనిపించకుండా పోయాడు. కుటుంబసభ్యులు తిరుమల,తిరుపతిలో ,సొంత ఊర్లో వెదికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులుతిరుమలకు చేరుకున్నారు. సిరిసిల్లకు చెందిన కసార్లదేవయ్య(54)కుటుంబంతోకలసి ఈనెల 20న తిరుమలకు వచ్చారు.కుటుంబంతో కలసి వెంకన్న దర్శనానికి సర్వదర్శనంలో క్యూలైన్లోకి వెళ్ళాడు. మధ్యలో మంచినీటి కోసం బయటకు వచ్చాడు. ఆ తరువాత అతను ఎంతకూ వీరిచెంతకు చేరుకోలేదు. గత వారం రోజులుగా తిరుమల,తిరుపతితోబాటు సిరిసిల్లలో వెదికినా ఆచూకీ లభ్యంకా లేదు. సోమవారం తిరుమలకుచేరుకుని కుమారుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని ఆచూకీతెలిస్తే 9030107059నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## పర్యావరణాన్ని, భూమిని రక్షించుకోవాలి

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 26, ప్రభాతవార్త :** సకల జీవరాశికి అవసరమైన పర్యావరణాన్ని భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించుకోవటం అవసరమేది గుర్తించి ప్రభుత్వం ఈమేరకు తగిన ప్రణాళికతో ప్రగతిపథంలో కొనసాగుతుందని రాష్ట్రప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో 30వ వార్డులో మూడు లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను సోమవారం ఆయన కౌన్సిలర్ రోశయ్యతో కలిసి పరిశీలించారు. పట్టణ పరిధిలో దాదాపు రూ.16 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.

కాగా 250 పండ్ల మొక్కలను జామియా మసీదు పెద్దలకు అందజేసి వాటిని నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ రూ.50 వేల వితరణతో కడియం నుండి 250 మామిడి, జామ మొక్కలను ఏర్పాటుచేశారు. బలుసుపాడు రోడ్‌లోని ఈద్గా ఆవరణలో ఈమొక్కలు నాటుతూ వీటి సంరక్షణ బాధ్యతను కూడా ముస్లిం పెద్దలు స్వీకరించాలని, ట్రీ గార్డులను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్య క్షులు షేక్ మొయిద్దీన్, జామియా మసీదు ప్రెసిడెంట్ షేక్ లీల్, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్, కమిటీసభ్యులు సయ్యద్‌అలీ, అల్లాభక్షు, రహంతుల్లా పాల్గొన్నారు.

## అడవి సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు, మొక్కుబడుల చెల్లింపు

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలోని కృష్ణానది ఆవలి ఒడ్డు ప్రాంతంలో పల్నాడు జిల్లా మాదిపాడు గ్రామ శివార్లలో వేంచేసివున్న అడవి సత్తెమ్మతల్లికి సామినేని విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విమలాభాను ప్రత్యేక పూజ లుచేసి, మొక్కుబడుల చెల్లించారు. ఆషాడ మాసం తొలి ఆదివారం వారాహి మాత నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని పొంగళ్ళు సమర్పించి పూజాది అర్చనలతో ఆరాధించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వైఎస్‌ఆర్‌సిపి మహిళా విభాగం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 45/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు తేది: 23.06.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజీ డివిజన్, భీమవరం పరిధిలోని ఒక పని (1) చేయుటకుగాను రూ.25.30 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తీసుకొను ఆఖరి తేది: 03.07.2023, మ.3గం. వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో పొందగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజీ డివిజన్, భీమవరం.
DIPR.No. 9928/CL/Advt/1/1/2022-23 తేది: 26.06.2023

వార్త

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్నిమించిన పేదరికం లేదు.

- హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

# బలపడిన దౌత్యబంధం!

ప్రధాని మోడీ ఈ యేడాదిలో వ్యూహాత్మకంగా నిర్వహించిన రెండుదేశాల పర్యటనల్లో అనుకున్న లక్ష్యాలు సాధించారు. భారత్‌కు అవసరమైన పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు, రక్షణరంగ సహకారం ఇటువంటి వాటితో పాటు ప్రవాసభారతీయులను అత్యధికంగా వేధిస్తున్న వీసా సమస్యలకు కూడా పరిష్కారం దొరికింది. అదే విధంగా తొలిసారి ఈజిప్టు పర్యటించిన ప్రధాని మోడీకి అత్యున్నత పురస్కారం కూడా వరించింది. ఇక్కడ కూడా రక్షణ, వాణిజ్యరంగాలతోపాటు వ్యవసాయం, విద్య, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారానికి బీజం వేసే విధంగా ఒప్పందాలు జరిగాయి. ప్రత్యేకించి దావూదీ బోహ్రాలు పునరుద్ధరిస్తున్న 11వ శతాబ్దంనాటి అల్‌హాకీమ్ మసీదును సందర్శించి మతపెద్దలను కలుసుకోవడం కూడా మోడీకి అటు దౌత్యపరంగాను, రాజకీయంగాను ఎంతో లబ్ధిచేకూరింది. భారత్‌లో మైనార్టీలు అణిచివేతకు గురవుతున్నారన్న విమర్శలకు ఈపర్యటనతో చెక్‌పెట్టినట్లయింది. విదేశీ పర్యటనలో ఏ దేశానికి వెళ్లినా ముందు ద్వైపాక్షిక భేటీ, వాణిజ్యం, రక్షణరంగం, విద్యారంగాల్లో ఒప్పందాలు జరగడం సహజ పరిణామం. ఈసారి అటు భారత్‌తోపాటు జి7 దేశాలకు వెళ్లిన సందర్భంగా 14 ద్వీపకల్పదేశాలతో జరిగిన సదస్సుకు మోడీ హాజరు కావడం రాక్‌స్టార్‌గా ఆదేశాలు అభివర్ణించడం వంటివి చూస్తే స్వదేశం కంటే విదేశాల్లో ఇపుడు మోడీ ప్రతిష్ట అత్యున్నత శిఖరాలకు చేరినట్లయింది. ఇక అమెరికా పర్యటన పరంగాచూస్తే ప్రధాని మోడీ బిలియన్లకొద్దీ డాలర్ల ఒప్పందాలు చేసుకోగలిగారు. మోడీ కోరిందే తడవుగా పారిశ్రామికవేత్తలు కూడా భారత్‌లో పెట్టుబడులు పెడతామని, పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు ముందుకువచ్చారు. విదేశీకరెన్సీ ఖజానా పెరిగేందుకు పెట్టుబడులు అవసరమే. దేశ ఆర్థికవృద్ధికి పారిశ్రామిక ఉత్పత్తిరంగం కూడా కీలకమే. స్థూల జాతీయోత్పత్తిలో గణనీయంగా వృద్ధిని సాధించాలంటే పెట్టుబడులు, ఉత్పత్తి, సేవలరంగం మరింత వృద్ధిలోకి రావాలి. వీటితోపాటు అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలు పెంచుకోవడం అంటే మాటలు కాదు. ఇప్పటి వరకూ వ్యూహాత్మక మైత్రీబంధమే అంటూ వచ్చిన రెండుదేశాలు ఇపుడు దౌత్యబంధాన్ని మరింత పటిష్టం చేసుకున్నాయి. మోడీ పర్యటనతో బైడెన్‌కు కూడా రాజకీయంగా లబ్ధిచేకూరింది. 33.68 కోట్ల అమెరికా జనాభాలో సుమారు నాలుగుకోట్లమందికిపైగా ఉన్నారు. వివిధ సంఘాలతో వీరంతా పటిష్టంగా ఉన్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో వీరి ఓటుబ్యాంకు కూడా అక్కడి అధ్యక్ష అభ్యర్థులకు కీలకం అవుతుంది. గతంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ హయాంలో హ్యూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ రాజకీయంగా ఎంతో ప్రభావితం చేసింది. ఇపుడు భారత ప్రధాని పర్యటనతో ఇటు బైడెన్ అటు డెమొక్రాట్లకు సైతం ఎంతోమేలు చేస్తుందని రాజకీయ పండితుల అంచనాలు. దీనికితోడు మోడీ తన పర్యటనలో స్వామికార్యం కూడా నెరవేర్చుకోగలిగారు. రక్షణరంగంలోను, ఇతర వాణిజ్యరంగాల్లోను కీలకమైన పెట్టుబడులను రప్పించుకోగలిగారు. భారత్‌లోను అటు అమెరికాలోను దౌత్యకార్యాలయాల సంఖ్యను పెంచేవిధంగా బైడెన్‌ను ఒప్పించారు. ఇరువురి ద్వైపాక్షిక చర్చల్లో రక్షణ,వాణిజ్య రంగాల్లో పరస్పర సహకార అంశాలే ఎక్కువ కనిపించాయి. హెచ్‌వన్‌బి వీసాకోసం అభ్యర్థుల ఎదురుచూపులకు ఇక తెరపడుతోంది. ఈ కేటగిరి వీసాల జారీలో సడలింపులు తెచ్చేందుకు బైడెన్‌సర్కారు ఆమోదముద్రవేయడంతో మోడీ పర్యటన ప్రధాన అజెండా పూర్తిగా ఫలవంతం అయిందనేచెప్పాలి. మోడీ పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధప్రస్తావన ఎక్కడా రాలేదుకానీ పరోక్ష ప్రస్తావన వచ్చింది. శాంతియుతంగాను, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలనే ధోరణి కనిపించింది. ఉభయ సభలనుద్దేశించి ప్రధానిచేసిన ప్రసంగం ప్రపంచ దేశాలను ఆకట్టుకుంది. ప్రజాస్వామ్య పునాదులపై ఏర్పడిన రెండు పెద్దదేశాలు ఇపుడు భావితరానికి దిక్సూచిగా మారుతున్నాయని ఆయన ప్రసంగంలో స్పష్టం చేసారు. భారతీయులు ప్రపంచంలో ఎక్కడఉన్నా మెరికల్లాంటి వారని, ఎక్కడఉన్నా రాణిస్తారని పేర్కొన్నారు. అన్నింటి కంటే ఆసక్తికరమైన అంశం ఏమిటంటే మోడీ సంతకం చేసిన ప్రసంగ పాఠం కోసం స్పీకర్ కెవిన్‌మెక్కార్తితోసహా సభ్యులు పోటీపడ్డారంటే ప్రధానికి ఉన్న ఆకర్షణ ఆదరణను అద్దంపడుతున్నదనే చెప్పాలి. అలాగే శ్వేతసౌధంలో మీడియా అడిగిన ప్రశ్నలకు వ్యూహాత్మకంగా సమాధానాలిచ్చారు. అమెరికా సెనేటర్లు మోడీపై కొన్ని ప్రశ్నలు సంధించాలని అధ్యక్షుడు బైడెన్‌పై ఒత్తిడిని కూడా తెచ్చారు. మైనార్టీ స్వేచ్ఛపైనే ఏకైక ప్రశ్నవస్తే ఒకే ఒక్క వాక్యంలో అంటే సబ్‌కాసాత్, సబ్‌కావికాస్, సబ్‌కా విశ్వాస్ అనిచెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక భారత ప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకుని జరిపిన అమెరికా పర్యటన ఫలప్రదం కావడంతోపాటు మోడీప్రతిష్టకూడా దశదిశలా ఇనుమడింప చేసింది. రానున్న అధ్యక్ష ఎన్నికల కోసం అయినా, మరే ఇతర వాణిజ్య ప్రయోజనాల కోసం అయినా కానీ భారత ప్రధానులకు గతంలో ఎన్నడూ లభించనంత ప్రాధాన్యత ఈసారి అమెరికాపాలకులు భారత ప్రధానిపై చూపిం చారు. ఆసియా పసిఫిక్‌ప్రాంత భద్రత ఒకటి కాగా చైనా దూకుడును కట్టడిచేసేందుకు క్వాడ్‌కూటమిలో కీలకంగా భారత్ పనిచేయడం మరోటి. వీటన్నింటికంటే వచ్చే ఏడాది జరిగే అధ్యక్ష ఎన్నికలు కూడా మోడీ పర్యటనతో డెమొక్రాట్లకు మేలుచేస్తాయన్న భావనతోనే మోడీ అమెరికాపర్యటనకు విపరీతప్రాచుర్యం లభించిందని భావించడంలో ఎలాంటి సందేహంలేదు.

# ఉమ్మడి పౌరస్మృతి- భారతీయత భావం

**ఉమ్మడి పౌరస్మృతివల్ల కలిగేప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ,పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్నిమతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది.జాతీయతపట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది.**



ప్రొఫెసర్ (డాక్టర్) ఎన్.వెంకటేశ్వర్లు

యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) ఇప్పుడు దీనిపై వాడివేడి చర్చ జరుగుతోంది. వివాహం,విడాకులు, దత్తత, వారసత్వం వంటి వ్యక్తిగత విషయాలలో దేశ పౌరులందరికీ వర్తించే ఒకే చట్టాన్ని యూనిఫామ్ సివిల్ కోడ్ సూచిస్తుంది. ప్రస్తుతం మత ప్రాతిపదికన వివిధ కమ్యూనిటీలకు వేర్వేరు పర్సనల్ లా(వ్యక్తిగత చట్టాలు)అమల్లో ఉన్నాయి. మతం, లింగం, కులం మొదలైన వాటితో సంబంధం లేకుండా పౌరులందరికీ వర్తించే చట్టాలను ప్రవేశపెట్టాలనేది యూనిఫామ్ సివిల్ కోడ్ లక్ష్యం. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియా జూన్ 14న నోటీసు జారీ చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ప్రజలు, గుర్తింపు పొందిన మత సంస్థల అభిప్రాయాలను కమిషన్ ఆహ్వానించింది. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై సంప్రదింపులు జరపాలని 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ చేసిన సూచనల మేరకు ఇప్పుడు ఆ ప్రక్రియను ప్రారంభించాం' అని జస్టిస్ రితురాజ్ అవస్థీ అధ్యక్షత వహిస్తున్న 22వ లా కమిషన్ తెలిపింది. జూన్ 30లోపు ప్రజలు యూనిఫామ్ సివిల్ కోడ్‌కు సంబంధించి తమ అభిప్రాయాలను సమర్పించాలి. లాకమిషన్ వెబ్‌సైట్‌కు లేదా మెంబర్ సెక్రటరీకి ఈమెయిల్ ద్వారా అభిప్రాయాలను సమర్పించవచ్చు. దేశంలోని పౌరులందరినీ సంరక్షించడానికి ఒకే విధమైన సివిల్ కోడ్ ద్వారా దేశం ప్రయత్నిస్తుంది అని భారత రాజ్యాంగం అధ్యాయం-4లోని ఆర్టికల్ 44 చెబుతోంది. దేశంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేస్తామని బిజెపి 1998,2019 ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును నారాయణ్ లాల్ పంచారియా 2019 నవంబర్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్షాల వ్యతిరేకతతో దానిని విరమించుకున్నారు. కిరోడిలాల్ మీనా ఈ బిల్లును 2020 మార్చిలో మళ్లీ తీసుకొచ్చారు.కానీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టలేదు. దేశంలోని వివిధకుటుంబ చట్టాల్లోని కొన్ని పద్ధతులు మహిళల పట్ల వివక్ష చూపేలా ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని 2018 నాటి లా కమిషన్ చర్చల్లో అభిప్రాయం వ్యక్తమైంది. వివాహం, విడాకులు, దత్తత, వారసత్వానికి సంబంధించిన చట్టాల్లో సమానత్వం కోరుతూ సుప్రీంకోర్టు వద్ద చాలా పిటీషన్లు పెండింగ్‌లోఉన్నాయి. 1985లో షాబానో కేసులో ముస్లిం మహిళల విడాకుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు 'చట్టం ముందు అందరూ సమానమే. యూనిఫామ్ సివిల్ కోడ్ రూపురేఖలను పార్లమెంట్ వివరించాలి' అని పేర్కొంది. 2015లో ఏబీసీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఢిల్లీ కేసులో హిందూ అవివాహిత స్త్రీలు తమ బిడ్డకు 'సహజ సంరక్షకులు' అని, క్రైస్తవ చట్టాల ప్రకారం క్రైస్తవ స్త్రీలు తమ సొంత పిల్లలకు 'సహజ సంరక్షకులుగా' గుర్తించబడ్డారని సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో యూనిఫామ్ సివిల్ కోడ్ అర్థం లేని రాజ్యాంగ నిరీక్షణగా మిగిలిపోయింది' అని సుప్రీంకోర్టు పేర్కొంది. లింగ సమానత్వాన్ని నిర్ధారించడానికి 2020లో హిందూ వారసత్వ చట్టం వచ్చింది. ఇందులో స్త్రీలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు,పూర్వీకుల ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయి. దేశంలో ఏకరీతి కుటుంబ చట్టాలను అమల్లోకి తేవాలని అలహాబాద్ హైకోర్టు 2021లో పార్లమెంట్‌ను కోరింది. దేశ పౌరులకు వేర్వేరు వివాహ చట్టాలు అడ్డంకులు సృష్టించకుండా, మతమార్పిడి, మతాంతర వివాహం ద్వారా చట్టాల నుంచి తప్పించుకోకుండా యూనిఫామ్ సివిల్ కోడ్ ఉండాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఇస్లామిక్ చట్టాలు అనుమతిస్తున్న తక్షణ విడాకులు (తలాక్-ఎ-బైన్), కాంట్రాక్ట్ వివాహం (ముటా), విడాకుల విషయంలో మరో వ్యక్తితో స్వల్పకాలిక వివాహం(నికాహ్ హలాలా) వంటి వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా ముస్లిం మహిళలు ఎన్నో




పిటిషన్లు దాఖలు చేశారు.సిక్కుల వివాహ చట్టాలు1909 ఆనంద్ వివాహ చట్టం కింద కవర్ అయ్యాయి. అయితే విడాకుల కోసం వారికి నిబంధనలు లేకపోవడంతో సిక్కుల విడాకులకు హిందూ వివాహ చట్టాలనే అమలు చేస్తున్నారు. ప్రస్తుతం వివాహానికి సమానంగా కోర్టులు గుర్తిస్తున్న సహజీవనం కేసులు పెరగడంతో చట్ట విరుద్ధమైన పిల్లల వారసత్వ హక్కులను కూడా గుర్తించాలని 2008లో లా కమిషన్ సిఫారసు చేసింది. హిందువుల్లో వారసత్వ చట్టాల సంస్కరణలు చేయాలని సూచించింది. మహిళల స్వీయ ఆర్జిత ఆస్తి సమస్యను కూడా ప్రస్తావించింది. పార్సీలతో సహా వివిధ మతాలమధ్య వారసత్వ చట్టాలను క్రమబద్ధీకరించాలని చెప్పింది. అయితే మార్పుల ప్రతిపాదనలపై అప్పట్లో మత సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో చట్టానికి సవరణలు సాధ్యం కాలేదు.దత్తత చటాలు ఒక్కోమతంలో ఒక్కోలా ఉంటాయి.పార్సీలను తీసుకుంటే... వారు కుమార్తెల దత్తతను గుర్తించరు. దత్తపుత్రుడికి అంత్యక్రియలు చేసే హక్కు మాత్రమే కల్పిస్తారు. జోరాస్ట్రియన్ల పద్ధతి ప్రకారం వారసత్వం,నిర్వహణ ఇతర హక్కులు లేవు. దత్తత చట్టాన్ని మార్చాలన్న ప్రతిపాదనలకు ఆ సంఘం నుంచి వ్యతిరేకత ఎదురైంది. మైనర్ల సంరక్షకుల విషయంలోనూ వివిధ కమ్యూనిటీల్లో తేడాలు ఉన్నాయి. మరణించిన పురుషులు, మరణించిన మహిళల వారసుల మధ్య వివక్షను తొలగించడానికి హిందూ వారసత్వ చట్టాన్ని మార్చాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.మహిళలకు ఆస్తి హక్కు విషయంలో వివిధ మతాల్లోని వివిధ కమ్యూనిటీల్లోనూ భారీ వ్యత్యాసాలను లా కమిషన్ గుర్తించింది. షెడ్యూల్ తెగల సంస్కృతికి పద్ధతులకు ప్రత్యేక రక్షణ కల్పించారు. ఉదాహరణకు మేఘాలయాలోని కొన్ని తెగలు మాతృసామ్యాన్ని అనుసరిస్తారు. అంటే వారు స్త్రీల వంశాన్ని అనుసరిస్తారు. చిన్న కుమార్తె ద్వారా ఆస్తి సంక్రమిస్తుంది. గారో తెగల్లో అల్లుడు తన భార్య తల్లిదండ్రులతో నివసించడానికి ఇల్లరికం వస్తాడు. నాగాల్లోని కొన్ని తెగల్లో మహిళలకు ఆస్తిని వారసత్వంగా పొందే హక్కు లేదు. తెగ బయటి వారిని పెళ్లి చేసుకునేందుకు అనుమతించరు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను రూపొందించేటప్పుడు సాంస్కృతిక పద్ధతుల్లోని ఈ వ్యత్యాసాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. మతంతో సంబంధం లేని పౌరసత్వ చట్టాంగా పేర్కొనే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) స్పందించాలని 2022మార్చిలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. కాగా, గోవా మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయవచ్చునని, గోవా సివిల్ కోడ్‌ను ఇతర రాష్ట్రాలు అనుసరించగల నమూనాగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పేర్కొన్నారు. 1867 లో పోర్చుగల్ పోర్చుగీస్ సివిల్ కోడ్‌ను అమలుల్లోకి తెచ్చింది. 1869లో పోర్చుగల్‌లోని విదేశీ ప్రావిన్సులకు(గోవాతో సహా) విస్తరించింది. సివిల్ అథారిటీ ముందు వివాహాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని చట్టం చెబుతుంది. భార్య సమాన వారసురాలు అని, విడాకుల విషయంలో ఆమె భర్తద్వారా సంక్రమించిన వాటితో సహా సాధారణ ఆస్తులలో సగానికి హక్కు ఉంటుందని పేర్కొంటుంది. గోవాలోని పోర్చుగీసు సివిల్ కోడ్ గోవా,డామన్ అండ్‌డయ్యూ అడ్మినిస్ట్రేషన్ యాక్ట్,1962లోని సెక్షన్ 5(1) ప్రకారం భారతదేశంలో కొనసాగింది. గోవా డిసెంబర్ 19,1961న విముక్తి పొందింది. గోవా,డామన్ అండ్ దయ్యూ లేదా దానిలోని ఏదైనా భాగం సమర్థ శాసనసభ లేదా ఇతర సమర్థ అధికారం ద్వారా సవరించే వరకు లేదా రద్దు చేసే వరకు అక్కడ అమలులో ఉంటుంది.దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూవివాహ, వారసత్వ చట్టాలు,షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. ఉమ్మడి పౌర సంస్కృతి(యుసిసి)లో ఎవరికి వాళ్లగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దీంతో చాలాకాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువులు,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తూ వచ్చారు.ఇప్పుడుమళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరి యా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫాం సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫాం సివిల్ కోడ్ వచ్చేదాకా దేశంలోని లింగ సమానత్వం సాధ్యంకాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌర స్మృతివల్ల కలిగే ప్రయోజనాల్లో ప్రధానంగా కులం,మతం, వర్గం, స్త్రీ, పురుష లింగ భేదాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ సమానహోదా లభిస్తుంది. చట్టప్రకారం ఆడ,మగ ఇద్దరూ సమానమేననే లింగసమానత్వం సాధించొచ్చు. క్రిమినల్,సివిల్ చట్టాలన్నీ అందరికీ సమానమవుతాయి. ప్రస్తుతం ఉన్న పర్సనల్ చట్టాలను సంస్కరించాల్సిన పనిలేదు.బహుభార్యత్వం నేరమవుతుంది. అన్ని మతాల్లో చిన్న కుటుంబం తప్పనిసరి చేసే అవకాశం కలుగుతుంది. దేశసమగ్రతని సాధించేందుకు వీలువుతుంది. జాతీయత పట్ల భ్రమలు తొలగిపోయి భారతీయత భావం పెంపొందుతుంది. ●

**(రచయిత: న్యాయ కళాశాల అధిపతి, ఓయు)**

> మతం మానవుని కోసమే కాని, మానవుడు మతం కోసం కాదు.



అంబేద్కర్

> ప్రతి మతం చెబుతుంది తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

# తిరోగమనంలో భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ!

డా.కోలాహలం రామ్ కిశోర్

బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రభుత్వ పాలసీల రూపకల్పనలోనూ, వాటి నిర్వహణ సామర్థ్యాల్లోనూ అనేక లోపాలు ప్రతి సంవత్సరం ఏదో రూపంలో తలెత్తుతూనే ఉన్నాయి. అయినా కేంద్రప్రభుత్వం ప్రతిసారీ తన నిర్లక్ష్యవైఖరినే ప్రదర్శిస్తుంది. ముఖ్యంగా గత కొద్ది నెలలుగా రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీలో అనుసరిస్తున్న ద్రవ్య విధానం ఆర్థిక వ్యవస్థకు చేటు తెచ్చేలా ఉంది. అనేక వ్యవస్థాపరమైన లోపాలను విచక్షణారహితంగా అమలు చేస్తుంది. ఇదే అభిప్రాయాన్ని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీసభ్యుడు జయంత్ శర్మ తన ఆందోళనను వ్యక్తపరుస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నెల ఆరంభంలో జరిగిన ఎంపిసి సమావేశం మినిట్స్‌లో వడ్డీరేట్ల పెంపుపై సభ్యుల మధ్య విభేదాలు పొడచూపినట్లుగా తెలుస్తుంది. యేడాదికాలంగా జరిగిన పెంపు ప్రక్రియలో 'రేపోరేటు' నాలుగు శాతం నుండి 6.5 శాతానికి చేరింది. ద్రవ్యవిధానం వాస్తవానికి దూరం జరిగిపోతున్నదంటూ జయంత్‌వర్మ తాజా సమావేశంలో విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆర్థిక అభివృద్ధి అంచనాలకంటే తక్కువగా ఉంటుందన్నారు. ఐఐయం అహ్మదాబాద్‌లో ప్రొఫెసర్ అయిన జయంత్ వర్మ కేంద్ర ఎంపిసిలో నియమించిన ముగ్గురు నామినీ సభ్యుల్లో ఒకరు. అలాగే గడిచిన ఈ తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం 15 లక్షల కోట్ల రూపాయలను 'రైట్ అప్' చేసి ఎగవేతదారులకు మేలు చేసింది.అంతేకాక ఉద్దేశపూర్వకంగా రుణాలనూ, వడ్డీలను కూడా ఎగొట్టిన వారికి మళ్లీరుణాలు ఇచ్చేందుకు కూడా రిజర్వు బ్యాంకు సిద్ధపడింది. రాజీ పరిష్కారం పేరిట ఈ ప్రక్రియకు తలుపుల్ని బార్లా తెరిచింది. ఈ అనాలోచిత చర్యపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలో ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడిన వారు ఎంతమంది ఉన్నారు అన్న చర్చ పెద్దఎత్తున జరుగుతోంది. 2022 డిసెంబరు నాటికి దేశ




వ్యాప్తంగా ఉద్దేశపూర్వకంగా ఎగవేతదారుల సంఖ్య 16,044గా ఉన్నట్లు బ్యాంకు నివేదికనుబట్టి తెలుస్తుంది. రూ. 3,46,479 కోట్లరుణాలను ఎగగొట్టినట్లు సమాచారం. 85 శాతం రుణాలను (రూ.2.92 లక్షల కోట్లు) ప్రభుత్వ బ్యాంకుల నుంచి తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ఇంకా ఎగవేతదారుల వివరాలలోకి పోతే ఎస్‌బిఐలో ఎగవేతదారులు 1,881, ఎగవేసిన సొమ్ము (రూ. 79,227 కోట్లు) పీయన్బి2,143 (రూ.38,333కోట్లు) యూనియన్ బ్యాంకు 1,747 (రూ. 35,561 కోట్లు) బ్యాంక్ ఆఫ్ బరోడా 2,203 (రూ.23,879 కోట్లు), ఐడిబిఐ 335 (రూ. 23,601కోట్లు) అలాగే ప్రైవేట్ బ్యాంకులను కూడా పరిశీలిస్తే ఐసిఐసిఐ 59 (రూ.2,136 కోట్లు) యాక్సిస్ బ్యాంకు 607 (రూ.2,005 కోట్లు) హెచ్.డిఎఫ్‌సి 49 (రూ.505 కోట్లు) అలాగే ఆరు ప్రభుత్వరంగ బ్యాంకులకు ఛైర్మన్ల నియామకాల్లో కూడా నిర్లక్ష్యమే. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు చెందిన లక్షల కోట్ల రూపాయల రుణాలను వడ్డీలనూ కూడా రైటాఫ్ చేస్తూ బ్యాంకింగ్ వ్యవస్థను కుప్పకూలిచే దుస్థితికి తీసుకొచ్చిన కేంద్రంలోని ప్రభుత్వం అత్యున్నత పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వరంగ బ్యాంకులను నీరుగార్చేందుకు కుట్రకు ఒడిగట్టింది. దేశంలో మొత్తం 11 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఆరు బ్యాంకులకు, గత కొన్నేళ్లుగా ఛైర్‌పర్సన్లు లేనేలేరు. ఈ జాబితాలో యూకో బ్యాంకు (8 ఏళ్లుగా ఖాళీగా ఉంది) అలాగే బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (7 ఏళ్లు),బ్యాంక్ ఆఫ్ ఇండియా (3ఏళ్లు) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (3ఏళ్లు) ఇండియన్ బ్యాంకు (3ఏళ్లు) అలాగే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (2ఏళ్లు) మొదలైనవి ఉన్నాయి. ఇలా ఇన్నిసంవత్సరాలుగా బ్యాంకులో ఛైర్మన్ల పోస్టులను ఖాళీగా ఉన్నా ప్రభుత్వం నింపడం లేదు. ఇప్పటికే నోట్లరద్దు ప్రక్రియతో మన ఆర్థికవ్యవస్థ సతమతమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన ఆర్థికవ్యవస్థకు గుండెకాయలాంటి బ్యాంకింగ్‌వ్యవస్థ ఇన్ని అంతర్గత వ్యవస్థాపరమైన లోపాలు, నిర్వహణలోపాలు వుంటే దేశ ద్రవ్యవ్యవస్థ భవిష్యత్తులో ఏమికానుందో ఇటీవల విదేశీ బ్యాంకులు వ్యవస్థాపర లోపాలతో దివాలా తీసిన అనుభవాల నుండి కూడా మనం గుణపాఠం నేర్చుకోకుంటే ఎలా?●

# ప్రజావాక్కు



## ప్రజాస్వామ్యం అపహాస్యం!

గుంటూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో వైకాపా నియమించుకున్న కిరాయి బృందం ఐపాక్‌లో పాల్గొనడం దుర్మార్గం. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. అలాగే పలు పురపాలక సంఘాల సర్వసభ్య సమావేశాల్లో సభ్యుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పోలీసుల జులుం ప్రదర్శిస్తున్నారు.నందిగామ పురపాలక సంఘంసమావేశంలో అసలు ఛైర్‌పర్సన్‌కే ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా కమిషనర్ నిరంకుశంగా సమావేశం నిర్వహించిన తీరు అసమంజసం, అభ్యంతరకరం.ఈపోకడలు రాష్ట్రంలోఅరాచకపాలనకు అద్దంపడుతున్నాయి.ప్రతిపక్షాలుఈ తప్పుడువిధానాలపై రాజకీయ న్యాయ పోరాటం చేయాలి.రాష్ట్ర గవర్నర్ తగుచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

## అభివృద్ధి అంటే ధరలు పెంచడమేనా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకు వచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. పాలకులకు ఆర్థికశాస్త్రం తెలియదా! అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు. ప్రజలు పన్నులు కడుతున్నప్పుడు అడిగే హక్కు ఉంటుంది. కావున ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి అని సామాన్య మానవుడు కోరుకుంటున్నాడు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

## పార్టీలు మారే వారిని ప్రోత్సహించవద్దు!

రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి 30స్థానాల్లో గెలిచినా చక్రం తిప్పవచ్చన్న సలహాలు జనసేన అధినేతకు కొంతమంది ఇస్తున్నారు.అయితే ఆ గెలిచిన 30మంది ప్రలోభాలకు లొంగరన్న గ్యారంటీ కూడా లేదు. అలాగే సభలకు వచ్చే వారంతా ఓటు వేయరన్న విషయం జనసేన అధినేత గుర్తించారు. పార్టీ బలోపేతంకావాలన్నా, ప్రజావిశ్వాసం చూరగొనాలన్నా ఫిరాయింపుదారులనుప్రోత్సహించకూడదు.ఇతరపార్టీల్లో అవకాశం లేక అదృష్టాన్ని పరీక్షించుకోవడం వచ్చేవారిని చేరదీస్తే మొదలుకే మోసం వస్తుంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా బలంలేని వాస్తవ పరిస్థితుల్లో సర్దుబాట్లు తప్పనిసరి. దీర్ఘకాల ప్రయోజనాల కోసం ఇప్పుడు త్యాగం చేయక తప్పదు.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

## రైతుకు దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటినుంచి పంట చేతికి వచ్చేవరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంట మీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేసి రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

## కోర్టు ఆదేశాలకు విలువ లేదు!

రాష్ట్ర హైకోర్టు తమ వద్దకు విచారణకు వచ్చిన పిటిషన్‌లపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు రోజూ ఆదేశాలు జారీ చేయడం చూస్తున్నాం. అయితే ఆ ఆదేశాలను అధికారులు అమలు చేయడం లేదు సరికదా. కోర్టులో తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఉదాహరణకు ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు తొలగింపు, అసలు తొలగించకుండా తొలగించినట్లు తప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా ఇప్పటికీ ఆ రంగులు వేసేకార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. అలాగే కోర్టుకు హాజరు కావడంలో కూడామోసపూరితంగా వ్యవహరిస్తున్నారు. విచారణకు రాకుండా ఆరోగ్యం సరిగాలేదని చెప్పి ఇతర కార్యక్రమాలకు హాజరైన వైనం జడ్జిగారే పట్టుకున్న వైనం చూశాం. కోర్టుకు చెవులే కానీ కళ్లు ఉండవన్న నానుడిని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరోసారి తమ చర్యల ద్వారా ధృవపరిచారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్యాకింగ్‌లపై ధరలు సక్రమంగా ముద్రించాలి

నేడు కొందరు ఉత్పత్తిదారులు తమ సరుకును మార్కెట్‌లోకి విడుదల చేసేముందు వాటి ప్యాకింగులపై ధరలు, గడువు తేదీలను సక్రమంగా ముద్రించడంలేదు. ముఖ్యమైన ఈ సమాచారాన్ని కొందరు కావాలనే చీమ తలకాయ అంత సూక్ష్మరూపంలో కళ్లకు కనిపించని విధంగా ముద్రిస్తూ తెలియని విషయాలను మాత్రం తాటికాయ సైజులో ముద్రిస్తారు. దీని వలన ఒక్కోసారి కొనుగోలు దారులు సరిగా చూసుకోకుండా, స్థానిక విక్రేతల నుండి పాత స్టాకును తీసుకోవటమో, వాటికి అధిక ధరలు చెల్లించటమో జరుగుతుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

# అమెరికా నాటోని ప్రోత్సహిస్తుందా?

డాక్టర్ కె. ఆసయ్య,ఐఐఎస్

నేటి అంతర్జాతీయ వ్యవహారాల నియంత్రణ అంతా ఏకైక అగ్రరాజ్యం చుట్టు తిరుగుతున్నాయి. ప్రపంచ వ్యవహారాలను చక్కబెట్టడంలో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైంది. ఎందుకంటే ఏ విషయాన్ని అయినా పరిష్కరించాలంటే భద్రతా మండలి ముందుకు వెళ్లవలసి వస్తుంది. సెక్యూరిటీ కౌన్సెల్‌లక్ష అమెరికాకు వ్యతిరేకంగా చైనా నిలచింది. అంటే సోవియెట్ రష్యా స్థానంలో చైనా వ్యవహరించుతూ అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగానే వెళుతుంది. అందులన అమెరికా సమస్య పరిష్కారమైన బహుళత్వాన్ని అడ్డుగా పెట్టుకొని అమెరికా వ్యవహరిస్తుంది. కొవిడ్-19 చైనా ఆయా దేశాల మీదకు వదలి మానవాళి నష్టానికి, ప్రపంచమే అపడమిక్‌కు దాసోహం అయింది. అయినా అమెరికా ఏకైక అగ్రరాజ్యం అయిన చైనాను శిక్షించలేకపోయింది. కొవిడ్-19 వలన అమెరికాయే ఎక్కువగా నష్టపోయింది. కోట్ల మంది ప్రాణాలు నష్టపోయాయి. తనవద్దనున్న సాంకేతతి పరిజ్ఞానం ప్రాణనష్టాన్ని ఆపలేకపోయింది. అదే సమయంలో ప్రపంచ వ్యవస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా కొవిడ్-19ను అదుపు చేయలేదు. ఆరోగ్య సంస్థకు సరైన నిధులు లేక పూర్తిస్థాయిలో పనిచేయలేకపోయింది. కేవలం డబ్ల్యుహెచ్ఓ ఆయా దేశాలను హెచ్చరికల ద్వారా నష్టాన్ని నియంత్రించగలిగిందేమో.కానీ పూర్తిగా మానవ ప్రాణనష్టాన్ని నివారించలేకపోయింది. చైనా,రష్యాలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి అంగాలు పూర్తిస్థాయిలో పనిచేయలేదు. ఎందుకంటే ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో ప్రతిపాదనలు ఏకగ్రీవంగా తీసుకోవాలి. కానీ ఏకగ్రీవ నిర్ణయాలకు చైనా,రష్యాలు అడ్డుపడుతూ ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా నిస్తేజంగా ఉండాల్సివస్తుంది. దానితో ఐక్యరాజ్యసమితి మూడో ప్రపంచ యుద్ధం రాకుండా 1945 నుండి 2021 వరకు ఆపగలిగింది. ఆయా దేశాలలో ఏర్పడుతున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రపంచ వ్యవస్థ ఐక్యరాజ్యసమితి నిర్వీర్యమైనది. కనుక ఐక్యరాజ్యసమితి స్థానంలో ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (నాటో) విస్తరణకు అమెరికా కృషి చేస్తుంది. అందుకే నాటో దేశాలను బలపరచవలెనని అమెరికా పిలుపునిచ్చింది. రష్యా కూటమి దేశాలకు కూడా నాటో సభ్యత్వాన్ని ఆఫర్ చేసింది. నాటోను ఆసియా దేశాలు కూడా చేరాలని ఇండియాకు ఇతర అరబ్ దేశాలకు బహిరంగ ఆహ్వానాన్ని,



పిలుపును ఇచ్చింది. ఇది గమనించిన కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలైన సిఐఎస్‌ని కూడా అమెరికా లాగేసుకొని రష్యాను తగ్గించాలని గ్రహించి ఎదురుచూస్తుంది. కమ్యూనిస్టు కాన్ఫడరేషన్‌లో 18 దేశాలున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వాన్ని, పెద్దన్న పాత్రను వ్యతిరేకించుతూ ఫిన్‌లాండ్, స్లావోకియా, ఉక్రెయిన్‌లు నాటో సభ్యత్వానికి దరఖాస్తు చేసుకొన్నాయి. దాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ సహించలేక ఉక్రెయిన్‌ను అదుపు చేయాలని కమ్యూనిస్టు కాన్ఫడరేషన్ దేశాలు 18లో స్లావోకియా, క్రిమియాపై యుద్ధం చేసి అదుపు చేసింది రష్యా. అదే రీతిలో ఉక్రెయిన్ కూడా నాటో దేశాల ప్రభావం కిందకుపోతే సిఐఎస్ విచ్ఛిన్నమైనట్లేనని భావించి ఉక్రెయిన్‌ను వారం రోజుల్లో అదుపు చేయవచ్చునని ఫిబ్రవరి 22, 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా ప్రకటించింది. దానితో ఉక్రెయిన్ ఆశ్చర్యపడి రష్యా నుండి ఉక్రెయిన్‌ను రక్షించుకోవలెనని నాటోదేశాల సహాయం ఆర్జించింది. అప్పటికి నాటో దేశాలకు ఉక్రెయిన్ గోధుమలు, గ్యాస్, అణు ఇంధన విద్యుత్‌ను అధికంగా సప్లయిచేస్తూ లాభాలను ఆర్జించుతుంది. తద్వారా రష్యా ఆధిపత్యానికి తలవొగ్గక నాటో దేశాల మిలిటరీ సహాయాన్ని ముఖ్యంగా అమెరికాను ఆయుధాలను సహాయం చేయమని కోరింది. ఇదే తరుణంలో కొవిడ్-19వలన అమెరికా, నాటో దేశాలు బాగా ప్రాణనష్టాన్ని ఎదుర్కొన్నాయి. ఇదే అవకాశంగా తీసుకొని రష్యా అధ్యక్షుడు పుతిన్ నాటో దేశాలను, ఉక్రెయిన్‌ను శిక్షించాలని రష్యా ఐరోపా దేశాలకు, నాటో దేశాలకు చమురు, ఆయిల్, గోధుమలు, అణువిద్యుత్‌ను నిలిపివేసింది. రష్యాను అనుసరిస్తున్న చైనా కూడా ఐరోపా దేశాలకు వ్యాపార సరఫరాను నిలిపివేసింది. చైనా, రష్యా,ఉక్రెయిన్ నుండి నాటో సంపన్న దేశాలుచాలా ఇబ్బందులకు గురయ్యాయి.ఫ్రాన్సు, జర్మనీ, స్పెయిన్, పోలెండ్, టర్కీ తదితర దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా అమెరికా నాటో దేశాలకు సరఫరాను రెండింతలు పెంచింది. దానితో అమెరికా సహాయంతో ఐరోపా దేశాలు సమస్యలను అధిగమించినాయి.అదే సమయంలో అమెరికా ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి నిశ్చయించి విస్తరణను చేపట్టింది. నాటోలో అప్పటికే సంపన్న దేశాలైన 35 దేశాలు 1945 సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ నాటో వ్యవస్థను అమెరికా పూర్తి నియంత్రణలో కొనసాగుతుంది. కనుక నాటోను ఐక్యరాజ్యసమితి 192 దేశాల వ్యవస్థకు ప్రత్యామ్నాయంగాను సమర్థవంతమైన పశ్చిమ దేశాల వ్యవస్థను ఆసియా, ఆఫ్రికా దేశాలకు విస్తరించి, సంఖ్యను పెంచుట ద్వారా ఆధునిక వాణిజ్యం, వ్యాపార, పెట్టుబడులను పెట్టి సమర్థవంతంగా నాటో వ్యవస్థను పనిచేయించుట ద్వారా అమెరికా ఏకైక అగ్రరాజ్య హోదాను కాపాడుకొనవచ్చును. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నెరవేరని మిలియనీర్ కల.. పోటీ పరీక్షలో 27వ సారి ఫెయిల్!

**బీజింగ్, జూన్26:** వ్యాపారవేత్తగా విజయవంతంగా రాణిస్తూ ఓ పరీక్షలో మాత్రం వరుస డింకీలు కొడుతున్నారో మిలియనీర్. చైనాకు చెందిన ఆయన 56 ఏళ్ల వయసులోనూ 27వ సారి పరీక్ష రాశారు. ఈ సారి కూడా ఆయన ఏళ్ల నాటి



కల నెరవేరలేదు. ఇంతకీ విషయం ఏటంటే? చైనా మిలియనీర్ పేరు లియాంగ్ షీ. చైనాలో అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్ష గావోకావోలో ఉత్తీర్ణత సాధించి, ప్రతిష్టాత్మక సిచువాన్ విశ్వవిద్యాయలంలో చేరాలనేదిఆయన కల. కానీ అందుకోసం ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు. మన దగ్గర జెఇఇ మాదిరిగానే ఆ పోటీ పరీక్ష కూడా కఠినతరమైంది. ఇప్పటికీ లియాంగ్ 27 సార్లు దానికి హాజరయ్యారు. కానీ ఈ సారి కూడా ఆయన ప్రయత్నం ఫలించలేదు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత కోసం గత కొంతకాలంగా ఎన్నో త్యాగాలు చేశాను. ఒక సన్యాసిలా జీవిస్తూ నా దృష్టి అంతా పరీక్ష మీదే పెట్టాను అని ఆయన వెల్లడించారు. అయినా అర్హత మార్కులకు 34 పాయింట్లు తగ్గడంతో లియాంగ్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. ఫలితాలకు ముందే తనకు తగిన స్కోర్ రాదని లియాంగ్‌కు అనిపించిందట. తాను అనుకున్న విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు ఎన్నిసార్లైనా ప్రయత్నిస్తానని గట్టిగా చెప్పే ఆయన ఈ సారి మాత్రం నమ్మకం కోల్పోయినట్లు కనిపించారు. మెరుగవుతానని నమ్మకం లేనప్పుడు మళ్లీ మళ్లీ ప్రయత్నించడంలో అర్థం లేదు. వచ్చే ఏడాది ఈ పరీక్ష రాస్తానో లేదో చెప్పడం కష్టం. అయితే గావోకావోకు సిద్ధం కాకుండా ఉండే పరిస్థితిని నేను ఊహించలేదు. అది నాకెంతో బాధకలిగించే విషయం అని లియాంగ్ వెల్లడించారు. అయితే ఆయన ప్రయత్నాలను కొందరు పబ్లిక్ స్టంట్ అని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నించిన ఆయన ప్రస్తుతం కాస్త నిరాశలోకి వెళ్లిపోయారు.

# ఆలయాల్లో భక్తులకు డ్రెస్‌కోడ్ ఇప్పటికే 130 చోట్ల అమల్లోకి



**ముంబయి, జూన్26:** మహారాష్ట్రలో పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లేవారికి సూచన! ఇక నుంచి వస్త్రధారణపై దృష్టి సారించుకోవాల్సి ంది. ఎందుకంటే దైవదర్శన సందర్భంగా భక్తులకు సరైన వస్త్రధారణ నిబంధనలు అమలు చేసే దిశగా ఆలయాలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రార్థనా స్థలాల పవిత్రతను కాపాడుకునేందుకు మహారాష్ట్ర మందిర్ మహాసంఘ్ ఈ మేరకు విస్తృత ప్రచారం చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 130కి పైగా ఆలయాలు ఈ డ్రెస్‌కోడ్‌ను అమలు చేస్తున్నాయి. దీంతోపాటు పుణ్యక్షేత్రాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల విక్రయాలపై నిషేధం విధించాలని మహాసంఘ్ కోరుతోంది. ఈ సంఘంలో ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు, పూజారులు, న్యాయవాదులు, కార్యకర్తలు ఉన్నారు. ప్రజలకు దేవుళ్లను దూరం చేయడం మా ఉద్దేశం కాదు. అయితే కొంతమంది సోషల్‌మీడియా పాపులారిటీకోసం సరైన వస్త్రధారణ లేకుండా ఆలయాలకు వచ్చి వీడియోలు చేస్తున్నారు. ఏ ప్రార్థనా స్థలం అయినా పవిత్రతను కాపాడుకోవాలి. ఈ నేపథ్యంలో ఆలయాల సందర్శన సమయంలో ఎటువంటి వస్త్రాలు ధరించకూడదనే దానిపై దృష్టి సారిస్తున్నాం. రివీలింగ్, షార్ట్ ఫిట్టింగ్ లేదా బిగుతుగా ఉండే వస్త్రాలు, చిరిగిపోయిన దుస్తులు వంటివి ఇందులో వస్తాయి. ప్యాంటు, చొక్కాల వంటివాటిపై ఎలాంటి అభ్యంతరాలు లేదు అని మహాసంఘ్ సమన్వయకర్త సునీల్ తెలిపారు. ఏడాది చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఆలయాలు దీన్ని అమలు చేస్తాయని చెప్పారు. ఆచార, సంప్రదాయాల ప్రకారం జంతుబలులు మినహాయించి, దేవాలయాలకు 500 మీటర్ల పరిధిలో మద్యమాంసాల వాణిజ్య అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

## బిజెపి సీనియర్ నేత దూబే కన్నుమూత

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశ రాజకీయాల్లో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు హారిద్వార్ దూబే( 73) తుది శ్వాస విడిచారు. అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ ఢిల్లీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో సోమ వారం తెల్ల వారు జామున కన్ను మూశారు. వివ రాల్లోకి వెళితే దూబే ఆరోగ్యం క్షీణించ డంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించారు. అయితే దూబే క్షేమంగా ఉన్నారని ఆయన కుమారుడు ప్రన్సు దూబే తెలిపారు. కాగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో కొంతసేపటికి శ్వాస ఆగిపోయిందని తెలిపారు. ఆయన మృతికి బిజెపి నేతలు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఇక హారద్వారా దూబే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. దూబే 2020లో రాజ్యసభ సభ్యుడు అయ్యారు. కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. హార్ద్వార్ దూబేకి కుమారుడు ప్రన్సు దూబే, కోడలు ఊర్వశి, కుమార్తె డాక్టర్ కృత్యా దూబే ఉన్నారు. ఆయన సోదరుడు గామా దూమే కూడా బిజెపి సీనియర్ నేత కావడం విశేషం.



# హిమాచల్‌లో చిక్కుకుపోయిన పర్యాటకులు!

**సిమ్లా, జూన్ 26:** నైరుతి రుతుపవనాల విస్తరణతో ఆయా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్ మండీ జిల్లాలోని బాగిపుల్ ప్రాంతంలో ఆకస్మిక వరదల్లో దాదాపు 200 మందికిపైగా పర్యాటకులు, స్థానికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు కుల్లు-మండీ జాతీయ రహదారిపై అనేక చోట్ల కొండచరియలు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామాండ్ ప్రాంతంలో 25-30 వాహనాలు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. మరో 5 రోజుల పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అస్సోంలో ఇప్పటికే 15 జిల్లాల్లో 2.72 లక్షల మంది వరదల్లోనే ఉన్నారు. ముంబై సహా మహారాష్ట్ర తీర ప్రాంతంలో రాగల 48 గంటల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఒడిశా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హరియాణా, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వర్షాల సంబంధిత ఘటనల్లో నలుగురు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో శిథిలాల కింద చిక్కుకుని ఒకరు మృతి చెందారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్' జారీ అయింది. వాతావరణ సమాచారం తెలుసుకున్నాకే ముందుకెళ్లాలని చార్‌ధామ్) యాత్రికులకు సిఎం పుష్కర్‌సింగ్ ధామీ సూచనలు చేశారు.



# భర్త ఆస్తిలో భార్యకూ సమాన వాక్కు మద్రాస్ హైకోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** కుటుం బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే ఒత్తిడిలేకుండా భర్త బయటకు వెళ్లి పనిచేయగలడని, అంటే భర్త సంపాదనకు పరోక్షంగా భార్య సహకరిస్తుందని మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. అందువల్ల భర్త సంపాదించిన ప్రతీ ఆస్తిలోనూ భార్యకు సమాన వాటా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు భర్త పేరుమీద ఉన్న ఆస్తుల్లో సమాన వాటా కోరుతూ కోర్టును ఆశ్రయించిన ఓ మహిళకు అనుకూలంగా జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. తీర్పులో భాగంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో కుటుంబవ్యవస్థలో భార్యల భాగస్వామ్యాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గుర్తించే చట్టం లేదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ ఆస్తులు సంపాదించడానికి భర్త పడే కష్టంలో భార్య పరోక్షంగా సహారిస్తుందని చెప్పారు. ఇంటి పనులు, ఇంట్లో వాళ్ల బాధ్యతలను భార్య చక్కబెట్టడం వల్లే భర్త ఒత్తిడి లేకుండా పనిచేయగలడని అన్నారు. ఇంటి బాధ్యతల ఒత్తిడిలేకుండా చేస్తూ భర్త సంపాదనలో పరోక్షంగా భార్య కూడా భాగస్వామ్యం అవుతోందని వివరించారు. ఈ విషయంలో చట్టాలు లేకున్నా భార్య కష్టాన్ని ఈ కోర్టు గుర్తిస్తోందని జస్టిస్ కృష్ణన్ రామసామి చెప్పారు. దశాబ్దాల పాటు కుటుంబాన్ని, పిలలను జాగ్రత్తగా చూసుకుంటూ గడిపినా తన సొంతమంటూ చెప్పుకోవడానికి భార్యకు ఏమీ మిగలదని జస్టిస్ కృష్ణన్ రామసామి పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమం కోసం భార్యాభర్తలు ఇద్దరూ సమానంగా కష్టపడతారని, ఆస్తుల సంపాదనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇద్దరి శ్రమా ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో మరణించిన భర్త పేరుతో ఉన్న ఆస్తుల్లో భార్యకూ సమాన వాటా ఇవ్వాలని జస్టిస్ కృష్ణన్ రామసామి తీర్పు వెలువరించారు. అమ్మాళ్ అనే గృహిణి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలువరించారు.

# రెండు విమానాల్లో చైనాకు న్యూజిలాండ్ ప్రధాని రిపేర్ల సమస్యరాకుండా స్టాండ్‌బై సిద్ధం



**వెల్లింగ్టన్,జూన్ 26:** న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి తన చైనా పర్యటనకోసం రెండు బోయింగ్ విమానాలు వెంట తీసుకెళ్లాడు. మొదటి విమానంలో తాను తన ప్రతినిధి బృందంతోపాటు ప్రయాణిస్తుంటే రెండోది ప్రమాదవశాత్తూ తన విమానానికి రిపేర్లువస్తే రెండో విమానంలో వెళ్లేం దుకని ముందుజాగ్రత్తగా తీసుకెళ్లాడు. న్యూజిలాండ్‌ప్రధాన మంత్రి క్రిస్ హిప్కిన్స్ రాయల్‌న్యూజిలాండ్ ఎయిర్ ఫోర్స్ బోయింగ్ 757లో ఒక ప్రతినిధి బృందంతో చైనాకు బయలుదేరి వెళ్లాడు. చైనాతో తన వాణిజ్యమార్కెట్‌ను పటిష్టం చేసుకునేదిశగా ఒప్పందాలకోసం వెళ్లినట్లు తేలింది. అయితే వెళుతూ తనతోపాటు మరో 757 బోయింగ్‌ను కూడా తీసు కెళ్లారు. మరమ్మతుల పాలయితే ఎలాంటి బ్రేక్‌డౌన్ లేకుండా సాఫీగాసాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లింగ్టన్ లోని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. వాస్తవానికి న్యూజిలాండ్‌లోని బోయింగ్ విమానాలు 30 ఏళ్లనాటివి. వీటిని 2028 లోకానీ లేదా 2030లోకానీ రీప్లేస్‌చేయాల్సి ఉంది. గతంలో కూడా ఇలాగే ప్రధానమంత్రుల విదేశీ పర్యటనల్లో బ్రేక్‌డౌన్ వస్తే వారు కమర్షియల్ విమానాల్లో గమ్యస్థానాలకు వెళ్లాల్సి వచ్చింది. గత ఏడాది అప్పటి ప్రధానమంత్రి జెసిండా ఆర్డర్న్ కూడా ఇదే సమస్యను ఎదుర్కొన్నారు. అంటార్కిటికాలో ఆమెప్రయాణిస్తున్న ఎయిర్ ఫోర్స్ సి130 రవాణా విమానం బ్రేక్‌డౌన్ కావడంతో ఇటలీ విమానంలో స్వదేశానికి వెళ్లారు. అంతకుముందు 2022లో ఆర్డర్న్ అమెరికా పర్యటనలో కూడా ఇదే జరిగింది. వాషింగ్టన్‌లో ఆమెప్రయాణిస్తున్న విమానం బ్రేక్‌డౌన్ కావడంతో వాణిజ్యవిమానంలో ఆమె వెళ్లాలిస వచ్చింది. గత ఏడాది రక్షణ మంత్రి పీనీ హెనారేకు సైతం ఇదే సమస్య వచ్చింది. సోలోమన్ దీవుల్లో బ్రేక్‌డౌన్‌రావడంతో 30 మంది ప్రతినిధిబృందంతోపాటు ఆయన వాణిజ్యవిమానసర్వీసుల్లోనే వెళ్లాల్సి వచ్చింది. 2016లో అప్పటి ప్రధాని జాన్‌కీ కూడా ఆస్ట్రేలియాలోని టౌన్స్‌విల్లేలో చిక్కుకుపోయారు. భారత్‌కు వస్తున్న ఆయనతో ప్రతినిధిబృందం ఉన్న విమానం మరమ్మతుల పాలయింది. దీనితో న్యూజిలాండ్ ఎయిర్‌ఫోర్స్ మరో విమానాన్ని పంపించింది. జాన్‌కీబృందం తమ పర్యటనను ఒక్కరోజుకే కుదించుకోవాల్సి వచ్చింది.

ప్రస్తుత ప్రధాని హిప్కిన్స్ ప్రతినిది మాట్లాడుతూ రెండో విమానం ఇపుడు ఆస్ట్రేలియాలోని డార్విన్‌కువెళుతుందని, తిరుగు ప్రయా ణంలో సమస్యలు రాకుండా ఉండేందుకు స్టాండ్‌బైగా పనిచేస్తుందని స్పష్టంచేసారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 47

**హైదరాబాద్,జూన్26:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన బాధితుల సంఖ్య 4,49,93,999కు చేరిం దని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 60,441 మంది కోలుకోగా 1655 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్రం ప్రకటించింది.

# డెలివరీ ఏజెంట్ నుంచి రెండు లక్షల సొమ్ము చోరీ టన్నెల్ టర్నింగ్‌పాయింట్‌లో కారు అడ్డగించి తస్కరించిన దొంగలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పాయింట్‌బ్లాంక్‌లో గన్‌పెట్టి కారులో వెళుతున్న ఒక డెలివరీ ఏజెంట్ ఆతడి సహాయకుడినుంచి దుండగులు రెండులక్షలు దోచుకునిపోయాయరు. ప్రగతిమైదాన్ టన్నెల్‌లో జరిగిన ఈసంఘటన సిసిటివి కెమేరాల్లో రికార్డయింది. ఒక బ్యాగ్‌నిండా నగదుతో ఇద్దరు వ్యక్తులు గురుగ్రామ్‌కు కారులో వెళుతున్నారని, ఇద్దరు వ్యక్తులు వీరిని గుర్తించి హెల్మెట్లు ధరించి కారును టన్నెల్‌మార్గంలోనే అడ్డగించి కారులో ఉంచిన సొమ్ములతో ఉన్న బ్యాక్‌పాక్‌ను తస్కరించుకునిపోయారు. ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని, సిసికెమేరాలు పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు దండగులు రెండు మోటారుబైక్‌లపై వచ్చారు. ఓలాక్యాబ్‌బుక్‌చేసుకున్న డెలివరీ ఏజెంట్ ఈ కారును రెండ్‌ఫోర్ట్ ప్రాంతంలో బుక్‌చేసుకుని టన్నెల్లోనుంచి రింగ్‌రోడ్డువైపునకు వచ్చింది. ఇద్దరు సాయుధ దొంగలు వెనుకభాగంనుంచి వెంటనే దిగి కారులో ఉన్న ఇద్దరివైపు పిస్టల్‌చూపించాడు. మరో వ్యక్తి వెనుకసీటులో ఉన్న క్యాష్‌బ్యాగ్‌ను తీసుకునిపోయాడు. చోరీ కేసుకింద నమోదుచేసామని, దాడికిపాల్పడినట్లు కూడా మరో అభియోగం నమోదుచేసారు. నగరం నడిబొడ్డున ఈ చోరీ జరగడంపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశరాజధానిలో శాంతిభద్రతలపరిస్థితిపై లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాను ఆయన ధనుమాడారు. ఎల్జీ వెంటనే దిగిపోవాలని, ఢిల్లీలో శాంతిభద్రతలు మెరుగుపరిచే మరొకరికి స్థానం కల్పించాలని, ఢిల్లీప్రజలను రక్షించగలిగే లెఫ్టినెంట్



గవర్నర్ కావాలని ఆయన సూచించారు. కేంద్రానికి చేతకాకపోతే తమకు అప్పగించాలని, శాంతిభద్రతలు మేంచూసుకుంటామని కేజ్రీవాల్ ఎద్దేవాచేసారు. పోలీసుల వివరాలప్రకారం 1.5 కిలోమీటర్ల పొడవున్న ఈ టన్నెల్‌లో 16 మంది సెక్యూరిటీ సిబ్బందిపనిచేస్తున్నారని, సారాయికాలే ఖాన్‌నుంచి నోయిడాను ఈ టన్నెల్ కలుపుతుందని, ప్రవేశద్వారం, బయటకువెళ్లే మార్గాల్లో సెక్యూరిటీ గార్డులు ఉంటారన్నారు.

# హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు.. వ్యక్తి మృతి

**లండన్, జూన్ 26:** హాట్ ఎయిర్ బెలూన్‌లో మంటలు చెలరేగి అమాంతం కిందపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. బ్రిటన్‌లోని వోర్సెస్టర్‌షైర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, అధికారులు తెలిపిన ప్రకారం, ఆదివారం ఉదయం 6.20 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా ఆకాశంలో ఒక భారీ హాట్‌ఎయిర్ బెలూన్ మండుతూ వేగంగా కిందకి పడి పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. అయితే అప్పటికే బెలూన్‌లో ఉన్న పైలట్‌కి తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై దర్యాప్తు చేపడుతామని అధికారులు తెలిపారు. ఆదివారం ఆకాశంలో చాలా బెలూన్లు కనిపించాయని అందులో ఒకటి మంటలతో కింద పడిందని అక్కడి స్థానికులు తెలిపారు. అయితే ఈ ప్రమా దం జరిగిన ఏడు మైళ్ల దూరంలో శుక్రవారం, శనివారాల్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ జరిగింది. ప్రమాదానికి గురైన బెలూన్‌కి, పండగకి సంబంధం లేదని ఈవెంట్ ప్రతినిధి తెలిపారు. యుకే సివిల్ ఏవియేషన్ అథారిటీ ప్రకారం, 2014-2018 మధ్య 10 హాట్ ఎయిర్ బెలూన్ ప్రమాదాలు జరిగాయి.




# మహిళా డ్రైవర్‌కు నటుడు కమల్‌హాసన్ కారు గిఫ్ట్

**చెన్నై, జూన్26:** డిఎంకె ఎంపి కనిమొళి ఇటీవల కోవైలో పర్యటించిన సందర్భంగా ఓ మహిళా డ్రైవర్ బస్‌లో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో బస్సు కండక్టర్ ఎంపికి టికెట్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఆ మహిళా డ్రైవర్‌ను సదరు ట్రావెల్స్ యాజమాన్యం విధుల నుంచి తొలగించింది. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, ఎంఎన్ఎం పార్టీ అధినేత కమలహాసన్ స్పందించారు. ఉద్యోగం కోల్పోయిన ఆ మహిళా డ్రైవర్‌కు ఓ కారును బహుమానంగా అందచేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకుఉద్యోగిగా ఉన్న ఆమె ఇక నుంచి ఎంతో మందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కోయంబత్తూర్ తొలి మహిళా బస్‌డ్రైవర్ షర్మిళ అంశం చర్చనీయాంశం కావడం నన్నెంతో బాధించింది. యువతకు ఆమె ఎంతో స్ఫూర్తిగా నిలిచారు. షర్మిల కేవలం డ్రైవర్‌గానే మిలిగిపోకూడదు. ఎంతో మంది షర్మిళలను సృష్టించాలనేది నా విశ్వాసం. కమల్ కల్చరల్ సెంటర్ తరఫున షర్మిలకు కారును అందచేస్తున్నాం. కేవలం క్యాబ్ సర్వీసులకే కాకుండా మరెంతో మందికి ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు ఈ కారును వినియోగించుకోవచ్చు అని కమల్‌హాసన్ పేర్కొన్నారు. డిఎంకె నేత ఎంపి కనిమొళి ఇటీవల కొయంబత్తూర్‌లోని గాంధీపురం నుంచి పీలమేడు వరకు ప్రైవేట్ సంస్థకు చెందిన బస్సులో ప్రయాణించారు. ఈ బస్సును నడుపుతోన్న షర్మిల అనే మహిళా డ్రైవర్ ప్రతిభను మెచ్చుకుంటూ కనిమొళి ఆమెకు చేతి గడియారాన్ని బహూకరించారు. అనంతరం తాను నడిపిన బస్సులో శిక్షణలో ఉన్న మహిళా కండక్టర్ ఎంపి కనిమొళితో అనుచితంగా ప్రవర్తించిందంటూ షర్మిల తన యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అదే సమయంలో తన పాపులారిటీ కోసం బస్సులు ప్రయాణించేందుకు తరచుగా సెలబ్రిటీలను ఆహ్వానిస్తూ, ప్రయాణికులకు అసౌక్యానికి గురిచేస్తున్నట్లు ఆ కండకర్ కూడా షర్మిలపై ఫిర్యాదు చేశారట. ఇలా ఇరువురి వాదనల నేపథ్యంలో షర్మిలను ఉద్యోగం నుంచి తొలగించినట్లు యాజమాన్యం వెల్లడించటంతో ఈ విషయం చర్చనీయాంశమయింది.




# పుతిన్‌తో జాగ్రత్త - తెరిచిన కిటికీల వద్ద ఉండొద్దు



## ప్రిగోజిన్‌కు సిఐఎ హెచ్చరిక

**మాస్కో,జూన్26:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు ప్రకటించిన వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌కు ముప్పు పొంచి ఉందని అమెరికా నిఘా సంస్థ సిఐఎ చీఫ్ డేవిడ్ పేట్రాయస్ హెచ్చరించారు. ముఖ్యంగా తెరిచిన కిటీకిల వద్ద ప్రిగోజిన్ చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. గతంలో పుతిన్ విరోధులు చాలా మంది ఇలా తెరిచిన కిటికీల్లో నుంచి కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాలో పరిణామాలపై డేవిడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రిగోజిన్ ఆవేశంలో రష్యా సైన్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆ తర్వాత వెనక్కి తగ్గాడు. అతడి ప్రాణాలను కాపాడుకొన్నాడు. కానీ, వాగ్నర్ గ్రూప్‌ను పోగొట్టుకొన్నాడు. అతడు ఇప్పుడు వెళుతున్న బెలారస్‌లో కొత్త పరిసరాల్లో తెరుచుకుని ఉన్న కిటికీల వద్ద అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. గతేడాది ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 24 నాటి నుంచి డిసెంబర్ వరకు రష్యాకు చెందని 19 మంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక వీరి మృతికి కారణాలు తెలియరాలేదు. కొందరు కుటుంబసభ్యులతో సహా మరణించారు. రష్యా అధికారులు వీటిని ఆత్మహత్యలు, ప్రమాదాలుగా చెబుతున్నారు. క్రెమ్లిన్‌కు ఎదురు నిలిచిన వారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సోవియట్, రష్యా చరిత్రలో చాలా చోటు చేసుకున్నాయి. చాలా సందర్భాల్లో కిటికీల్లోంచి దూకి చనిపోయిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని ఉద్దేశించే సిఐఎ చీఫ్ డేవిడ్ వాగ్నర్ అధిపతి ప్రిగోజిన్‌ను హెచ్చరించారు. తిరుగుబాటు చేసిన నేతను పుతిన్ అంత సులభంగా వదలరని, బెలారస్‌లోనే మట్టుబెట్టినా ఆశ్చర్యపోవాల్సి న అవసరం లేదని రష్యా పరిణామాలను గమనిస్తున్న సీనియర్ పాత్రికేయులు అభిప్రాయపడ్డారు.

# మదురై ఆలయ ఉత్సవంలో ఘర్షణలు



## ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యేతోపాటు మరో ఐదుగురు అరెస్టు

**మదురై, జూన్ 26:** తమిళనాడులోని కరువానూర్ లో మదురై ఆలయం ఉత్సవం సందర్భంగా ఓ గ్రూప్ ఘర్షణకు సంబంధించి ఎఐఎడిఎంకె మాజీ ఎమ్మెల్యే పి.పొన్నంబాలం, మరో ఐదుగురిని మదురై జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలంతోపాటు ఆయన ఇద్దరు కుమారులు తిరుచిత్రంబాలం, తిల్లయింబాలంపై దుర్భాష లాడడం, బెదరింపులకు పాల్పడడమే కాకుండా దాడి చేసారన్న అభియోగంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పొన్నంబాలం 2001లో సమయనల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన సంగతి విదితమే. పరయ్ కరుప్పు అయన్నార్ ఆలయ ఉత్సవంలో పొన్నంబాలం అల్లుడు పళనికుమార్‌కు ఆలయ మర్యాదలు జరగలేదు అదే సమయంలో తిరుపతి అనే వ్యక్తితోపాటు డిఎంకె కార్యకర్త మద్దతుదారుడైన వేల్‌మురుగన్‌కు సన్మానం జరిగిన విషయంలో జరిగిన ఘర్షణ విషయమై ఈ నెల 22న విడివిడిగా కేసులు నమోదయ్యాయి. ఈ ఘర్షణల పర్యవసానంగా రెండు రోజుల తర్వాత అంటే ఈ నెల 24వ తేదీ రాత్రి సాయుధ ముష్కరులు పొన ్నంబాలం వాహనాన్ని తగలబెట్టడమే కాకుండా ఆయన నివాసలంలోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే పొన్నంబాలం కోడలు వసంత కోకిల ఫిర్యాదు మేరకు ఎం.చత్రపట్టి పోలీసులు.. వేల్‌మురుగన్ సహా 15 మందిపై విధ్వంసం, వాహనాన్ని తగలబెట్టడం, దుర్భాష లాడుతూ బెదిరించినందుకు కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా, వేల్‌మురుగన్‌తోపాటు ఆయన ఇద్దరు బంధువులు సెంథామిలన్, రాజమోషన్‌లను కూడ పోలీసులు అరెస్టు చేశారు.

# డబ్బుల్లేవని రూ.100నోటు ఇచ్చివెళ్లిన దొంగలు సిసికెమెరాల సాయంతో పట్టుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, జూన్ 26:** రోడ్డుపై నడిచివెళుతున్న ఓజంటను బెదిరించి దొంగతనంచేయబోయిన దుండగులకు వారివద్ద కేవలం 20 రూపాయలు మాత్రమే ఉందని తెలుసుకుని అసహనం ప్రదర్శించారు. అయితే వారిలో మానవత్వం వెల్లివిరిసి ఇద్దరిలో ఒకరు వారికి వందరూపాయల నోటు ఇచ్చి మరీ ఉడాయించారు. ఢిల్లీలోని షాద్రా ప్రాంతంలో ఇద్దరు దుండగులు హెల్మెట్లు ధరించి అటుగావెళుతున్న ఒక జంటను నిలిపి సొమ్ములు గుంజాలని బెదిరించారు. అయితే వారివద్ద ఏమీ లేదని తెలుసుకుని వారిలో ఒకడు ఆయువకుడికి వందరూపాయలు ఇచ్చాడు. ఈ జంట తర్వాత పోలీసులకు ఆ 100 రూపాయలనోటును ఇచ్చేసింది. అయితేపోలీసులు మాత్రం ఈ టూవీలర్‌పై వచ్చిన ఇద్దరినీ సిసికెమేరాలసాయంతో పట్టుకున్నారు. 200కుపైగా సిసికెమేరాలను పరిశీలించారు. మొత్తం 30 సెల్‌ఫోన్లు వారినుంచి స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిలో ఒరు జిఎస్‌టి సంస్థలో పనిచేస్తున్న దేవ్ వర్మగాను, ప్రైవేటు కంపెనీలోపనిచేస్తున్న హార్ష్‌రాజ్‌పుత్‌గా గుర్తించారు. యూట్యూబ్ విడియోలను చూసి ప్రభావితులై తాము కూడా గ్యాంగ్‌స్టర్ నీరజ్ బావానా గ్యాంగ్‌లో చేరాలని ఈపనులకు పాల్పడుతున్నట్లు తెలిపారు.



# 74 మిలియన్ డాలర్ల సాయం.. ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా కొత్త ప్యాకేజీ

**సిడ్నీ, జూన్ 26:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోని అల్బనీస్ కీలక ప్రకటన చేశారు. 74 మిలియన్ డాలర్ల సహాయాన్ని ఉక్రెయిన్‌కు అందిస్తామని సోమవారం వెల్లడించింది. ఈ కొత్త ప్యాకేజీ ద్వారా 70 సైనిక వాహనాలను ఆస్ట్రేలియా ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా రష్యాకు వ్యతిరేకంగా పోరాడేందుకు 28 ఎం113 సాయుధ వాహనాలు, 14 ప్రత్యేక ఆపరేషన్ వాహనాలు, 28 మీడియ ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలను అందించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ‘రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్రెయిన్ విజయం సాధించాలని ఆస్ట్రేలియా కోరుకుంటోంది. రష్యా చర్యలను ఖండించడానికి ఉక్రెయిన్‌కు సహాయం చేయాలనే మా సంకల్పం స్థిరంగా ఉంటుంది’ అని ప్రధాన అల్బనీస్ వివరించారు.

అదేవిధంగా ఆస్ట్రేలియా ఉక్రెయిన్ నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులకు డ్యూటీ ఫ్రీ యాక్సెస్‌ను మరో 12 నెలలు పొడిగించనున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.



# 69 కోట్లు దాటిన ప్రపంచ కరోనా బాధితులు

## 69.94 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా,జూన్ 26: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 69.08 కోట్లకుపైగా బాధితులున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. అంతేకాకుండా చికిత్స పొందుతూ మొత్తం 68.94 లక్షలమందిచనిపోయారు. అంటే సుమారుగా 69 లక్షలమందివరకూ చనిపోయినట్లు అంచనా. మరో 37,369 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలపరంగా చూస్తే 66.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.యూరోప్ దేశాల్లో మొత్తం 24.96 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.65 లక్షలమందిచనిపోయారు. మరో 5547 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 18.56 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. అమెరికాల్లో 12.69 కోట్లకుపైగా బాధితులు వారిలో 16.36 లక్షల మంది చనిపోయారు.

# రైల్వే జిఎం దృష్టికి ప్రజల సమస్యలు

## - పరిష్కరించేందుకు సానుకూలం



ప్రజా సమస్యలపై రైల్వే జిఎం జైన్‌తో చర్చిస్తున్న మంత్రి బుగ్గన

**గుంతకల్లు రైల్వే, జూన్ 26 ప్రభాతవార్త** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా, రైల్వే వినియోగదారుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికోరారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని డోన్ (ద్రోణాచలం) పట్టణం యార్డులో ప్రస్తుతం ఉన్న కర్నూలు, నంద్యాల గేట్ల స్థానంతోపాటు, రాములవారి దేవాలయం వద్ద మరో అండర్ పాస్ వే (ఆర్‌యుబి)లను నిర్మించాలని, అలాగే బేతంచెర్ల రోడ్డు, కొండపేట, శేగు టాకీను, గుత్తి రోడ్, కంభం స్ట్రీట్, చిగురుమానుపేట ఈ ప్రాంత ప్రయాణికులు/ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తంనిత్యం జిల్లా కేంద్రమైన నంద్యాల, కర్నూలు, గుంతకల్లులకు వెళ్లేందుకు ప్రస్తుం ఉన్న బుకింగ్, రిజర్వేషన్ కార్యాలయాల దావ్రా టికెట్లు తీసుకుని వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని వివరించారు.

వీటిని దృష్టిలో ఉంచుకుని గుత్తి రోడ్ వైపు కూడా అదనంగా మరో బుకింగ్, రిజర్వేషన్ కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని, రైల్వే వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం మరికొన్ని ప్రజా సమస్యలను సైతం పరిష్కరించి ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని జిఎం జైన్‌కు మంత్రి బుగ్గన వినతిపత్రం సమర్పించారు.

# డబుల్ కాదు.. నాలుగు ఇంజిన్ల సర్కార్‌తోనే అభివృద్ధి

## - కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా చౌహాన్

**కోట, జూన్ 26 ప్రభాతవార్త** దేశంలో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. నాలుగు ఇంజన్ల సర్కార్ రావాలి, కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటు కావాలని కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా



మాట్లాడుతున్న కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి దేవసిన్హా చౌహాన్

చౌహాన్ అన్నారు. సోమవారం కోట మండలం సిద్ధవరం గ్రామంలో బిజెపి నాయకులు దువ్వూరు గిరిధర్‌రెడ్డి నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రధానిగా నరేంద్రమోడీ తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో 2014కు ముందు దేశంలో కుంభకోణాలు ఎక్కువగా ఉంటే ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంక్షేమ పథకాలు పెరిగాయని చెప్పారు. సేవ సుపరిపాలన సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన సాగుతోందన్నారు. 1980లో రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం ఇప్పుడు 303 సీట్లకు చేరిందన్నారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్లమెంటుకు ప్రణమిల్లి దేవ సేవకునిగా పనిచేస్తానని మోడీ చెప్పడాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మోడీకి దన్నుగా నిలవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు తమ పథకాలుగా చెప్పున్నవన్నీ కేంద్రప్రభుత్వ నిధులతోనే అమలు చేస్తున్నవని చెప్పారు. కేంద్రం ఇస్తున్న పథకాలతో ప్రతి ఇంటికి రూ.2.5 లక్షలు ఏడాదికి లబ్ధి చేకూరుతున్నట్లు చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకానికి కేంద్రం నిధులిస్తుంటే దానికి జగనన్న గోరుముద్ద అని పేరు పెట్టారని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తే వాటిని జగన్ జన్మదినం సందర్భంగా పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. చివరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు,

గర్భిణులకు ఇచ్చే పౌష్టికాహారంపై కూడా రాష్ట్రప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నదన్నారు. కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాల ముందు జగన్ నవరత్నాలు బలాదూర్ అన్నారు. ఇప్పుడు జనానికి కావలసింది నినాదాలు కాదని, అవసరమైన నిజాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వూరు గిరిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనబాక కోటేశ్వరరావు, విశ్వనాథ్, పురుషోత్తంరెడ్డి, గూడూరు అసెంబ్లీ కన్వీనర్ కోటారెడ్డి, పామంజి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా, ఉజ్వల భవితకు దగ్గరగా ఉండాలి

## -మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో సిఐ జానకీరామ్

**జగ్గయ్యపేట, జూన్ 26, ప్రభాతవార్త :** మంచి భవిష్యత్తును నిర్మించుకునేందుకు యువత దృష్టి సారించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన ఉజ్వల భవితకు దగ్గరవుతారని జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జానకీరామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రధాన వీధుల్లో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ జనాకీరామ్ యువతకు మాదక ద్రవ్యాల కారణంగా జీవితాలు, కుటుంబాలు ఏవిధంగా కుప్పకూలిపోతాయో వివరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, జెఆర్‌సి విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక సేవికులు పాల్గొన్నారు.




మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని విద్యార్థులతో కలిసి నిర్వహిస్తున్న సర్కిల్ పోలీసులు

# రూ.12 వేల కోట్ల సేకరణలో ఎన్టీపిసి

## బోర్డు డైరెక్టర్ల సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల రూపాయలను సేకరించాలని నేషల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) కీలక నిర్ణయించింది. నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ (ఎన్‌సీడీలు) విడుదల చేయడం ద్వారా ఈ నిధులను సేకరించనుంది. ఈ మేరకు కార్పొరేషన్ బోర్డు సమావేశం తీర్మానం చేసింది.

ప్రైవేటు ప్లేస్‌మెంట్ ద్వారా రానున్న 12 నెలల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో ఈ నిధులను సేకరించాలని భావిస్తోంది. డొమెస్టిక్ మార్కెట్‌లో ఎన్‌సీడీలను ఇష్యూ చేయడం ద్వారా 12 వేల కోట్ల రూపాయలను సేకరించేందుకు బోర్డ్ సమావేశంలో డైరెక్టర్లు ఆమోదం తెలిపినట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. స్పెషల్ రిజల్యూషన్ ఇచ్చినప్పటి నుండి ఏడాది కాలం లోపు అంటే వచ్చే ఏడాది జరగనున్న వార్షిక జనరల్ బాడీ సమావేశం లోపు ఈ నిధులను సేకరించాల్సి ఉంటుందని తెలిపింది.

కాగా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నెలతో ముగిసిన క్వార్టర్‌లో 4,871 కోట్ల రూపాయలు మేర నికర లాభం వచ్చిందని ఎన్టీపీసీ వెల్లడించింది.

# రెజ్లర్ల నిరసన దీక్షల విరమణ

**న్యూఢిల్లీ, జూన్ 26:** భారత్ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఐదునెలలపాటునిర్వహించిన ఆందోళనను రెజ్లర్లు విరమించారు. ఇకపై కోర్టులోనే తేల్చుకోవాలనినిర్ణయించారు. ఈమేరకు రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. కోర్టులోయుద్ధం కొనసాగుతుందని అన్నారు. ఈనెల 15న బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీటు దాఖలుచేయడంతో ఆందోళన విరమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తాత్కాలిక ప్యానెల్‌క్రీడామంత్రిత్వశాఖ,



డబ్ల్యుఎఫ్ఐకి వ్యతిరేకంగా అస్సాం రెజ్లింగ్ అసోసియేషన్‌లు దాఖలుచేసిన పిటిషన్‌ను ఆదివారం విచారించిన గువాహటి హైకోర్టు రెజ్లింగ్ బాడీ ఎన్నికలపై స్టే విధించింద.ఇ రెజ్లర్లపై లైంగికవేధింపులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేయాలంటె మైనర్‌సహా టాప్ ఒలింపిక్ రెజ్లర్లు అయిన వినేశ్‌పొగట్, సాక్షిమాలిక్, భజరంగ్‌పూనియా తదితరులు ఆందోళనకు దిగారు. అయితే ఈ ఆరోపణలను సింగ్ కొట్టిపడేసారు. కాగా రెజ్లర్ల దీక్షకు సంయుక్తకిసాన్‌మోర్చా సంపూర్ణ మద్దతుప్రకటించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో రెజర్లు చేస్తున్న ధీక్షల్లో పాల్గొనేందుకు వీలులేకుండా అడ్డంకులు కల్పించినప్పటికీ కిసాన్‌నేతలు వచ్చి దీక్షాశిబిరంలో కూర్చున్నారు. సంఘీభావం ప్రకటించారు.

# భూ తగాదాలతో ఇద్దరి మృతి

## ముగ్గురి పరిస్థితి విషమం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని జక్కులపల్లి గ్రామంలో భూ తగాదాలతో ఇద్దరు సోమవారం మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇరు కుటుంబాల మధ్య తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఒక వర్గానికి చెందిన వారు చేనులో పనిచేస్తున్నారని తెలుసుకున్న మరో వర్గం వారు చేను దగ్గరికి రావడంతో ఇరు వర్గాలు కత్తులు, గొడ్డల్లతో దాడి చేసుకున్నారు. దీంతో నర్సయ్య, బక్కమ్మ అక్కడికక్కడే చనిపోయారు. ఇరు వర్గాలలకు చెందిన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి భూ తగాదాలు ఈ గొడవలకు కారణమని తెలిపారు. గొడవకు పాల్పడ్డ ఇరు వర్గాలు ఒక్కటే కుటుంబానికి (పాలివాల్లు) చెందిన వారని ఆయన తెలిపారు. జక్కులపల్లి గ్రామంలో ఎలాంటి వాంతి భద్రతల సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ సురేష్ తెలియజేశారు. సంఘటన స్థలాన్ని రెబ్బెన సిఐ నరేందర్, రెబ్బెన ఎస్ఐ భూమేష్ సందర్శించారు. కేసు నమోదు చేసుకొని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

# వేతన సవరణ వైరుధ్యాలపై కోల్ అధికారుల సంఘం సమ్మె హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** బొగ్గు సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు కేంద్ర ప్రభుత్వానికి ఆల్టిమేటం ఇచ్చారు. వేతన సవరణలోని వైరుధ్యాలను తొలగించాలని, లేకపోయినట్లయితే సమ్మె చేస్తామని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) అసోసియేషన్ హెచ్చరించింది. ఈ మేరకు కోల్ ఇండియా చైర్మన్‌కు సోమవారం అసోసియేషన్ ఒక లేఖ రాసింది. దీనిపై వెంటనే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేసింది. లేకుంటే వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం జరుగుతుందని స్పష్టం చేసింది. అంతేకాకుండా అవసరమైతే సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కోల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పికె సింగ్ రాథోడ్ హెచ్చరించారు. కాగా బొగ్గు గని కార్మికులు, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణపై కార్మిక సంఘాలతో కుదిరిన అవగాహనా ఒప్పందానికి తాజాగా కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం బేసిక్ వేతనాల్లో కనీసం 19 శాతం, అలవెన్స్‌ల్లో 25 శాతం పెరుగుదల ఉంటుంది. అయితే అధికారుల వేతనాలపై మాత్రం ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించ లేదు. దీని వల్ల కార్మికుల జీతాల కన్నా తమకు తక్కువ ఉందని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది.

# రిజర్వేషన్ చార్జీలు తగ్గించిన ఆర్టీసి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్టీసి ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల రిజర్వేషన్ చార్జీలను సవరించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వేషన సదుపాయం ఉన్న ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ఈ తగ్గింపు ఉంటుంది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలోమీటర్ల లోపు 20 రూపాయలు, 350 కిలోమీటర్లకు పైబడి 30 రూపాయలుగా సవరించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో రిజర్వేషన్ చార్జీ 30 రూపాయలు చేసింది. ప్రతీ రోజూ సగటున 15 వేల వరకూ రిజర్వేషన్లు చేసుకుంటారని ఈ సందర్భంగా సంస్థ ఎండి సజ్జనర్ చెప్పారు.

ఆర్టీసిలో 15 మంది సూపరింటెండెంట్లకు పదోన్నతులు

రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని ఆర్టీసీలో పనిచేస్తున్న 15 మంది సూపరింటెండెంట్లకు అసిస్టెంట్ మేనేజర్లుగా పదోన్నతులు కల్పిస్తూ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో జె భవాని, డి శ్వేత, పి కిరణ్‌కుమార్, జి స్వేత, హెచ్ లక్ష్మి, డి యాంజిల్, జిపి సింగ్‌నాయక్, బి జోగమ్మ, నజీర్ షాహిక్, ఇ నరశింహులు, టి నిర్మల, ఎం అలివేలమ్మ, పిఎస్ దేవి, ఆర్ లక్ష్మి, ఎ శోభారాణి ఉన్నారు.

# రూ.950 కోట్ల డ్రగ్స్ ధ్వంసం

## స్వయంగా కస్టమ్స్, డిఆర్ఐ అధికారుల పర్యవేక్షణ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జంట నగరాలలో కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు యేడాది కాలంలో పట్టుకున్న 950 కోట్ల రూపాయల విలువైన పలురకాల మాదక ద్రవ్యాలను నాశనం చేశారు. దుండిగల్‌లోని హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో వీటిని సోమవారం నాశనం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని కస్టమ్స్, డిఆర్ఐ అధికారులు హైదరాబాద్ పరిధిలో ఏడాదిగా పలుచోట్ల దాడుల సమయంలో పట్టుబడ్డ అనేక రకాల మాదకద్రవ్యాలను ఏకకాలంలో నాశనం చేశారు.

ఇందులో 409.39 కిలోల అల్ప్రా జోలం, 2655.94 కిలోల గంజాయి, 142.93 కిలోల ఎపిడ్రిన్, హైడ్రో క్లోరైడ్, 11 కిలోల హైరాయిన్, 74.92 కిలోల కెటమైన్, 2.95 కిలోల మెఫిడ్రోన్, 53.98 కిలోల మెటక్విలోన్, 5595 కిలోల ఎపిడ్రిన్ తయారీలో వాడే రసాయనాలు వున్నాయి.

## 'రైతు బంధు' తొలిరోజు రూ.642.52 కోట్లు విడుదల

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రైతు బంధు కింద తొలి రోజు 642.52 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలోని 22 లక్షల 55 వేల 081 మంది రైతుల ఖాతాల్లో ఈ సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. ఎకరాల వారీగా ప్రతీ రోజూ రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధును జమ చేస్తామని చెప్పారు. రైతాంగం వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సూచనలు పాటించాలని సూచించారు.


# సీనియర్లతో మోడీ అత్యవసర సమావేశం

**న్యూఢిల్లీ, జూన్ 26:** అమెరికా,ఈజిప్టు దేశాల పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధానిమోడీ సీనియర్ మంత్రులతో సమావేశం అయ్యారు. సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్‌షా, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, గృహనిర్మాణశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి, సీనియర్ అధికారులు ప్రధాని కార్యాలయ కార్యదర్శి పికెమిశ్రా తదితరులు హాజరయ్యారు. ఢిల్లీలో విమానం దిగిన వెంటనే పార్టీనేతలతో కూడా మాట్లాడారు. విదేశాంగశాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఃి, బిజెపి అద్యక్షుడు జెపినడ్డా, పార్టీ నాయకులు హర్షవర్ధన్, గౌతమ్‌గంభీర్ తదితరులు విమానాశ్రయంలో మోడీకి స్వాగతం పలికారు. వారిని చూసిన వెంటనే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగారు.

మమ్మల్ని చూడగానే దేశం గురించి అడిగారని, పనులు ఎలా జరుగుతున్నాయని ఆరాతీసారని పార్టీనాయకులు తెలిపారు. బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ తొమ్మిదేళ్లపాలనను పురస్కరించుకుని మోడీచేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకవెళ్లేప్రస్తుత కార్యాచరణ ఎలా ఉందని నడ్డాను ప్రశ్నించారు. ప్రభుత్వం అందించిన సుపరిపాలన గురించి ప్రజల్లోకి తీసుకెళుతున్నామని ఈ ప్రభుత్వంపై ప్రజలంతా సంతోషంగ ఆఉన్నారని నడ్డాజీ వెల్లడించారని బిజెపని ఎంపి మనోజ్‌తివారి మీడియాకు తెలిపారు. నడ్డా తెలంగాణపర్యటనపైనా త్వరలోజరిగే కేరళ పర్యటనగురించి ప్రధాని ఆరాతీసారు. చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని నడ్డాకు ఆయన సూచించారు.

### బైడెన్ ట్వీట్ మోడీ రిప్లై ట్వీట్

భారత్ అమెరికా బంధం గతంకంటే అత్యంత కీలకంగా బలంగా ధృఢంగా ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ట్వీట్‌చేసారు. దీనికి మోడీ బదులిస్తూ బైడెన్ మాటలతో ఏకీభవించారు. నేను మీ మాటలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన రెండుదేశాలమధ్య స్నేహం ప్రపంచానికి మేలుచేసే ఒకశక్తిగా ఉంది. ఈ భూమండలాన్ని మరింత సుస్థిరంగా మారుస్తుంది. నా ఇటీవలిపర్యటన మన బంధాన్ని మరింత బలోపేతంచేస్తుందని మోడీ ట్వీట్‌చేసారు.



ఐదురోజులపాటు అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించిన ప్రధానిమోడీ వాణిజ్యం, పెట్టుబడులు రక్షణ శాస్త్ర సాంకేతికరంగాలకు సంబంధించి రెండుదేశాలతో ఒప్పందాలుచేసుకున్నారు వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరిపారు.

# స్నేహితుడి గొంతుకోసి రక్తం తాగిన ఉన్మాది



**చిక్‌బళ్లాపూర్ (కర్ణాటక), జూన్ 26:** కర్ణాటకలో ఒక వ్యక్తి పట్ట పగలు నడివీధిలో తన స్నేహితుడి గొంతు కోసి రక్తం తాగాడు. చిక్క బళ్లాపూర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయ్ అనే వ్యక్తి తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. తన స్నేహితుడు మారేశ్ ఆమెతో సన్నిహితంగా ఉన్నాడని అనుమానించాడు. ఇదే విషయమై చర్చించేందుకు రావాలంటూ పిలిచాడు. ఇద్దరూ మాట్లాడుకుంటుండగా వారి వాగ్వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో కోపంతో రెచ్చిపోయిన విజయ్ పదునైన ఆయుధంతో మారేశ్ గొంతు కోసేసాడు. తర్వాత కిందపడి ఉనన మారేశ్‌ను ఏదోప్రశ్నిస్తూ ఆతడి మెడనుంచి పెల్లుబికి వస్తున్న రక్తాన్ని కిందకు వంగి తాగేప్రయత్నంచేసాడు. ఈ షాకింగ్‌దృశ్యాల్ని దారినపోయేవారు కెమేరాలో రికార్డుచేసి సోషల్‌మీడియాలోపెట్టడంతో ఈ ఉదంతం వైరల్ అయింది. తర్వాత పోలీసులు విజయ్‌ను అరెస్టుచేసి ఆతడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసారు. ప్రస్తుతంమారేశ్ స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు చేరుకున్న సిఎం కెసిఆర్

## ● ధారాశివ్, సోలాపూర్ జిల్లాల్లో అడుగడుగునా ఘనస్వాగతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** మహోజ్వల భారత్ ఆవిష్కరణే లక్ష్యంగా బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాచరణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కెసిఆర్ మహారాష్ట్ర పర్యటనను చేపట్టారు. రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో భాగంగా సోమవారం మహారాష్ట్రలోని ధారాశివ్,సోలాపూర్ జిల్లాల్లో సిఎం పర్యటించారు. సిఎం కెసిఆర్ రోడ్డు మార్గంలో పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు హోమ్ మంత్రి మహమూద్ అలీ దట్టి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కెసిఆర్ వెంట రాష్ట్ర మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కూడిన దాదాపు 600 వాహనాల (రెండు ప్రత్యేక బస్సులు)తో కూడిన కాన్వాయ్ బయలుదేరింది. దాదాపు 6 కిలోమీటర్ల మేర సిఎం వెంట కాన్వాయ్ సాగింది. ఈ సందర్భంగా రహదారులు కొత్త శోభను సంతరించుకున్నాయి. ముంబాయి రహదారి మీదుగా ప్రయాణిస్తున్న సిఎం కాన్వాయ్ రహదారి పొడుగునా పూలు చల్లుతూ,గులాబీ కాగితాలు వెదజల్లుతూ,జై తెలంగాణ,జై కెసిఆర్, జైభారత్ నినాదాలతో టిఆర్ఎస్ శ్రేణులు,సిఎం కెసిఆర్ అభిమానులు ఘనస్వాగతం పలికారు. దేశ్‌కీ నేత కైసే హో... కెసిఆర్ జైసా హో' అంటూ మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ధారాశివ్‌కు చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడి స్థానిక నాయకులు,మహిళలు సాంప్రదాయ రీతిలో హారతినిచ్చి,స్వాగతం పలికారు. అనంతరం సిఎం కెసిఆర్... ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత సిఎం కెసిఆర్ సోలాపూర్‌కు బయలుదేరారు. ఆ సమయంలో జోరువాన కురుస్తున్నా లెక్కచేయకుండా సిఎం కాన్వాయ్ ముందుకు సాగింది. సోలాపూర్‌కు చేరుకున్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు స్థానిక నాయకులు,శ్రేణులు గొప్పగా స్వాగతం పలికాయి. కెసిఆర్‌పై గులాబీ పూల వర్షం కురిపించాయి. కెసిఆర్‌ను చూసేందుకు ప్రజలు గుమిగూడారు. మొబైల్‌లతో ఫోటోలు తీసుకున్నారు. కెసిఆర్‌తో చేయి కలిపేందుకు ప్రజలు,నాయకులు దూసుకొచ్చారు. సిఎం కెసిఆర్‌ను స్వాగతిస్తూ డప్పు దరువులతో ఆ ప్రాంతమంతా మారు మోగింది. స్థానిక నేతలు భారీ గజమాలతో కెసిఆర్‌ను సత్కరించారు. 'దేశ్ కి నేత కెసిఆర్' నినాదాలతో హోరెత్తించారు.' అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' నినాదాలు మిన్నంటాయి.

సోలాపూర్ ప్రజల అపూర్వ స్వాగతం మధ్య సిఎం కెసిఆర్ బాలాజీ సరోవర్ హోటల్‌కు చేరుకొని కాసేపు సేద తీరారు. అనంతరం సిఎం కెసిఆర్ ఆ హోటల్ నుంచి బిఆర్ఎస్ నాయకుడు ధర్మన్న ముండయ్య సాదుల్ ఆహ్వానం మేరకు సోలాపూర్ భవనారుషిపేట్‌లోని వారి ఇంటికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ధర్మన్న సాదుల్ ఒక పర్యాయం మేయర్‌గా,రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ తరఫున సోలాపూర్ నియోజకవర్గ ఎంపీగా సేవలు అందించారు. ఈ సందర్భంగా ధర్మన్న సాదుల్ తన కుటుంబ సభ్యులను సిఎం కెసిఆర్‌కు పరిచయం చేశారు. కెసిఆర్ ధర్మన్న సాదుల్‌తో సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం సిఎం కెసిఆర్ రాత్రి బస నిమిత్తం సరోవర్ హోటల్‌కు తిరిగి చేరుకున్నారు. ధర్మన్న సాదుల్ గృహానికి చేరుకున్న సిఎం కెసిఆర్‌కు అక్కడే స్థిరపడిన తెలంగాణ ప్రజలు దారి పొడవునా తెలుగులో మాట్లాడుకుంటూ స్వాగతం పలుకుతూ,ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తం చేయడం ఆకట్టుకుంది. పద్మశాలీలు ఎక్కువగా స్థిరపడ్డ సోలాపూర్‌లోని ఈ ప్రాంతంలోనే బిఆర్ఎస్ నేత ధర్మన్న సాదుల్ నివాసం కూడా ఉంది. ధర్మన్న సాదుల్ తెలంగాణకు చెందిన పేద పద్మశాలి కుటుంబంలో జన్మించారు. కరీంనగర్ జిల్లా కన్నాపూర్ గ్రామ వాస్తవ్యులైన వీరి పూర్వీకులు ఉపాధి కోసం సోలాపూర్‌కు వచ్చి స్థిరపడ్డారు. ధర్మన్న సాదుల్ కాల క్రమంలో ప్రజా నాయకునిగా పలు పదవుల్లో రాణించారు. వారు ఇటీవలే సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ



కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి,నిరంజన్‌ంరెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి,కొప్పుల ఈశ్వర్,అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎర్రబెల్లి దయాకర్‌రావు,వి.శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్,గంగుల కమలాకర్, బిఆర్ఎస్ పార్లమెంటరీ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు,రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వర్‌రావు,ఇతర ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాత మన పివి

## రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు



మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 26, ప్రభాతవార్త:** ఆర్థిక సంస్కరణలతోపాటు సామాజిక అంతరాలు, అసమానతలు లేని సమాజం కోసం ఏ పదవిలో ఉన్నా కృషి చేసిన పివి నరసింహారావు పాలనారంగాల వారికి ఆదర్శప్రాయులని తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాదరావు అన్నారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో దశాబ్దిపూర్వ మహనీయుల యాది కార్యక్రమంలో భాగంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి.నర్సింహారావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళా విఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం దేవీప్రసాదరావు మాట్లా డుతూ పీవీ ఏ పదవిలో ఉన్నా, ఏ వ్యవహారశైలిలో ఉన్నా, ఏది మాట్లాడిన పివి ముద్ర స్పష్టంగా గోచరించే వ్యక్తిత్వం ఆయనది అన్నారు. ప్రధానమంత్రిగా ఎన్నో సంస్కరణలు, మరెన్నో నిర్ణయాలు, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీవీ దేశానికి అందించిన విశిష్ట సేవలను గొప్పగా తలుచుకునే విధంగా, చరస్మరణీయంగా నిలిచే విధంగా శత జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు.

తెలంగాణ కోహినూర్ వజ్రమ్ పీవీ.నర్సింహారావు అని అన్నారు. బహుభాషావేత్తగా, రచయితగా, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జడ్జ్ కాశీవిశ్వేశ్వరరావు, ధర్మపురి సంస్కృతి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ తదితరులు పాల్గొన్నారు. పివి ప్రణాళికలే దేశంలో నేటికీ ఆదర్శంగా నిలబడడం ఆయనలోని దార్శనికతకు నిలువుటద్దం అని అన్నారు. నిబ ద్ధత, నిజాయితీపరుడుగా, బహుభాషాకోవిదుడుగా, సమసమాజ స్థాపకుడిగా చరిత్రపుటలలో సువర్ణ అధ్యాయాన్ని లిఃంచికున్న మహోన్నతుడు పివి అని శ్లాఘించారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు యువత దూరంగా వుండాలని హోం మం త్రి మహమూద్ అలీ కోరారు. దేశాన్ని పీడిస్తున్న అనేక సమస్యల్లో మాదకద్రవ్యాలు కూడా ఒకటని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు సర్కారీ విభాగాలు చేస్తున్న కృషి అభినందనీయంగా వున్నాయని, ఇదే సమయ ంలో అన్ని వర్గాల వారు ఈ విషయంలో సహకరిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. యూసుఫ్‌గూడలోని టిఎస్ఎస్‌పి ఒకటవ బెటాలియన్ శౌర్య భవనంలో సోమవారం సాయంత్రం మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాంటి నార్కోటిక్ బ్యూరో నిర్వహించిన ముగింపు సదస్సులో హోం మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాంటి నార్కోటిక్ బ్యూరో మూడు రోజులుగా నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిం చడం తెలిసిందే. ముగింపు కార్యక్రమం జోర్‌దార్‌గా జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన విద్యార్థులను, యువతను ఉద్దేశించి హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ పోలీసు దేశంలోనే మొదటి స్థానంలో వుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు లేకుండా చూడడంలో పోలీసులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో దీనిపై యువతలో, విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యాంటి నార్కోటిక్ బ్యూరో చేబట్టిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు వుందని ఆయన అన్నారు. యువత చిత్తశుద్ధితో సంకల్ప బలంతో మంచి ఆశయాలతో ముందుకు సాగాలని, అప్పుడే దేనినైనా సాధించ గలరని హోం మంత్రి అన్నారు.

కాలేజిలతో విద్యార్థులకు కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు మత్తు పదార్థాలను అలవాటు చేస్తూ వారిని కూడా స్మగ్లర్లుగా మారుస్తున్నారని, ఈ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు వారి కుటుంబాల్లోనూ విషాదం నింపుతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం గొప్ప స్థానాల్లో వున్న వారంతా ఒకప్పుడు కష్టపడ్డారని, ఈ విషయాన్ని యువత గుర్తుంచుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా వుండి తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని హోం మంత్రి కోరారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగానే వున్నా వీటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం వుందని ఆయ న చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన తెలిపారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ప్రతీ రంగంలో ఎంతో మంది అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. కేవలం కొందరు మాత్రమే చెడు మార్గంలో వెళుతున్నారని ఆయన తెలిపారు. వీరు కూడా ఈ మార్గాన్ని విడనాడితే మరింత మెరుగైన పరి స్థితులు వుంటాయని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా 11 కోట్ల మంది వరకు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు నివేదికలు చెబుతున్నాయని, ఇది నిజంగా తీవ్ర మైన విషయమని ఆయన అన్నారు. చెడు స్నేహాలు చేసి ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని యువతకు డిజిపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో యిన్ కృతి శెట్టితో పాటు యాంటి నార్కోటిక్ బ్యూరో డైరక్టర్, సిటీ కొత్వాల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## గురునానక్ వర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాం డ్ చేసింది. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడి చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని.. కేసులన బేషరతుగా ఎత్తేయా లని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చిన విద్యార్థులు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే.. పోరాటానికి సిద్ధం కావాలని నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన కలెక్టరేట్ల ముట్టడిలో హైదరాబాద్, మేడ్చల్, భద్రాద్రి కొత్తగూడెం, సిద్ధిపేట, రంగారెడ్డి, నల్గొండ, భూపాలపల్లి, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో పోలీసులు అత్యుత్సాహం చూపి అక్రమంగా అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్లలో నిర్బందించడాన్ని తీవ్రంగా ఖండించారు. గురునానక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోరాడుతున్న రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మొదటిరోజు ఎంసెట్ కౌన్సెలింగ్‌కు 36,747 మంది దరఖాస్తు

## రేపటి నుంచి జూలై 8 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌ను సోమవారం నుంచి ప్రారంభమైంది. మొదటిరోజు 36,747 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. జూన్ 28 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తోపాటు.. వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యాశాఖ కమి షనర్, అడ్మిషన్ల కమిటీ కన్వీనర్ వాకాటి కరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ వారం నుంచి ప్రారంభమైన ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసు కోవడాన్ని జులై 5 వరకు అవకాశం కల్పించారు. అలాగే ఈ నెల 28 నుంచి జూలై 8 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశమిచ్చారు. 12న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 28 నుంచి జూలై 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 12న మొదటివిడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నట్టు ఇప్పటికే జారీ చేసిన షెడ్యూల్‌లో జారీ చేశారు.

### 125 ఇంజినీరింగ్ కాలేజీలకు గుర్తింపు: జెఎన్‌టియు రిజిస్ట్రార్

రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం వరకు 125 కాలేజీలకు 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తిచేసినట్టు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ తెలిపారు. మిగిలిన కాలేజీలకు సంబంధించిన అనుబంధగుర్తింపు ప్రక్రియ కొన సాగుతోందని.. ఒకటి, రెండు రోజుల్లో మరికొన్ని కాలేజీలకు గుర్తింపు ప్రక్రియ పూర్తవ్వుతుందని తెలిపారు. రాష్ట్రంలో 280 వరకు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. గత యేడాది సుమారు 270కిపైగా కాలేజీలకు గుర్తింపు ఉన్నది. రేపటి(జూన్ 28) నుంచి ఎంసెట్‌లో కాలేజీల్లో సీట్ల కోసం విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. కాలేజీలకు గుర్తింపు ఉండి.. వాటిలో ఏయే కోర్సులకు గుర్తింపు ఉందో చూసుకొని నచ్చిన.. ఇష్టమైన కోర్సుల్లో విద్యార్థులకు వెబ్‌ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది.

## పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే

# ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి

## ఎంపి ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ సత్యం, ఎర్ర సత్యనారాయణ తదితరులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జనాభా ప్రాతిదికగా పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాధి రాష్ట్రాలకే లబ్ధి జరుగుతుందని..అప్పుడు దక్షిణాధి రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గుతుందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం అధ్యక్షతన కాచిగూడలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పునర్విభజనపై కేంద్రప్రభుత్వం కుట్ర అనేఅంశంపై సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ బిజెపి కర్నాటకలో ఓడిపోయిన తర్వాత దక్షిణ భారతదేశంలో పార్లమెంట్ నియోజకవర్గాల విభజన చేయాలనే కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. దేశాన్ని ప్రాంతాల వారీగా రాజకీయ విభజన చేసి వచ్చే ఎన్నికల్లో ఉత్తరాధిన విజయం సాధించే లక్ష్యంతో అడుగులు వేస్తుందన్నారు. దాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రధాని మోదీ మీడియాకు లీకుల్ని విడుదల చేసి ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. దేశానికి అధిక ఆదాయాన్ని అందిస్తున్న దక్షిణాధి రాష్ట్రాలకు చట్టసభల్లో సరైన ప్రాధాన్యత ఇవ్వకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే 524 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయని కేంద్రం పార్లమెంట్ స్థానాలు పెంచాలనుకుంటే పునర్విభజన చట్టంలో మార్పులు చేసి రాష్ట్రాలను యూనిట్‌గా తీసుకుని 20శాతంకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి తమ సీట్లు కాపాడుకోవడం కోసం, బిసిలను రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బిసిలకు అన్యాయం చేస్తే ఎవరినీ వదిలిపెట్టమని, మేమెంతో మాకంత వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రసత్యనారాయణ, సుధాకర్, రామకృష్ణ, సురేష్, పండరీనాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో స్వచ్ఛంద సంస్థల ప్రమేయం సరికాదు: ఎస్‌టియు టిఎస్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న తొలిమెట్టు తనిఖీల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనమని ఎస్‌టీయూ టీఎస్ మండిపడింది. ఏ ప్రభుత్వ శాఖలోలేని నూతన ఒరవడిని విద్యాశాఖలో ప్రవేశపెట్టడం అత్యుత్సాహం చూపడమే అవుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి విమర్శించారు. స్వచ్ఛంద సంస్థల సేవలను పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు, విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని సమకూర్చడంలో వినియోగించుకోవాలే తప్ప.. ఇలా అకడమిక్ వ్యవహారాల్లో వారిపెత్తనం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

# మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా

## నల్గొండ, కామారెడ్డి, నర్సంపేటలోని ప్రభుత్వ కాలేజీలకు అటానమస్ హోదా

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మరో మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా వచ్చింది. మూడు కాలేజీలకు అటానమస్ హోదాను ఇస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిర్ణయం తీసుకుంది. అటానమస్ హోదా పొందిన కాలేజీల్లో నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. గతేడాది వరకు రాష్ట్రంలో 11 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా ఉండగా.. ఈ ఏడాది మరో 3 కాలేజీలకు ఆ హోదా రావడంతో మొత్తం 14 కాలేజీలకు అటానమస్ హోదా వచ్చినట్టు అయింది. అటానమస్ హోదా విషయంలో యూజీసీ కొంతకాలం క్రితం పలు మార్పులు చేసింది. యూనివర్సిటీలతో సంబంధం లేకుండా నేరుగా యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకవచ్చింది. కాలేజీని ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయి, న్యాక్ ఏ గ్రేడ్ పొంది ఉంటే ఆయా కాలేజీకి అటానమస్ హోదాను కల్పించనున్నది తొలుత 10 ఏళ్ల పాటు అటానమస్ హోదా ఇవ్వనుంది. ఏదైనా కాలేజీకి 15 ఏళ్లపాటు అటానమస్ హోదా కలిగి ఉంటే శాశ్వత అటానమస్ హోదాను ఇవ్వనున్నారు.



తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు సిబ్బందితో డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులు కూడా వున్నారు

# షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసులు

## డిజిపి అంజనీకుమార్ అభినందన

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** నగరంలోని గచ్చిబౌలిలో ఈ నెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర పో లీసు విభాగం 11 పతకాలను కైవసం చేసుకుంది. ఇందులో నాలుగు బంగారు, ఐదు వెండి, రెండు కంచు పతకాలు వున్నాయి. రాచకొండ ఐటి, కమ్యూనికేషన్స్ విభా గం ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమార్ 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో పాటు పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కంచు పతకం అందుకునా న్నరు. సిటీ సిఎస్‌డబ్ల్యు ఇన్‌స్పెక్టర్ శంకర్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో పాటు 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో రజత పతకం అందుకున్నారు. జగిత్యాల్ జిల్లా సాయుధ బలగం ఆర్ఐ సైదులు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకం అందుకున్నారు. కామారెడ్డి జిల్లా సాయుధ బ లగం కానిస్టేబుల్ రాజ్‌కుమార్ 50 మీటర్ల ఓపెన్ సింగిల్ రైఫిల్ విభాగంలో బంగారు పతకం అందుకున్నారు. మంచిర్యాలలోని 13వ టిఎస్ఎస్‌పి బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ విభాగంలో రజత పతకంతో పాటు 25 మీటర్ల సెంటర్ ఫైర్ పిస్టల్ విభాగంలో కంచు పతకం అందుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా పోలీసు విభాగం మహిళా కానిస్టేబుల్ స్రవంతి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించారు. కొండాపూర్‌లోని ఎనిమిదవ టిఎస్ఎస్ పి బెటాలియన్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ 50 మీటర్ల 3పి ఈవెంట్ విభాగంలో రజత పతకం అందుకున్నారు. నిజామాబాద్ సాయుధ బలగం మహిళా కానిస్టేబుల్ మాధవి 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ విభాగంలో రజత పతకం సాధించారు. కాగా తెలంగాణ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు సిబ్బందిని డిజిపి అంజనీ కుమార్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో పోలీసు శాఖకు మరిన్ని పతకాలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, మల్టీ జోన్ ఐజి షా నవాజ్ ఖాసీం, శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి, పర్సనల్ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి, పి అండ్ ఎల్ ఐజి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌పిలుగా పదోన్నతులు పొందిన అధికారులకు డిజిపి అభినందన

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో మూడు రోజుల క్రితం డిఎస్‌పిలుగా పదోన్నతులు పొందిన 141 మంది అధికారులను డిజిపి అంజనీ కుమార్ అభినందించారు. సోమవారం డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పదోన్నతులు అందుకున్న వారంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడిన అంజనీ కుమార్ పదోన్నతులు పోలీసు అధికారుల బాధ్యతలను పెంచుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్తసవాల చివరి రోజున వీరందరికి పదో న్నతులు రావడం గురించి డిజిపి మాట్లాడుతూ పోలీసు శాఖ లో మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతులు అందుకున్న వారు కొత్త కొలువు ల్లో మరింత కష్టపడి పనిచేసి, పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, సి ఐడి చీఫ్ మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, మల్టీ జోన్ ఐజి షా నవాజ్ ఖాసీం, శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి, పర్సనల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి, పిఅండ్ఎల్ ఐజి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ ప్రకారమే బిసి గురుకులాల్లో సీట్ల భర్తీ

## మధ్యవర్తులను నమ్మొద్దు

## బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకులాల్లోని సీట్లను మెరిట్ ప్రకారమే భర్తీ చేస్తామని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లోని 5వ, 6వ, 7వ, 8వ తరగతుల్లో, ఇంటర్మీడియట్‌లో, డిగ్రీ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే ప్రవేశాలను నిర్వహిస్తున్నామని మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. మెరిట్ ప్రకారం మొదటి విడత, రెండవ విడత, మూడవ విడత ప్రవేశాలు ముగిసిన తరువాత ఇంకా ఏమైనా ఖాళీలు ఉన్నట్లయితే ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి సీట్లను కేటాయించబడుతుందన్నారు. ఎంట్రన్స్ రాసి మెరిట్ రాని, ప్రవేశ పరీక్ష రాయని వారు సీట్ల కోసం ఆఫీస్ చుట్టూ, స్కూల్స్ చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. సీటు ఇప్పిస్తామని ఎవరైనా చెప్పినా మధ్యవర్తులను నమ్మవద్దని మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. సీట్లు ఇప్పిస్తామని తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేసే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్లయ్య భట్టు హెచ్చరించారు.

# మళ్లీ బిసిలను మోసగిస్తే సహించేది లేదు

## జూలై 15న హైదరాబాద్‌లో 'బిసిల రాజకీయ ప్లీనరీ'

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానంపై చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటించడానికి జూలై 15న ఎల్బీనగర్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో పదివేలమంది బిసి ప్రతినిధులతో 'బిసిల రాజకీయ ప్లీనరీ' నిర్వహించాలని నిర్ణయించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు బైరి రవికృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, మహిళా అధ్యక్షురాలు బి.మణిమంజరిలతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు, సంక్షేమపథకాలతో "బిసి డిక్లరేషన్ "పేరుతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయపార్టీలు బిసిలను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. బిసిలు రాయితీలతో రాజీపడకుండా ,రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సిఎం పీఠమే ఎజెండాగా రాజకీయ ఉద్యమాన్ని మొదలు పెడతామని, బిసిలను మోసం చేసే పార్టీలను ఎండగట్టి ,వచ్చే ఎన్నికల్లో వారిని ఓడించడానికి అలాగే బిసిల్లో రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈప్లీనరీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్లీనరీలో విస్తృతంగా చర్చించి అవసరమైతే బిసిలకు కూడా ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను రూపొందిస్తామన్నారు. బిసిల రాజకీయ సంఘటిత శక్తిని చాటి 2023 ఎన్నికల్లో బిసి ఎజెండాగా జరగడానికి, బిసిలు ఆశించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగడానికి ఈప్లీనరీ ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ఈప్లీనరీలో వేలాదిమంది పాల్గొని విజయంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సింగం నగేష్‌గౌడ్, పానుగంటి విజయ్‌కుమార్‌గౌడ్, ఎన్నాం ప్రకాశ్,మాదేశీ రాజేందర్, సిద్దాంతం శ్యామల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## సంఘం అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల, డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సుల్తాన్‌బజార్ బడిచౌడిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 85శాతం పెన్షనర్లు సభ్యత్వం కలిగిన ఉన్నందున తమ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు నివ్వాలన్నారు. అలాగే పెన్షన్ నుంచి 1శాతం మినహాయించి పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పిం చాలన్నారు. అలాగే రెండవ పేరిజన్ కమిషన్ కమిటీని నియమించి అమలు చేయాలని .. పెండిగ్‌లో ఉన్న డిఆర్‌లు విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర సమస్యలపై సంఘం ప్రతినిధులతో ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సంఘం ఏజేఏసీలో సభ్యత్వం లేదని జేఏసీలపేరిట వచ్చే ప్రకటనలతో తమకు సంబంధం లేదన్నారు. నెలరోజుల్లో ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే వేలాదిమంది పెన్షనర్లతో రాష్ట్రరాజధానిలో ఆందోళన చేస్తామని ప్రకటించారు.

# మారకద్రవ్యాల నిషేధముపై అవగాహన



భీమవరం జూన్ 26 ప్రభాతవార్త : అంతర్జాతీయ మారకద్రవ్య నిరోధక దినోత్సవం పురస్కరించుకుని విష్ణు కాలేజీ లో జాతీయ సేవా పథకా ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భీమవరం మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి సత్య దేవి, పాల్గొన్నారు, భీమవరం డిఎస్పీ బి త్రినాథ్ , భీమవరం బారసోసియేషన్ సెక్రెటరీ రమేష్ బాబు, భీమవరం లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్ సుధీర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐఆర్ కృష్ణంరాజు , వైస్ ప్రిన్సిపల్ సి హెచ్ ఎస్ వి సత్యనారాయణ వివిధ శాఖాధిపతులు ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అయిన జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చాలామంది మారకద్రవ్యాలు స్వీకరణ ఎక్కువగా ఉందని వాటిని నివారించడానికి విద్యావంతులైన ముఖ్యంగా ఈ విద్యార్థులు ఎంతగానో పాటుపడాలని సమాజాన్ని మారకద్రవ్యాల స్వీకరణ నిరోధకంగా చేసి మంచి సమాజాన్ని నెలకొల్పే విధంగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకు వెళ్లాలని విద్యార్థులను కోరారు. డీస్పీ మాట్లాడుతూ మాధక ద్రవ్యాలను నిరోధణకు అందరూ సహకరించి మన దేశాన్ని ఉన్నత స్థితిలో తీసుకెళ్లడానికి కోసం యువత ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా మిగిలిన అతిధులు కూడా మారకద్రవ్య స్వీకరణ మీద అనేక వృత్తాంతాలను తెలిపారు. చివరిగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజాన్ని మారకద్రవ్య నివారణ సమాజంగా తీర్చిదిద్దాలని దానికి ఎవరికివారు తమ వంతు కృషిని చేయాలని చెప్తూ అతిథులను సత్కరించారు ఈ కార్యక్రమాన్ని తమ కాలా కళాశాలలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ విభాగాలను హాజరైన ఎన్ఎస్ఎస్ కార్యకర్తలను ప్రశంసించారు

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం.

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డా. యమ్. శ్యాంబాబు అధ్యక్షతన రసాయన శాస్త్ర విభాగం ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తణుకు పట్టణ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంటు వారి చే అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. యమ్. శ్యాంబాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను ఒకసారి తీసుకున్నా ఆరు నెలల వరకు రక్తంలో ఉంటుందని తద్వారా క్రీడలు, ఉద్యోగాలలో అర్హత కోల్పోతారని తెలిపారు. డ్రగ్స్ వల్ల తాత్కాలిక ఆనందం మాత్రమే వస్తుందని శాశ్వతంగా నరాలు బలహీనత ఏర్పడుతుందని ఒకసారి అనుకుంటే ప్రాణాలు తీసే వరకు వెళుతుందని,మాదకద్రవ్యాల అలవాటు అయితే వారు ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడతారని అన్నారు. విద్యార్థి దశలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తణుకు పట్టణ ఎస్ ఈ బి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఆర్. సత్యవతి మాట్లాడుతూ సరదాకోసం లేదా అందరూ తీసుకుంటున్నారని, పబ్ లు పార్టీలలో అలవాటు చేసుకుంటున్నారనీ తెలిపారు. దానివలన తర్వాత జీవితాంతం బాధపడతారని తెలిపారు. విద్యార్థులు బాధ్యతతో ఎక్కడయినా మాదకద్రవ్యాల వినియోగం జరిగితే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వారికి సమాచారం ఇవ్వాలని వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ అమ్మినా, కొన్నా, సరఫరా చేసినా,కలిగి ఉన్నా బెయిల్ రాని నేరం గా పరిగణించబడుతోందని, సంవత్సరం వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ఒక ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. హెచ్.ఏడుకొండలు, కోఆర్డినేటర్ చంద్రశేఖర్,రసాయన శాస్త్ర విభాగాధిపతి కే. వెంకట్రావు,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు ఓ .ఏ. ఆర్ .కిషోర్, పి. శ్రీనివాసరావు, ఆంగ్ల అధ్యాపకులు ఆర్. సి . హెచ్. నాగేశ్వర రావు, ఏ. మారుతీ దేవి, డి. కనక మహాలక్ష్మి, సి. హెచ్. దేవి, జి. ఇందిరా కుమారి, శ్రీ ప్రదీప్ డిగ్రీ , పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను విజయవంతం చేయండి



తణుకు, అత్తిలి– ప్రభాత వార్త :రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే మహా ధర్నాకు రైతులందరూ తరలిరావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ పిలుపునిచ్చారు. తణుకు రూరల్ దువ్వ గ్రామంలో డిమాండ్స్ తో కూడిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని పంట నష్టపరిహారం ఇవ్వాలని విత్తనాలు ఎరువులు పంట రుణాలు వడ్డీ రాయితీలు వాస్తవ రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియ నిలుపుదల చేయాలని ఉచిత విద్యుత్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. సహకార సంఘాల లోకి ప్రైవేట్ వ్యక్తులను, వాణిజ్య సంస్థలు ప్రవేశించడానికి ఇచ్చిన జీవో 254 ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు గ్రామ రైతులు దొంగల నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు నీలం వెంకట బసవయ్య గొడుపు సూర్యనారాయణ మట్ట గణపతి ముత్యాల వీరన్న ఆ లం ధనరాజు పిండి సుబ్బారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# లా నేస్తం యువ లాయర్లకు ప్రోత్సాహకం




భీమవరం జూన్ 26 ప్రభాతవార్త :వైయస్సార్ లా నేస్తం యువ లాయర్లుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రంలోని అర్హులైన 2,677 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేలు చొప్పున ఫిబ్రవరి 2023 నుంచి జూన్ 2023 వరకు రూ. 25వేలు జమ చేయు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యేలా ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నుండి వైఎస్సార్ లా నేస్తం ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి, డి.ఎల్.డి.ఓ కె.సి.హెచ్ అప్పారావు, న్యాయవాదులు తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోనికి వచ్చే యువ న్యాయవాదులకు వైయస్సార్ లా నేస్తం ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. యువ న్యాయవాదులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింతగా వృత్తిలో రాణించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లాలో వైయస్సార్ లా నేస్తం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 173 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 2023 నుండి మే 2023 వరకు నాలుగు నెలల కాలానికి 68 మందికి రూ. 5000/– చొప్పున రూ. 13.60 లక్షల రూపాయలను ఈరోజు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# జనం గళమే జనసేన ఆయుధం

- పోరాటమే శరణ్యం
- ఉభయగోదావరికి మాస్టర్‌ప్లాన్
- కేరళ తరహా పోర్టులు రావాలి
- జనసేన రావాలి - జగన్ పోవాలి







నరసాపురం – ప్రభాతవార్త : రాష్ట్రంలో అభివృద్ధి ముందడుగురావాలన్నా యువతకు ఉపాధి రావాలన్నా రాష్ట్రంలో నడుస్తున్న హింసాత్మక విధానం తొలగిపోవాలన్నా జనసేన అధికారంలోకి రావాలి జగన్ పోవాలని జనసేనపార్టీ అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. సోమవారం రాత్రి నరసాపురం అంబేద్కర్ సెంటర్లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. స్తానిక రాజకీయాలు అణచివేతను అవినీతిని ఆయన తూర్పారబెట్టారు. ఉభయగోదావరిజిల్లాల్లో జనసేన అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు ఇందుకు జనసేనకు మద్దత్తుగా నిలవాలన్నారు. అణచివేత పోవాలంటే పోరాటం తప్ప మరోమార్గంలేదని పోరాడడానికి కత్తులు కటారులు కాదని గొంతే శరణ్యమన్నారు. అదే జనసేన గళమన్నారు. ఇది నా ఒక్కడి గొంతు కాదని లక్షలాదిమంది గొంతని వైసిపి గమనించాలన్నారు. రాష్ట్రం కోసం ఏ త్యాగాలు చేయని జగన్ రాష్ట్రాన్ని మాత్రం ఆయన ఆయన మంత్రులు లూఠీచేస్తున్నారని విమర్శించారు. నాయకుడు బలంగావుంటే దేశం దశదిశ మారుతుందని కానీ జగన్ బటన్ నొక్కే విధానం వల్ల 60,70 శాతం మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రజలమీదే ఉన్నదన్నారు. ఇందుకోసం జనసేన కంకణం కట్టుకున్నదని స్పష్టంచేసారు. ఓటుకు రెండువేలు పడేస్తున్నాం కాబట్టి ఏదైనా చేస్తామంటే సరికాదన్నారు. జనం బావుండాలంటే జగన్ పోవాలని బిగ్గరగా అన్నారు. అభివృద్ధి జనసేనతోనే సాధ్యమని నొక్కి చెప్పారు. పసలదీవి గ్రామంలో 1400 ఓట్లతో గెలిచిన నేతను కాదని 350 ఓట్లు వచ్చిన వ్యక్తికి పెత్తనం ఇవ్వడం ప్రజాస్వామ్యమాని ప్రశ్నించారు. ఇలాంటి అరాచక విధానాలను పారద్రోలాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఎవరో ఒకరువేదో ఒకరోజు ప్రారంభించక తప్పదని ఇన్నేళ్ళ ప్రస్థానంలో జనసేనకు కూడా అనుభవాన్ని రంగరించుకున్నదన్నారు. ఈ అనుభవంతో రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్ద గలమన్నారు. ఉభయగోదావరిజిల్లాల్లో అభివృద్ధిని పలు విధాలుగా యోచిస్తున్నామని ఇందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాన్ని గుర్తించామని మత్స్య సంపదను బహు పరిశ్రమలను అభివృద్ధి చేస్తామన్నారు. ఉభయగోదావరిజిల్లాలు జనసేనకు గుండెకాయగా నిలవాలన్నారు. నరసాపురం మున్సిపల్ పరిపాలనలో జరుగుతున్న అవనీతి అవకతవకలను ఎండగట్టారు. నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్, చాగంటి మురళీకృష్ణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.







# అభయారణ్యంలో అడ్డగోలుగా చేపల పట్టుబడులు

- కోటి రూపాయిలు విలువైన చేపల పట్టివేత
- అడ్డుకోలేని అటవీ శాఖ అధికారులు





కైకలూరు, జూన్ 26 (ప్రభాత వార్త): కొల్లేరు అభయారణ్యంలో అక్రమంగా చేపల సాగుకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. యథేచ్ఛగా చేపలు సాగుచేసి పట్టపగలు చేపల ఎగుమతులు చేస్తున్నా అటవీ శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం వడ్లకూటి తిప్ప గ్రామంలో 120 ఎకరాల చెరువులో సోమవారం పట్టపగలు చేపల పట్టుబడులు సాగాయి. ఈ చేపల విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుంది. కొల్లేరు ఆపరేషన్ సమయంలో ఈ చెరువును ధ్వంసం చేశారు. గతంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగే ఈ అక్రమ తంతును ఇప్పుడు పెద్దల అండదండలతో బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. పట్టుబడికి ఏకంగా 5 లారీలను తీసుకువచ్చి దర్జాగా లోడింగ్ చేస్తున్నారు. ఇక్కడ నుంచి సుమారు రూ. 1.20కోట్ల విలువైన మత్స్య సంపదను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అడ్రస్ లేని అటవీ శాఖ అధికారులు... కొల్లేరు అభయారణ్యంలో చేపల చెరువులు తవ్వినా, సాగు చేపట్టినా చట్టరిత్యా నేరం. కొల్లేరును పరిరక్షించాల్సిన బాధ్యత అటవీ అధికారులపై ఉంది. కైకలూరు మండలంలో ఓ రేంజర్ స్థాయి అధికారి, 14 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఒక్క సోమవారమే వడ్లకూటితిప్ప గ్రామంలో పట్టపగలు బహిరంగంగా చేపల పట్టుబడి జరుగుతుంటే కనీసం ప్రశ్నించేందుకు సిబ్బంది రాకపోవడంపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

**నిరుపయోగంగా చెకోపోస్టు**

ఆలపాడు వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన చెక్పోస్టు నిరుపయోగంగా మారింది. చేపల మేతలతో లారీలు దూసుకుపోతున్నా అడ్డుకునే నాథుడే అక్కడ కరువయ్యాడు. అభయారణ్యంలో పట్టుకున్న చేపలను గుండుగొలను మీదుగా ఏలూరు తరలిస్తున్నారు. వడ్లకూటితిప్ప గ్రామం నుంచి ఆకివీడుకు చేపలు ఎగుమతి చేస్తున్నారు. అధికారులు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు. అక్రమ పట్టుబడులను అడ్డుకుంటాం : రేంజర్ కొల్లేరు గ్రామాల్లో అక్రమ చేపల పట్టుబడులను అడ్డుకుంటామని రేంజర్ శ్రీనివాస్ మీడియా కి చెప్పారు. తన దృష్టికి ఈ విషయం వచ్చిందని, సిబ్బందిని పంపి నిలుపుదల చేయిస్తానని తెలిపారు

# అభివృద్ధి చేసి చూపిస్తున్నాం....

-ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..
-ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి...
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జూన్ 26 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. భీమవరం మండలంలోని రాయలం, కొమరాడ గ్రామాలలో రూ 80 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ముందుగా 16 లక్షల 80 వేల రూపాయలతో నిర్మించిన రాయలం గ్రామంలో కొమరాడ వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నూకల కృష్ణాజి ఇంటి వరకు నిర్మాణం చేసిన సీసీ రోడ్ ను ప్రారంభించారు. అదే మాదిరిగా 24 లక్షల 25 వేల రూపాయలతో నిర్మించిన రాయలం గ్రామంలో కొమరాడ వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి బి సందీప్ ఇంటి వరకు, కొమరాడ వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు నుండి కే వరలక్ష్మి ఇంటి వరకు నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం 20 లక్షల రూపాయలతో "గడపగడపకు మన ప్రభుత్వం" నిధులతో హరిజన పేటలో వివిధ ప్రదేశాల్లో నూతనంగా నిర్మాణం చేసిన 2 సీసీ రోడ్లను ప్రారంభించారు. తదనంతరం 20 లక్షల రూపాయలతో గడపగడపకు మన ప్రభుత్వం" నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన 3 సిసి రోడ్లను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ప్రణాళిక బద్ధంగా భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో క్షేత్రస్థాయిలో ప్రజల కోరిక మేరకు, వారి సూచన మేరకు సిసి రోడ్లను నిర్మించడం జరిగిందని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఇంకా ఎక్కడైనా సిసి రోడ్లు గాని, డ్రైనేజీ సౌకర్యాలు గాని నిర్మించాల్సి ఉంటే ఆ ప్రాంత ప్రజలు ఆ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేశారని, ఈ నాలుగేళ్ల పరిపాలనలో 98 శాతానికి పైగా హామీలను అమలు చేసి ప్రజల గుండెల్లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని ఆయన స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు 600 పైగానే హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని ఆ ఫలితంగా 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి 23 సీట్లకే పరిమితం చేశారని గుర్తు చేశారు. 2019 ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పాలనపై నమ్మకం ఉంచి రాజకీయ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 151 సీట్లను కట్టబెట్టారని అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ పార్టీకి 175 సీట్లకు గాను 175 సీట్లను కచ్చితంగా కట్టబెడతారని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని, విద్య కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్ల కాలంలో 60 వేల కోట్లకు పైగానే నిధులు ఖర్చు చేశారని అన్నారు. ప్రతి కుటుంబంలో కూడా విద్యావంతులు ఉండాలని, వారి భవిష్యత్తు బంగారు బాటగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేశారని, కాబట్టి ప్రతి విద్యార్థి కూడా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు.

**పెద్ద మనను చాటుకున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాన్...**

భీమవరం మండలం రాయలం ,కొమరాడ గ్రామాలలో 80 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తన పెద్ద మనసును మరోసారి చాటుకున్నారు. రాయలం గ్రామంలో సిసి రోడ్డు ను ప్రారంభించిన ఆయన శిలా ఫలకాలను విద్యార్థుల చేత, వాలంటీర్లు చేత ఆవిష్కరింపజేసారు. అనంతరం కొమరాడ గ్రామంలో మహిళల చేత రోడ్ల ను ప్రారంభింపజేశారు.

# కుష్టును తొలి దశలో గుర్తించాలి...

లింగపాలెం ప్రభాతవార్త జూన్ 26 : కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా త్వరితగతిన వ్యాధిని నయం చేయవచ్చునని ఆరోగ్య విస్తరణ అధికారి అబ్రార్ హుస్సేన్ పేర్కొన్నారు.సోమవారం నుండి జూలై 16వ తేదీ వరకు కుష్టు వ్యాధి గుర్తించడంపై జరుగుతున్న సర్వేను ప్రగడవరంలో వెలగలపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్పర్శ లేని రాగీ రంగు మచ్చలు ,కనుబొమ్మలు కనురెప్పలకు వెంట్రుకలు రాలిపోవడం ,చెవి తమ్మలు వాచి ఉండడం ,కాళ్లు చేతులు స్పర్శ కోల్పోవడం, వేళ్ళు వంకర తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలి అని



సూచించారు.కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అరుణ అవ్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పాల గుట్టు రట్టు...

లింగపాలెం ప్రభాత వార్త జూన్ 26...లింగపాలెం మండలం మల్లేశ్వరంలో కల్తీ పాల రాకెట్ పట్టుకున్న చింతలపూడి సిఐ మల్లేశ్వరరావు, ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు.. పోలీసులు వివరాలు ప్రకారం మాదాసు జయరాజు అనే వ్యక్తి కల్తీ పాలు తయారు చేస్తూ పిల్లల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు పక్కా ప్రణాళికతో పట్టుకున్నారు..మెట్ట మండలాల్లో కల్తీ పాల తయారీదారులను పట్టుకుంటున్న చింతలపూడి సిఐ మల్లేశ్వరరావు ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు లను అభినందిస్తున్న నియోజకవర్గ ప్రజలు. గతంలో లింగపాలెం మండలం పాశ్చానగరంలో కల్తీ పాల ముఠాను పట్టుకున్నారు..



# పోలవరం లో జరిగే బెహిరంగ సభకు
## చింతలపూడి నుండి బయలుదేరిన సిపిఐ నాయకులు

చింతలపూడి ప్రభాతవార్త జూన్ 26..... పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో పోలవరంలో జరుగుతున్న బహిరంగ సభకు చింతలపూడి మండలం నుంచి బయలుదేరుతున్న సిపిఐ నాయకులు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మండల యూనిట్ గా ఇవ్వాలని పరిహారం ఇచ్చిన తర్వాతే నిర్వాసిత కాలనీలకు తరలించాలని కోరారు పోలవరం సభకు సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పుల్లూరి సోమశేఖర్ తొర్లపాటి బాబు మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ ఎస్కే మస్తాన్ లాజరు తదితరులు వెళ్లడం జరిగింది



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి...

చింతలపూడి ప్రభాత వార్త జూన్ 26.... ప్రపంచ మాద క ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతలపూడిలో ర్యాలీ చేపట్టారు. చింతలపూడి న్యాయస్థాన జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు. సబ్ ఇన్స్పెక్టర్.డి. హరికృష్ణ. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్. సుంకర సాయి స్వరూప్.లు ర్యాలీలో పాల్గొని మాదక ద్రవ్యాలు సేవించడం వలన వచ్చు దుష్పరిణామాల గురించి వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని. జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు తెలిపారు.




# ఆంజనేయులు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐజేయు స్టీరింగ్ కమిటి సభ్యులు, ఏపీయుడబ్ల్యుజే రాష్ట్ర గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు విశేష కృషి చేశారని, ఆయన ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డివి.భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శులు డివిఎల్ఎన్.స్వామి, కఠారి సాయిబాబా పేర్కొన్నారు. ఆంజనేయులు ఆకస్మిక మృతికి సోమవారం ఘన నివాళులర్పించారు. ఆంజనేయులు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని వార్త ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కేశిరాజు వెంకటరమణరావు నివాళులర్పించారు.



# యోగాసన లెవెల్ టు జడ్జిగా సానేపు వెంకట సుబ్బారావు

నిడదవోలు జూన్ 26 (ప్రభాతవార్త): ఒంగోలులో జరిగిన న్యాయ నిర్ణేతల అర్హతల పరీక్షలలో యోగాసన లెవెల్ టు జడ్జిగా ఉత్తీర్ణులై అధికారికంగా అర్హత పత్రాలు పొందినట్లు నిడదవోలుకు చెందిన యోగా గురువు సానెపు వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. నిడదవోలులో ఆయన వివరాలను వెల్లడించారు. యోగాసన స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐ వై ఎస్ ఎఫ్) అనుబంధ సంస్థ యోగాసనా స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఈనెల 23 నుండి 25 వరకు ఒంగోలులో నిర్వహించిన యోగాసన ఓరియంటేషన్ ప్రోగ్రాము మరియు పరీక్షల యందు తాను ఉత్తీర్ణతను సాధించినట్లు ఆయన తెలిపారు. యోగాసన న్యాయ నిర్ణీత లెవెల్ టు పరీక్షలు యందు ఉత్తీర్ణతను పొంది యోగాసన స్పోర్ట్స్ అథారిటీస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక కమిటీ సభ్యులు మరియు అతిథుల సమక్షంలో అధికారికంగా యోగాసనా లెవెల్ టు జడ్జిగా సర్టిఫికేట్ అందుకున్నట్లు ఆయన తెలిపా రు. యోగా గురువు సానెపు వెంకట సుబ్బారావు ను ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, రోటరీ క్లబ్ సభ్యులు యోగ మిత్ర మండలి సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# పోడూరు ఎంఈఓ గా గాదె వెంకట సూర్యనారాయణ

పోడూరు, జూన్ 26, ప్రభాత వార్త : పోడూరు మండల విద్యాధికారిగా గాదె వెంకట సూర్యనారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం మాజీ మంత్రివర్యులు,జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పకుచ్ఛ%శీ% అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విధానంలో ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలతో ప్రతి విద్యార్థి ఉన్నతా స్థాయికి వెళ్లే లాగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం తూర్పు పాలెం ప్రాథమిక ఉన్నతపాఠశాలలో హెడ్ మాస్టర్ గా పని చేసి పదోన్నతి లో భాగంగా ఎంఈఓ గా ఉ ఒడడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం



లో జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, ఆచంట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పరోగతి, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, నిర్వాసితుల సమస్యలు తదితర అంశాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి వద్ద ప్రస్తావించారు. ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందజేసిన సీఎం జగన్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సీఎంజగన్మోహన్‌రెడ్డి భరోసానిచ్చారని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.

# రైతు బాగుంటేనే రాజ్యం సుభీక్షం




నిడమర్రు, జూన్ 26, ప్రభాతవార్త : రైతు బాగుంటేనే రాజ్యం సుభీక్షంగా ఉంటుందని భావించే వ్యక్తి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. సోమవారం అమరావతిలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ రైతే రాజు అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. రైతు తలెత్తుకుని జీవించే దిశగా రైతు సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దివంగత నేత వైఎస్సార్ ఆలోచనలు, ఆశయాలకు కార్యరూపాన్నిచ్చిశ్రీన రైతు పక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుత సీజన్‌లో ఆశాజనకంగా సాధారణ వర్షపాతం కంటే అధికంగా నమోదవుతుందన్నారు. దీంతో రైతులు అందరూ కూడా ఉత్సాహంగా సాగుబడిలో నిమగ్నమయ్యారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి దర్శించుకున్న పొత్తూరి రామరాజు



మొగల్తూరు జూన్ 26 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం లోని ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం దర్శించుకున్న నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆలయ ఈవో మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి వెంట నరసాపురం తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శివన్నారాయణ, గుబ్బల నాగరాజు, వాతాడ ఉ మా, కొప్పాడ రవి, కొల్లు పెద్దిరాజు, పెండ్లి శ్రీనివాస్, హేమంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నరు

# చోరీ సొత్తు స్వాధీనం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని శ్రీనివాసపురం రోడ్డులో జరిగిన దొంగతనంలో, బుట్టాయగూడెం రోడ్డులో జరిగిన మోటారు సైకిల్ దొంగతనాల కేసుల్లో సీసీ టీవీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి, సోమవారం అరెస్టు చేశామని సీఐ పి.రాజేష్ విలేఖర్లకు తెలిపారు. బుట్టాయగూడెం మండలం రెడ్డిగూడెంకు చెందిన లక్కోజు దుర్గారావు ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో నివసిస్తున్నాడని తెలిపారు. అతని వద్ద నుంచి సుమారు రూ.3.50లక్షలు విలువ గల మెడికల్ టెస్టులు చేసే మిషన్, డెల్ కంపెనీ మానిటర్, కీబోర్డు, హెూండా నియో మోటారు సైకిల్ స్వాధీనపర్చుకున్నామని వివరించారు. ఈ రెండు చోరీల మొత్తం రూ.4.99లక్షలుగా పేర్కొన్నారు. ఈ రెండు కేసులను ఎస్సై ఎం.సాగర్‌బాబు, సర్కిల్ ఐడీ పార్టీ సిబ్బంది ఏఎస్సై నందూరి వెంకట సంపత్‌కుమార్, హెచ్‌సీ ఎన్.రాజేంద్రప్రసాద్, పీసీ కే.సత్యనారాయణలను సీఐ రాజేష్ అభినందించారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలపై జంగారెడ్డిగూడెం ఎస్‌డీపీవో ఎం.ధనుంజయుడు ఆధ్వర్యంలో ఈ కేసులను దర్యాప్తు చేశామనిసీఐ రాజేష్ తెలిపారు.

## నిడదవోలు టౌన్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ నిర్వహించిన డి.ఎస్.పి



నిడదవోలు జూన్ 26 (ప్రభాతవార్త) : నిడదవోలు టౌన్ పోలీస్ స్టేషన్ ను కొవ్వూరు డిఎస్పి విఎస్ఎన్ వర్మ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు సి డి ఫైల్స్ తనిఖీ నిర్వహించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్ , నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ వార్షిక తనిఖీల భాగంగా మహిళపైన, బాలికల పై జరిగే దాడులు వేధింపులపై తొందరగా స్పందించాలని, మరియు ట్రాఫిక్ నియంత్రణ గురించి పలు సూచనలు చేశారు. సిబ్బంది నిబద్ధతతో విధి నిర్వహణ లో పనిచేయాలని సూచించారు . నైట్ బీట్లు అదుపు చేసేందుకు టాపిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు.ఈ వార్షిక తనికెల్లో భాగంగా నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ నిడదవోలు ఎస్సై మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలను నివారించాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : భద్రత ఉపకరణాలను ఉపయోగించి విద్యుత్ ప్రమాదాలను నివారించాలని విద్యుత్ శాఖ డీఈఈ పి.రాధాకృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెంలోని ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయం వద్ద సోమవారం డైరెక్టర్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ అండ్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ (ఏపీ) వారి ఆదేశాల మేరకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు, సిబ్బందిలో అవగాహన పెంపొందించడానికి సదస్సు నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు, రైతులు, వాణిజ్యసముదాయాలు, పరిశ్రమల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై ఆయన వివరించారు. విద్యుత్ శాఖ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన



జాగ్రత్తలపై నినాదాలు చేయించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ సుబ్బారావు, ఏఈ సునీత తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్‌కు పురస్కారాలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ 2022-23 సేవా సంవత్సరంలో చేసిన కృషికి గుర్తింపుగా రోటరీ జిల్లా గవర్నర్ విశ్వనాథం భాస్కర రామ్ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకొంది. దాకరాపు కృష్ణకు బెస్ట్ ప్రెసిడెంట్, ఊడా రాంగోపాల్ (గోపీ)కి బెస్ట్ కార్యదర్శి పురస్కారాలతో పాటు తల్లీబిడ్డా సంక్షేమం, నీరు, పరిశుభ్రత, బాలికా విద్యాప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, రోటరీ పబ్లిక్ ఇమేజ్, విద్య, అక్షరాస్యత, రోటరీ నాయకత్వ వ్యాప్తి తదితర అంశాలను కలపుకుని మొత్తం 12 పురస్కారాలు ఆదివారం సాయంత్రం అందుకున్నారు. రోటరీ విజయనగరం సౌజన్యంతో విజయనగరం ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన రోటరీ జిల్లా3020 పురస్కారాల ప్రదాన కార్యక్రమం అంబరంలో జిల్లా అవార్డు చైర్మన్ డాక్టర్ ఎం.పద్మకుమారి ఆధ్వర్యంలో గవర్నర్ భాస్కర రామ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాకారపు కృష్ణ స్ఫూర్తివంతమైన నాయకత్వంలో జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ మూడేళ్లుగా వరుసగా సేవా రంగంలో తనదైన స్ఫూర్తి సమాజానికి అందించిందని, 2022-23 సేవా సంవత్సరంలో చేసిన సేవలు ఆదర్శంగా నిలిచాయని, సమాజానికి రోటరీ సేవలను మరింత దగ్గరగా తీసుకెళ్లిన దాకారపు కృష్ణ నాయకత్వానిదని



ప్రశంసించారు. కార్యదర్శి ఊడా రాంగోపాల్ సమన్వయంతో క్లబ్ సభ్యులకు, సమాజానికి మధ్య వారధిగా నిలిచి అందించిన సేవలను ప్రత్యేకంగా గవర్నర్ అభినందించారు. పురస్కార గ్రహీతలు దాకారపు కృష్ణ, ఊడా గోపీలను సోమవారం జంగారెడ్డిగూడెంలో పలువురు క్లబ్ సభ్యులు, చార్టర్ సభ్యులు, దాతలు,స్నేహితులు అభినందించారు.

# కాళీపట్నంలో సంత్ నిరంకారి మండలి సేవలు అభినందనీయం: జడ్పిటిసి తిరుమాని

మొగల్తూరు జూన్ 26 ప్రభాతవార్త : సంత్ నిరంకారి మండలి కాళీపట్నం భీమవరం శాఖ సభ్యులు పేదలకు చేస్తున్న విశిష్ట సేవలు అభినందనీయులు అని మొగల్తూరు మండల జడ్పిటిసి తిరుమాని డబాపూజీ అన్నారు. ఆదివారం మొగల్తూరు మండలం కాళీపట్నం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సంత్ నిరంకారి మండలి కాళీపట్నం భీమవరం శాఖ సభ్యులు ఆధ్వర్యంలో లైన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆర్గనైజర్స్ కె వి వి. ప్రసాద్ రాజు, కే నరసింహ రాజులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి116 నిరుపేద కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి అమూల్యమైన సలహాలు సూచనలు అందించి 46 మందికి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లో ఏర్పాటు చేయడం, 38 మంది కంటి రోగులకు ఉచితంగా కళ్ళజోళ్ళు సరఫరా చేయడం అభినందనీయమని తెలిపారు. మారుమూల గ్రామమైన కాళీ పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం కాళీపట్నం తూర్పు పడమర పాతపాడు జగన్నాధపురం ఐదు గ్రామాలకు చెందిన కంటి రోగులకు ఎంతగానో ఉపయోగపడిందని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ ప్రాంతంలో సంత్ నిరంకారీ మండలి భీమవరం కాళీపట్నం శాఖ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిరుపేదలకు అందించేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాళీపట్నం పడమర గ్రామ సర్పంచ్ కౌవురు సావిత్రి ఆదినారాయణ, కాళీపట్నం బ్యాంకు అధ్యక్షులు దొంగ నాగముని, మొగల్తూరు మండలం వైస్ ఎంపీపీ టు కౌవురు సీతామాలక్ష్మి సుబ్రహ్మణ్యం, మొగల్తూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి కౌవురు సత్యనారాయణ,కాళీపట్నం పడమర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. శిబిరం నకు వచ్చిన ముఖ్య అతిథులకు ఆహ్వానితులకు కాళీపట్నం సంత్ నిరంకారి మండల సభ్యులు కోడి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. శిబిరం ద్వారా కంటి ఆపరేషన్లు చేయించుకునే వారిని గుర్తించిపాలకొల్లు లైన్స్ ఐ కంటి ఆసుపత్రి నందు చికిత్స చేసేందుకు నిర్ధారించారు.

# రోడ్డు సమస్య పరిష్కారం కై సంతకాల సేకరణ- అధికారులకు సమర్పణ

మైదుకూరు జూన్ 26 ప్రభాతవార్త : మైదుకూరు మున్సిపాలిటి పరిధిలోని నాలుగు గ్రామాల సమస్య అయినటువంటి ఎన్ హెచ్ ఐ ఏ. రహదారి నంద్యాల రోడ్డు శ్రీనగరం వద్ద అండర్ పాస్ రోడ్ క్రాస్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమం నుండి రైతు సేవా సమితి వెనకడుగు వేయమని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఎవి. రమణ పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా నాలుగు గ్రామాలైన శ్రీనగరం, మామిళ్ళపల్లి, కొత్తపల్లి, వెంకటాపురం, గ్రామాలలోని రైతులు, ప్రజలతో రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి సంతకాల నమోదు పత్రాలను గ్రామాల రైతులతో కలిసి సోమవారం కడపలోని ఎన్ హెచ్ ఐ ఏ జిల్లా ప్రధాన కార్యాలయంలో గ్రామాల ప్రతినిధులతో కలిసి రైతు సేవాసమితి జిల్లా నాయకత్వం జిల్లా అధికారి రఫీ కి అందజేస్తూ సమస్యను త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు యం.



నాగరాజు, గ్రామాల ప్రతినిధులు, జి. రాఘవ, ఆవుల. పోతులూరయ్య, గోశెట్టి. రామ్మూర్తి, న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు గుజ్జుల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి....
## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం జూన్ 26 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ చైర్మన్ గా ప్రజలకు విశిష్ట సేవలు అందించి ప్రజల్లో, ప్రభుత్వంలో మంచి పేరు తెచ్చుకోవాలని నూతనంగా జిల్లా పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గంటా పద్మశ్రీకి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. సోమవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆమెను అభినందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని, తద్వారా రాజకీయంగా ఉన్నత శిఖరాలకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేందుకు నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని, రాజకీయంగా కూడా ప్రతి వర్గానికి ప్రాధాన్యత కల్పించారని



అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంపీపీ ఛాంబర్ అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ ఎస్ రాజు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు వినియోగిస్తే భవిష్యత్ అంధకారం - కైకలూరు టౌన్ సిఐ రఘు

కైకలూరు,జూన్ 26 (ప్రభాతవార్త) మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని కైకలూరు పట్టణ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు తెలిపారు.సోమవారం ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, డిఎస్పి శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై కైకలూరు పట్టణ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు ,కైకలూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాంబాబు , ఎస్ఐ లు మరియు వారి యొక్క సిబ్బంది తో కలిసి కైకలూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా కైకలూరు సిఐ లు మాట్లాడుతూ దేశానికి వెన్నుపూస అయినా యువతను నిర్వీర్యం చేయాలని విదేశీయ కుట్ర మూలంగా మత్తు పదార్థాల అక్రమ రవాణా చేస్తూ యువతను మత్తు పదార్థాలకు అలవాటు పడేలాగా చేస్తున్నారని,విద్యార్థి దశ నుండే విద్యార్థిని విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి అవగాహనను కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై పాఠశాలల్లోనూ మరియు కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను సేవించిన లేదా అమ్మిన అటువంటి వారి యొక్క వివరాలను దగ్గరలో ఉన్న పోలీస్ వారికి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు సమాచారం తెలియజేసిన వేళల సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యముగా ఉ ంచుతామని వివరించారు.మత్తు పదార్థాల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి




సహకరించాలని కోరారు.ప్రథమంగా కైకలూరు టౌన్ ప్రాంతంలో మత్తుపదార్థాల నివారణ కొరకు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పోలీస్ సిబ్బంది స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందితో ర్యాలీగా వెళ్లారు.అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని విద్యార్థులతో సిఐ రఘు ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి లు కైకలూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రఘునంద రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి బీజేపీ ఒక శనిగ్రహం

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసీరెడ్డి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రానికి బీజేపీ శనిగ్రహంలా, వైసీపీ, టీడీపీలు రాహు,కేతువుల్లా దాపురించాయని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మరలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన చారిత్రక ఆవశ్యకత ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసీరెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు కార్యాలయం వద్ద సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం,మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని విమర్శించారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందని దుయ్యబట్టారు. దుగరాజపట్నం ఓడరేవు ఊసే లేదన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదాకలిచ్చిందన్నారు. పోలవరం ప్రశ్నార్థకమైందన్నారు. విశాఖ రైల్వే జోన్ ప్రసక్తే లేదన్నారు. విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల ఊసే లేదన్నారు.. ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీక అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెడుతోందన్నారు. ఆంధ్రాబ్యాంకును కాలగర్భంలో కలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. బీజేపీ దేశాన్ని అమ్మకానికి పెట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వే స్టేషన్లను అమ్మేస్తోందన్నారు. దేశంలో నిరుద్యోగం నానాటికి పెరిగిపోతోందన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు. బీజేపీ కక్ష రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ప్రజలకు అచ్చేదిన్ బదులు, చచ్చేదిన్‌లు దాపురించాయని వ్యంగ్యంగా పేర్కొన్నారు. సబ్ కా వికాస్ సబ్ కా వినాష్ జరుగుతుందన్నారు.

**ప్రాంతీయ పార్టీలకు ప్రత్యేక హోదా తెచ్చే శక్తే లేదు :**

రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చే శక్తి, ఇచ్చే శక్తి లేదన్నారు. బీజేపీ చేతిలో ఇవి కీలు బొమ్మల కబాళీలుగా ఉన్నాయన్నారు. బీ అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అన్నట్లుగా ఈ పార్టీలు తయారయ్యాయన్నారు. అందువల్ల దుష్ట చతుష్టాయ



పార్టీలైన బీజేపీ, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తులసీరెడ్డి ధీమా వ్యకత&ం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయలేదని జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించారు. ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు తులసీరెడ్డిని ఘనంగా సన్మానించారు.

# విద్యుత్ భద్రతా వారోత్సవాలు

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవ ల సందర్భం గా తుర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ తణుకు సబ్ డివిజన్ ఆఫీస్ వద్ద క్షేత్ర స్థాయి సిబ్బందికి,వినియోగదారులకి అందరికీ విద్యుత్ భద్రత పై అవగాహన కల్పించారు.ట్రాన్స్కో డిప్యూటీ డీఈ సీహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ విధ్యుత్ ను పొదుపుగా అవసరమైన మేరకే వినియోగించాలని కోరారు .విద్యుత్ పరికరాలు నాణ్యమైనవై ఉండాలని వాడకం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలనికోరారు .

# జగనన్న సురక్ష పథకం పై ఇంటింటా సర్వే

.అత్తిలి – ప్రభాత వార్త : జగనన్న సురక్ష పథకం పై సచివాలయ సిబ్బంది , గ్రామ కార్యదర్శులు ఇంటింటా సర్వే చేయాలని అత్తిలి ఎంపిడిఓ వివి ఎస్ రామారావు అన్నారు .జులై 1 నుండి వాలంటీర్లు , సచివాలయ సిబ్బంది మండల టీం కంటే ముందుగానే సర్వే చేయాలనీ కోరారు .అర్హత ఉండి సర్టిఫికెట్ పొందని వారివివరాలు నమోదు చేయాలనీ కోరారు .వివిధ ధ్రువీకరణ పత్రాలు వివిధ సేవలకు సంబందించిన వివరాలు హెల్ప్ డిస్కు ఏర్పాటుచేసుకోవాలని కోరారు .సచివాలయ పరిధిలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలనీ కోరారు .

# జగనన్న సురక్ష పథకం పై శిక్షణ

అత్తిలి – ప్రభాత వార్త :జగనన్న సురక్ష పథకం పై శిక్షణ కార్యక్రమంలో భాగంగా అత్తిలి సచివాలయం – 3 పరిధిలో గల సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ , అత్తిలి పట్టణ అధ్యక్షులు పోలినాటి చంద్రరావు , జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పెన్మత్స రామరాజు ,మండల సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , ఎం ఎల్ ఓ వెలగల విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ సోషల్ మీడియా విభాగం జిల్లా కోకన్వీనర్ బుడితి సుజన్ కుమార్ పాల్గొన్నారు.

# అలరించిన మాధకద్రవ్యాల వ్యతిరేక ర్యాలి

భీమవరం జూన్ 26 ప్రభాతవార్త : మాదకద్రవ్యాల నిరోధకానికి కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ 'మత్తుపదార్థాలు – మాదకద్రవ్యాల వినియోగం- అక్రమ రవాణా' వ్యతిరేక దినోత్సవం సందర్భముగా స్థానిక జువ్వలపాలెం రోడ్డులోని బార్కస్ హోటల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్ పి.ప్రశాంతి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జీవితం ఆనందమయం కావాలంటే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. దేశ భవితకు ఆయువుపట్టుగా, బలమైన శక్తిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటోందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువతకు వినాశనకరంగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల చెరిగిన కలలు, విచ్ఛిన్నమైన కుటుంబాలు, ఆనందకరమైన జీవితానికి అవరోధంగా మారతాయి అని ఆమె అన్నారు. అందుకే ఈ నెల 26వ తేదీన ప్రపంచ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం' సందర్భంగా డ్రగ్స్ నివారిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆలోచన చేయాలని ఆమె సూచించారు. మాదకద్రవ్యాల వాడకం ఒక ప్రమాదకరమైన వ్యసనం. మానవ శరీరానికి మిక్కిలి హానికలిగించే పదార్థాలు తీసుకోవడంవల్ల ఆరోగ్యం, ఆనందం రెంటిని కోల్పోతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత గుర్తెరిగి ఉండాలన్నారు. తెలియని వారికి అవగాహన కల్పించడంతోపాటు, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం చేసినట్లు చూస్తే వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియపరచి డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వానికి సహకరించడం చేయాలని ఆమె సూచించారు. ఈ మత్తు పదార్థాలు మానవుని మెదడుపై నేరుగా ప్రభావం చూపుతుందన్నారు. దీని వలన విచక్షణ కోల్పోతున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ యువతకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ, నిషేధిత మత్తుపదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల



మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని తెలిపారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి, నాటు సారా లాంటి మత్తు పదార్థాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో ఆలోచనా శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారన్నారు. కొందరు యువతని కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అలాంటి చెడు దారుల్లో ఉండక సరైన మార్గంలో నడుచుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, సమాచారం ఉన్నచోట్ల తనిఖీలు చేసి నిందితులను అరెస్టు చేసి కేసులు పెడుతున్నామని ఆయన అన్నారు. జిల్లాలో చాలావరకు డ్రగ్స్ వినియోగాన్ని కంట్రోల్ చేయగలిగామని ఆయన వివరించారు. ర్యాలీ కార్యక్రమంలో ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్పి ఎ.టి.వి రవికుమార్, డి.ఎం & హెచ్ ఓ డి. మహేశ్వరరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ చెరుకువాడ రంగ సాయి, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు పై దాడి

ఆగిరిపల్లి జూన్ 26 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం సుబ్రమట్ల లో నిర్వహిస్తున్న కోడిపందాలపై సోమవారం ఆగిరిపల్లి ఎస్సై చంటిబాబు ఆధ్వర్యంలో దాడి నిర్వహించారు. ఈ దాడిలో 13 మంది వ్యక్తులను, 5430 రూపాయలు నగదు, ఒక కోడి, నాలుగు కత్తులు, 12 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ చంటిబాబు కేసు నమోదు చేశారు.

# సీడ్ కార్యక్రమం పై విద్యార్థులకు శిక్షణ

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త :తణుకు ఎకెటిపి ఉన్నత పాఠశాలలో స్పందన ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఎస్ ఐ ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు తాళాబత్తుల రామకృష్ణ సీడ్ కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు .మరో ఉపాధ్యక్షుడు పెద్దపాటి గోపాల కృష్ణ ప్రసాద్ సీడ్ నైపుణ్యాలు , విద్యా నైపుణ్యాలు వివరించారు .ఎస్ ఐ ఈ ఎఫ్ కార్యదర్శి యర్రా కాశీ విశ్వనాధం , అక్కింశెట్టి రాంబాబు కందికుప్ప కాశీవిశ్వనాధం 8,9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు .




# పోలవరం నిర్వాసితులకు పునరావాసం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం..

- పోలవరం ప్రాజెక్టు భద్రతపై అంతర్జాతీయ నిపుణులతో పరిశీలన చేయించాలి..
- పునరావాసం కల్పించకపోతే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు హెచ్చరిక



వేలేరుపాడు జూన్ 26 ప్రభాతవార్త :పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై సిపిఎం చేపట్టిన పోరుకేక మహా పాదయాత్ర వేలేరుపాడు మండలం రుద్రంకోట వద్ద జిల్లాలో ప్రవేశించింది. ఈనెల 20న ఎటపాక మండలం నెల్లిపాకలో ప్రారంభమైన మహా పాదయాత్ర ఈరోజు కూనవరం వద్ద గోదావరిలో లాంచీలపై పాదయాత్ర బృందం రుద్రం కోట చేరుకుంది. ఈ మహా పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం లభించింది. పాదయాత్ర బృంద నాయకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వర్లు ఇతర నాయకులకు వందలాది మంది సిపిఎం కార్యకర్తలు, నిర్వాసితులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాదయాత్రకు మద్దతు ప్రకటించాయి. అనంతరం రుద్రం కోట గ్రామ సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య వారి జీవన్మరణ సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయాత్ర చేపట్టామని అందరూ పార్టీలకు అతీతంగా మద్దతు ప్రకటించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన పాదయాత్రలో తమ పరిశీలనలో ఇంటికో గాధ ఊరుకో బాధ అన్నట్లుగా నిర్వాసితుల పరిస్థితి ఉందని వివరించారు. 2021 లో నోటిఫికేషన్ లో ఇచ్చిన గ్రామాలు ఇప్పుడు ముంపులో లేవని చెప్పడం దారుణమని విమర్శించారు.ఊర్లే లేకుండా ముంపులో ఉన్నాయని చూపుడు విడ్డూరంగా ఉందన్నారు. కాంటూరు లెక్కలు తప్పుడు తడకలుగా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వాసితుల పునరావాసానికి నిధులు ఇవ్వడం లేదని చెప్పారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం నిర్వాసితుల పునరావాస ప్యాకేజీకి సంబంధించిన నిధులను కేంద్రం బిజెపి ప్రభుత్వంపై పోరాడి సాధించడంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి భూ నష్టపరిహారం రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. ఆర్ అండ్ ఆర్ రూ.6 లక్షల 50వేలు కాదు రూ.10 లక్షల 50 వేలు ఇస్తామని చెప్పి పదిమందికి కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ముంపు గ్రామాలకు ప్రాధాన్యత అనేది నాటకమని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఆపేస్తే విద్య, వైద్యం నిర్వాసితులకు ఏవిధంగా అందుతాయని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పునరావాసం, పునర్నిర్మాణం కల్పించాలన్నారు. నిర్వాసితులను గోదావరి వరదల నుండి రక్షించడానికి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని హెచ్చరించారు.



మండల యూనిట్ గా పరిహారం ఇవ్వాలి.. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ మండల యూనిట్ గా గుర్తించి నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని కోరారు. గత ఏడాది ముంపు గ్రామాలను కలపాలని కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో దీక్షలు చేస్తే 13 గ్రామాలను కలిపామని చెప్పి రెండు నెలల తర్వాత ముంపులో లేవంటూ నిర్వాసితులను మోసగిస్తున్నారని విమర్శించారు. ఏ బి సి బ్లాకులతో సంబంధం లేకుండా గత ఏడాది గోదావరి వరదల్లో మునిగిన గ్రామాలకు పరిహారం ఇవ్వాలని కోరారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన మండల అధ్యక్షులు గణేశు ల ఆదినారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై సిపిఎం చేపట్టిన మహా పాదయాత్ర అభినందనీయమని చెప్పారు. తమ పార్టీల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. సిఐటియు వేలేరుపాడు మండల కమిటీ తరఫున పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాధం,వి.వెంకటేశ్వర్లు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, సిపిఎం వేలేరుపాడు మండలం నాయకులు మడివి దుర్గారావు, సిపిఎం కార్యకర్తలు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్ర బృందం వేలేరుపాడు వసంత వాడ గ్రామాల మీదగా కుక్కునూరు మండలంలో కీ ప్రవేశించినారు సోమవారం రాత్రికి దాచరం లో విశ్రాంతి తీసుకొని మంగళవారం పాదయాత్ర బృందం కుక్కునూరు చేరుకొని అక్కడ నుంచి కొర్లకుంట ఇసుకపాడు లంకలాపల్లి నుంచి జీలుగుమిల్లి మండలంలో కీ వెళ్లనుంది

# వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర.



ఆగిరిపల్లి జూన్ 26 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఈనెల 28 న శ్రీ జగన్నాథ రథయాత్ర నూజివీడు పట్టణంలో జరుగునని దేవస్థానం వారు తెలియజేశారు. రథయాత్ర మధ్యాహ్నం రెండు గంటలకు జగన్నాథ, బలదేవ ,సుభద్ర లు రథం మీదకు వేంచేయుట స్వామివారికి ధూప ,దీప, నైవేద్యాలు సమర్పణ స్వామీజీ ముఖ్య అతిథుల ప్రసంగము బంగారు చీపురుతో జగన్నాథుని రథం ముందు శుభ్రం చేయుట సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు నగర వీధులలో రథయాత్ర జరుగునని తెలిపారు. 7:30 కు స్వామివారికి ఐదు రకముల హారతులు 108 రకాల వంటకములతో మహా నైవేద్య సమర్పణ దాతలకు , సహాయకులకు సన్మాన కార్యక్రమం సాంస్కృతి కార్యక్రమములు అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగునని తెలిపారు.

# గోతుల మయమైన రోడ్డు-పట్టించుకోని అధికారులు





ఆగిరిపల్లి జూన్ 26 ప్రభాతవార్త.: మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో స్థానిక పెద్ద కోటాయం దగ్గర నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు రోడ్లు గోతుల మయమై ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయానికి నూజివీడు పరిసర ప్రాంతాల నుండి విమానాశ్రయానికి వెళ్లాలంటేఈ మార్గము గుండా నే వెళ్లాలి. వర్షం పడితే ఈ రోడ్ లో నీరు నిలిచి వాహనాలు వచ్చే సమయంలో పాదచా రులపై నీళ్లు పడటం కూడా జరుగుతుంది. వాహనాలు స్పీడ్ గా వెళితే పక్కనున్న షాపుల్లో కి బురద నీరు పడి షాపులు యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ఈ గోతిలో ప్రయాణించాలి కష్టంగా ఉందని పలువురంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేసి డ్రైనేజీ కూడా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

# జాతీయ వాలీబాల్ జట్టుకి ఎస్ వి కె పి జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక...


పెనుగొండ జూన్ 26 ప్రభాత వార్త: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరం ఏ టి గ్రూపు చదువుచున్న కఠారి పవన్ కుమార్, అండర్ 19 విభాగంలో మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన జాతీయ వాలీబాల్ పోటీలలో జాతీయ జట్టు కి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కొల్లి వేంకటరామ సూర్యనారాయణ తెలిపారు. గత సంవత్సరం రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఎంపికై, రాష్ట్ర స్థాయి లో నిర్వహించిన పోటీలలో మూడవ స్థానం పొందినట్టు ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భగా విద్యార్థి పవన్ కుమార్ ని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు పితాని సూర్యనారాయణ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వాలీబాల్ అసోషియేషన్ సెక్రటరి డా. జి వి పవన్ కుమార్ రాజు, కళాశాల ఫిజికల్ డైరక్టర్ బి దుర్గారావు, పాలకవర్గ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



# ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి కేంద్ర పధకాలు

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

నూజివీడు, జూన్ 26, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించేందుకు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏలూరు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, నూజివీడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ మల్లిపూడి రాజశేఖర్ తెలిపారు. సోమవారం పట్టణం లోని బాపునగర్ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు.ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలనపై ప్రజలలో పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని రాజశేఖర్ అన్నారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నివిధాలుగా ఏమార్చాలని ప్రయత్నం చేస్తున్న ,కేంద్రం ఇస్తున్న సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయనే వాస్తవాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్య, వ్యవసాయం,పరిశ్రమలు, రహదారులు, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు వంటి బృహత్తర కార్యక్రమాలకు లక్షల కోట్లు వెచ్చిస్తుందని ఈ సందర్భంగా పేర్కొంటూ సంబంధిత వివరాలతో కూడిన కరపత్రాలను బిజెపి శ్రేణులు ఇంటింటికి పంపిణీ చేశారు .ప్రజలనుంచి స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోను అప్పారావు,బిజెపి జిల్లా కార్యదర్శి శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్, అసెంబ్లీ కన్వీనర్ మాగంటి వాసు మాస్టారు, పట్టణ అధ్యక్షుడు దోసపాటి జనార్దనరావు, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ అలీషా, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దద్దనాల రవికిశోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మురళీమోహనరావు,బూత్ కమిటీ నాయకులు మల్లిపూడి నాగరాణి, అబ్బదాసరి నాగరాజు, మణి, అది నాగ కుమార్, కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# పంటల మద్దతు ధరలపై చలో విజయవాడ... రైతు సంఘం...

పెనుగొండ జూన్ 26 ప్రభాతవార్త: అన్ని పంటలకు మద్దతు ధరలు, పంట నష్టపరిహారం, విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, వడ్డీ రాయితీలు తదితర సమస్యలపై చలో విజయవాడకు తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ కార్యదర్శి ఏ హరే రామ్ పిలుపునిచ్చారు. పెనుగొండ మండలంలో రైతులను కలిసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు కనీసం పెట్టుబడులకు కూడా చాలవు అన్నారు. కేరళ ప్రభుత్వం తరహాలో ధాన్యానికి క్వింటాలుకు 800/-లు అదనంగా ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా కొంత బోనస్ ఇస్తున్నాయని మన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ధరలపై అదనంగా 20 శాతం బోనస్ ఇవ్వాలని అన్నారు. ఆయిల్ ఫామ్ గెలలకు టన్నుకి రూ. 20 వేలు ఇవ్వాలని, నిమ్మ ,అరటి, కో-కో ,కొబ్బరి,కూరగాయలు తదితర పంటల రైతులకు కనీస మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆక్వా రైతుల ఆక్వా పంటకు మద్దతు ధర కల్పించాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కరెంటు కోతలు ఆపాలని, బ్యాంకులో తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు చలామణిలోకి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని "విత్తన చట్టం" తీసుకురావాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలలోకి ప్రైవేట్ వ్యక్తులు, వాణిజ్య సంస్థలకు ప్రవేశించే విధంగా ఇచ్చిన "జీవో 254" ను ఉపసాహరించాలని, కౌలు రైతులకు గ్రామ సభల ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ వ్యవసాయ పథకాలన్నీ కౌలు రైతులకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 30వ తేదీన విజయవాడలో "అలంకార్ థియేటర్"సెంటర్లో ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చాట్రాయి, జూన్ 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సచివాలయ సిబ్బంది సిద్ధం కావాలని చాట్రాయి తాసిల్దార్ విశ్వనాథరావు చెప్పారు. జులై 4 నుండి జరిగే ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందిన స్కీములు అందాల్సిన స్కీములు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుల ధ్రువీకరణ ఆదాయ ధృవీకరణ తదితర ధ్రువపత్రాలను ఉచితంగా చేసే ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరిగే విధంగా సిబ్బంది పనిచేయాలని ఆయన కోరారు. సోమవారం చనుబండలో జగనన్న సురక్ష కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు వివరించారు. ఈ కార్యక్రమం జులై 4న చనుబండలో ప్రారంభమవుతుందని అప్పటికి అందరూ శిక్షణ పొంది సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నెహ్రూ బాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

